RNI No. APTEL/2008/23088

# తెలంగాణ పత్రిక

TELANGANA PATRIKA
TELUGU DAILY

తెలుగు దిన పత్రిక

నిజం మా విజన్

Epaper.Telanganapatrika.in

ఎడిటర్ : బూర్ల వెంకన్న కరీంనగర్ సంపుటి :17 సంచిక :177 శుక్రవారం , అక్టోబర్ 17, 2025, పేజీలు -20 వెల :5/-







# తెలంగాణ కేబినెట్ భేటీ..

**●బీసీ రిజర్వేషన్లపై చర్చ.. ●కొత్త వ్యవసాయ కళాశాలలు ●ప్రజా పాలన - ప్రజా విజయోత్సవాలు..**

**తెలంగాణ పత్రిక ప్రతినిధి :** తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి అధ్యక్షతన రాష్ట్ర సచివాలయంలో గురువారం మంత్రి మండలి సమావేశం ఏర్పాటు అయింది. ఈ సమావేశంలో పలు కీలక అంశాలపై కేబినెట్‌తో సీఎం రేవంత్‌రెడ్డి చర్చించారు. ప్రధానంగా బీసీ రిజర్వేషన్లు, రైతు భరోసా, మైనింగ్ కొత్త పాలసీ, మెట్రో ఫేజ్-2 టెండర్లపై చర్చించినట్లు సమాచారం. మెట్రో ఫేజ్-2పై సమావేశంలో ఓ నిర్ణయం తీసుకునే అవకాశాలు ఉన్నాయి. అయితే, కేబినెట్ భేటీకి మంత్రి కొండా సురేఖ హాజరు కాలేదు. తన ఇంటికి పోలీసులు రావడంపై ఆగ్రహంగా ఉన్నారు మంత్రి కొండా సురేఖ. ఈ నేపథ్యంలోనే కేబినెట్ భేటీకి రాకూడదని మంత్రి సురేఖ నిర్ణయం తీసుకున్నట్లు తెలుస్తోంది.

**బీసీ రిజర్వేషన్లపై చర్చ.**

.బీసీలకు 42 శాతం రిజర్వేషన్ల పెంపుపై సుప్రీంకోర్టులో వేసిన డిస్మిస్ కావడంతో తదుపరి కార్యాచరణపై కేబినెట్‌లో చర్చించారు. ఈ కేసును వాదించిన -మిగతా2లో

# గుజరాత్ కేబినెట్ సంచలన నిర్ణయం

## గుజరాత్‌లో మంత్రులందరూ రాజీనామా..!



**(తెలంగాణ పత్రిక ప్రతినిధి)** గుజరాత్ రాజకీయాల్లో అనూహ్య పరిణామం చోటు చేసుకుంది. ముఖ్యమంత్రి భూపేంద్ర పటేల్ తప్ప మిగతా మంత్రులందరూ తమ పదవులకు రాజీనామా చేశారు. మొదట బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు జగదీష్ విశ్వకర్మతో సహా మొత్తం 16 మంది మంత్రులు తమ పదవులకు రాజీనామా చేశారు. ముఖ్యమంత్రి భూపేంద్ర పటేల్ అధ్యక్షతన జరిగిన సమావేశంలో, రాష్ట్ర మంత్రివర్గంలోని అందరు మంత్రుల రాజీనామాలు ఆమోదించబడ్డాయి. కేంద్ర నాయకత్వం ఆదేశాల మేరకు ఈ నిర్ణయం తీసుకున్నట్లు వర్గాలు తెలిపాయి. అయితే రేపు ఉదయం 11:30 గంటలకు గాంధీనగర్‌లోని మహాత్మా మందిర్‌లో కొత్త మంత్రి మండలి ప్రమాణ స్వీకారం చేయనుందని నివేదికలు చెబుతున్నాయి. కేంద్ర హోంమంత్రి అమిత్ షా, బిజెపి జాతీయ అధ్యక్షుడు జె.పి. నడ్డా కూడా హాజరవుతారు. గుజరాత్ రాష్ట్ర అధ్యక్షుడు జగదీష్ విశ్వకర్మ , ముఖ్యమంత్రి భూపేంద్ర పటేల్ మినహా రాష్ట్ర ప్రభుత్వంలోని 16 మంది మంత్రులను రాజీనామా చేయాలని కోరినట్లు వర్గాలు తెలిపాయి. ముఖ్యమంత్రి ఇప్పుడు తన మంత్రివర్గ సభ్యుల రాజీనామాలను గవర్నర్‌కు సమర్పిస్తారు. 2027లో గుజరాత్‌లో అసెంబ్లీ ఎన్నికలు జరగనున్నా.

# బీసీ రిజర్వేషన్లపై సుప్రీంకోర్టులో రేవంత్ సర్కార్‌కు షాక్




**తెలంగాణ పత్రిక ప్రతినిధి :** తెలంగాణలో 42 శాతం బీసీ రిజర్వేషన్ల అమలు జీవోపై సుప్రీంకోర్టులో తెలంగాణ ప్రభుత్వానికి బిగ్ షాక్ తగిలింది. అత్యున్నత న్యాయస్థానం స్పెషల్ లీవ్ పిటిషన్‌ను విచారించేందుకు నిరాకరిస్తూ డిస్మిస్ చేసింది. హైకోర్టులో ఈ అంశం పెండింగ్‌లో ఉన్నందున విచారణకు స్వీకరించలేమని తేల్చి చెప్పింది. కావాలనుకుంటే పాత రిజర్వేషన్లతో స్థానిక ఎన్నికలకు వెళ్లవచ్చని పేర్కొంది. దీంతో రాష్ట్ర ప్రభుత్వం తదుపరి తీసుకునే చర్యలపై తీవ్ర ఉత్కంఠ నెలకొంది. కాసేపట్లో జరుగనున్న 2లో



# బోగస్ ఓట్లపై పిటీషన్..

# హైకోర్ట్ కీలక వ్యాఖ్యలు

**తెలంగాణ పత్రిక ప్రతినిధి :** జూబ్లీహిల్స్ నియోజకవర్గంలో బోగస్ ఓట్లపై మాజీ మంత్రి కేటీఆర్ , జూబ్లీహిల్స్ బీఆర్ఎస్ అభ్యర్థి మాగంటి సునీత దాఖలు చేసిన పిటిషన్‌పై తెలంగాణ హైకోర్టులో వాదనలు ముగిశాయి. పిటిషన్లపై న్యాయస్థానం కీలక వ్యాఖ్యలు చేసింది. ఇప్పటికే ఎలక్టోరల్స్‌ను ఈసీ రివిజన్ చేస్తోందని.. ఈ సమయంలో ఎలాంటి డైరెక్షన్ అవసరం లేదని స్పష్టం చేసింది. ప్రస్తుతం ఎలాంటి ఉత్తర్వులు ఇవ్వలేమని తేల్చిచెప్పింది హైకోర్టు. ఓటో చోరీపై హైకోర్టులో బీఆర్ఎస్ లంచ్ మోషన్ పిటిషన్ దాఖలు చేయగా.. గురువారం విచారణ జరిగింది. బీఆర్ఎస్ తరపు న్యాయవాది మాట్లాడుతూ.. జూబ్లీహిల్స్‌తో సంబంధంలేని వారు ఓటరు జాబితాలో చేరారని తెలిపారు. బోగస్ ఓట్లపై ఎన్నికల సంఘానికి ఆధారాలు సమర్పించామని వాదనలు -మిగతా2లో

# కెటిఆర్ మొసలి కన్నీరు కారుస్తున్నారు



**తెలంగాణ పత్రిక ప్రతినిధి :**బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కెటిఆర్ మొసలి కన్నీరు కారుస్తున్నారని టిపిసిసి చీఫ్ మహేశ్ కుమార్ గౌడ్ విమర్శించారు. ఈ మేరకు ఆయన గురువారం జూబ్లీహిల్స్ పరిధిలోని రహ్మత్‌నగర్‌లో బూత్‌స్థాయి సన్నాహక సమావేశంలో ఆయన మాట్లాడారు. బిఆర్ఎస్ శకం ముగిసిందని, జూబ్లీహిల్స్ సీటు కాంగ్రెస్ ఖాతాలో పడటం ఖాయమని ఆయన ధీమా వ్యక్తం చేశారు. ప్రజాభిప్రాయం మేరకే ఉప ఎన్నిక అభ్యర్థిగా నవీన్ యాదవ్ ఎంపిక జరిగిందన్నారు. కెటిఆర్ పదేళ్ల విధ్వంస పాలనను ప్రజలు మర్చిపోలేద -మిగతా2లో

## నవీన్ యాదవ్‌ను గెలిపిస్తే జరిగేది ఇదే: పీసీసీ చీఫ్

**తెలంగాణ పత్రిక ప్రతినిధి :** కాంగ్రెస్ బూత్ స్థాయి సన్నాహక సమావేశం గురువారం సోమాజిగూడ శ్రీనగర్‌లో నిర్వహించారు. ఈ సందర్భంగా జూబ్లీహిల్స్ నియోజకవర్గం బీఆర్ఎస్ నుంచి కాంగ్రెస్ పార్టీలోకి భారీ చేరికలు జరిగాయి. ఏఐసీసీ ఇంచార్జ్ మీనాక్షి నటరాజన్, టీపీసీసీ చీఫ్ మహేష్ కుమార్ గౌడ్ సమక్షంలో బీఆర్ఎస్ సీనియర్ మహిళ నేత ఆది లక్ష్మి ఆధ్వర్యంలో వందలాది మంది మహిళా నేతలు కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఈ సందర్భంగా పీసీసీ చీఫ్ మాట్లాడుతూ.. పదేళ్ల విధ్వంస పాలనకు.. రెండేళ్ల వికాస పాలనకు మధ్య జరుగుతున్న ఎన్నిక అని అన్నారు. కాంగ్రెస్ పార్టీ కార్యకర్తల కృషి వల్లే పార్టీ అధికారంలోకి వచ్చిందన్నారు.జూబ్లీహిల్స్ గెలుపు బాధ్యత కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలదే అని అన్నారు. ప్రజల మధ్య ఉండే నాయకుడు కావాలి కాబట్టే నవీన్ యాదవ్‌ను పార్టీ అభ్యర్థిగా అధిష్టానం ప్రకటించిందని వెల్లడించారు. నవీన్ యాదవ్‌ను గెలిపిస్తే ప్రజల మధ్యనే ఉంటారన్నారు. ప్రజా సమస్యలు పరిష్కరించే వ్యక్తి కావాలని నవీన్ యాదవ్‌ను మిగతా2లో



# జూబ్లీహిల్స్ ఉపఎన్నికతో రాష్ట్ర రాజకీయాల్లో మార్పు ఖాయం

**తెలంగాణ పత్రిక ప్రతినిధి :**జూబ్లీహిల్స్ ఉప ఎన్నిక రాష్ట్రంలో ఒక చర్చనీయాంశంగా ఉందని కేంద్రమంత్రి కిషన్ రెడ్డి  అన్నారు. గురువారం ఎర్రగడ్డ డివిజన్ బూత్ అధ్యక్షులు, కార్యకర్తలతో కిషన్ రెడ్డి సమావేశమయ్యారు. ఈ సందర్భంగా కేంద్రమంత్రి మాట్లాడుతూ.. ఈ ఎన్నికను ఎవరూ కోరుకున్నది కాదని.. స్థానిక శాసనసభ్యులు స్వర్గస్థులు కావడం వల్ల ఈ ఎన్నికలు వచ్చాయన్నారు. ఈ ఎన్నిక రాష్ట్ర రాజకీయాలలో మార్పు తెచ్చే ఎన్నిక అని చెప్పుకొచ్చారు. పదేళ్లు పాలించిన బీఆర్ఎస్, పదేళ్లకుపైగా కాంగ్రెస్ పార్టీ ఈ నియోజకవర్గానికి చేసింది ఏమీ లేదని విమర్శించారు. ప్రస్తుతం అధికారంలో ఉన్న కాంగ్రెస్.. జూబ్లీహిల్స్‌ను ఏమాత్రం పట్టించుకోవడం లేదని వ్యాఖ్యలు చేశారు. నియోజకవర్గంలో ఎక్కడ చూసినా డ్రైనేజీ పొంగిపొర్లుతోందని.. ఎక్కడ చూసినా చెత్తాచెదారంగా మారిందన్నారు. ప్రస్తుతం రాష్ట్రాన్ని పాలించేది కాంగ్రెస్ కాదని.. 2లో

# మావోయిస్టు పార్టీకి భారీ ఎదురుదెబ్బ..



**తెలంగాణ పత్రిక ప్రతినిధి:**మావోయిస్టు పార్టీకి మరో ఎదురుదెబ్బ తగిలింది. ఆ పార్టీకి చెందిన అగ్రనేత ఆశన్న ఛత్తీస్ గఢ్ ముఖ్యమంత్రి విష్ణుదేవ్ సాయ్ ఎదుట లొంగిపోయాడు. ఆయన ప్రస్తుతం మావోయిస్టు కేంద్ర కమిటీ సభ్యుడిగా ఉన్నాడు. ఇప్పటికే మావోయిస్టు పార్టీ అగ్రనేత మల్లోజుల వేణుగోపాల్‌రావు అలియాస్ అభయ్.. మహారాష్ట్ర సీఎం దేవేంద్ర ఫడ్నవీస్ ఎదుట లొంగిపోయిన సంగతి తెలిసిందే. ఛత్తీస్ గఢ్ దండకారణ్యం స్పెషల్ జోనల్ కమిటీ సభ్యులు, మావో -మిగతా2లో

# సమంత, తమన్నా, రకుల్ ఫేక్ ఓటర్ ఐడీలు..




**తెలంగాణ పత్రిక ప్రతినిధి:** జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల నేపథ్యంలో టాలీవుడ్ హీరోయిన్లు సమంత, తమన్నా, రకుల్ ప్రీత్ సింగ్ ఫేక్ ఓటర్ ఐడి లిస్టు సోషల్ మీడియాలో వైరల్‌గా మారింది. ఓటర్ల జాబితాలో వీరి లిస్ట్ కనబడటంతో అందరూ ఆశ్చర్యానికి గురవుతున్నారు. అయితే అధికారులు రూపొందించిన జాబితాలో నిజంగానే వీరి పేర్లు ఉన్నాయా? లేదా ఎవరైనా దురుద్దేశంతో ఇలా సామాజిక మాధ్యమాల్లో పోస్ట్ చేశారా? అనేది తెలియాల్సి ఉంది. వేరే ఓటర్ల ఎపిక్ నంబర్ తో -మిగతా2లో

## కాంగ్రెస్ హైకమాండ్ ఆదేశాలను పాటిస్తా

**మంత్రి కొండా సురేఖ** 2

## మంత్రి కూతురి ఆరోపణలపై విచారణ చేయాల్సిందే: రామచంద్ర రావు

2

## మైనర్లతో వీడియోలపై హైదరాబాద్ సీపీ స్ట్రాంగ్ వార్నింగ్

2

**తెలంగాణ పత్రిక ప్రతినిధి:**సోషల్ మీడియా ఇన్‌ఫ్లుయెన్సర్‌లు, పలు యూట్యూబ్ నిర్వాహకులకు హైదరాబాద్ సీపీ సజ్జనార్ వార్నింగ్ ఇచ్చారు. వ్యూస్ కోసం మైనర్లతో వీడియోలు తీయడంపై సీపీ ఫైర్ అయ్యారు. వైరల్ హబ్ యూట్యూబ్ ఛానల్‌లో మైనర్స్

# నక్సలిజంపై యుద్ధం.. అమిత్ షా సంచలన ప్రకటన..

**నక్సలిజాన్ని నిర్మూలించడానికి మేము కట్టుబడి ఉన్నాం**



**తెలంగాణ పత్రిక ప్రతినిధి:**కేంద్ర హోం మంత్రి అమిత్ షా 2026, మార్చి 31 నాటికి దేశంలో నక్సలిజం లేకుండా చేస్తామని ప్రతిన బూనిన సంగతి తెలిసిందే. ఆ దిశగా గత కొన్ని నెలల నుంచి కట్టుదిట్టమైన చర్యలు తీసుకుంటున్నారు. భద్రతా దళాలు నక్సల్స్ ప్రభావిత ప్రాంతాల్లో విజృంభిస్తున్నాయి. నక్సల్స్‌ను ఏరిపారేస్తున్నాయి. ఈ నేపథ్యంలోనే చాలా మంది నక్సలైట్లు ప్రాణ భయంతో లొంగిపోతున్నారు.మోస్ట్ వాంటెడ్ లిస్ట్‌లో ఉన్న కీలక నేతలు సైతం లొంగిపోతున్నారు. గత రెండు రోజుల్లో ఛత్తీస్‌గఢ్, మహారాష్ట్రలలో 258 మంది నక్సలైట్లు పోలీసుల ఎదుట లొంగిపోయారు. దీనిపై కేంద్ర మంత్రి అమిత్ షా తన ఎక్స్ ఖాతాలో గురువారం ఓ పోస్టు పెట్టారు. -మిగతా2లో

తెలంగాణ పత్రిక
TELANGANA PATRIKA TELUGU DAILY
తెలుగు దిన పత్రిక
నిజం మా నిజం



## బోగస్ ఓట్లపై పిటీషన్.. హైకోర్ట్ కీలక వ్యాఖ్యలు

**-మొదటిపేజీ తరువాయి:** ఈసీ తరపు లాయర్ మాట్లాడుతూ.. బీఆర్ఎస్ రిప్రజెంటేషన్‌లపై ఎన్నికల అధికారిని ఆదేశించామని.. నివేదికను బట్టి చర్యలు తీసుకుంటామని వాదించారు. ఇరువురి వాదనలు విన్న హైకోర్ట్ ధర్మాసనం బోగస్ ఓట్లపై ఈసీకి ఆదేశాలు ఇవ్వలేమని స్పష్టం చేస్తూ విచారణను ముగించింది.

## కెటిఆర్ మొసలి కన్నీరు కారుస్తున్నారు

**-మొదటిపేజీ తరువాయి:** బస్సుల్లో ఉచిత ప్రయాణం ఎప్పుడైనా ఊహించారా..? 40 లక్షల రేషన్ కార్డులు ఇచ్చి సన్న బియ్యం ఇస్తారని అనుకున్నారా..? అని ఆయన ప్రశ్నించారు. ప్రజల కష్ట కాలంలో తోడుగా ఉండే నాయకుడు కావాలని నవీన్ యాదవ్‌ను అభ్యర్థిగా ప్రకటించారని పిసిసి అధ్యక్షుడు పేర్కొన్నారు.

## మావోయిస్టు పార్టీకి భారీ ఎదురుదెబ్బ..

**-మొదటిపేజీ తరువాయి:** మావోయిస్టు కేంద్ర కమిటీ సభ్యుడిగా ఉన్న ఆశన్న అలియాస్ తక్కళ్లపల్లి వాసుదేవరావు జనజీవన స్రవంతిలో కలిశారు. ఆయనతోపాటు 130 మంది లొంగిపోయారు. ఆశన్నతోపాటు 130 మంది మావోయిస్టులను బీజాపూర్ పోలీసులు బస్సులో తరలించారు. ఈ క్రమంలో లొంగిపోయిన నక్సలైట్లందరూ తమ వద్ద ఉన్న ఆయుధాలను అప్పగించి సరెండర్ అయ్యారు. వరుస పరిణామాల నేపథ్యంలో మావోయిస్టులు ఆయుధాలు వదిలి పోలీసుల ఎదుట లొంగిపోతున్నారు. అగ్రనేతలు కూడా సుదీర్ఘ ఉద్యమ ప్రస్థానం ముగించి.. జనజీవన స్రవంతిలో కలిసిపోతున్నారు.

## సమంత, తమన్నా, రకుల్ ఫేక్ ఓటర్ ఐడీలు..

**-మొదటిపేజీ తరువాయి:** హీరోయిన్ల ఫోటోలు పెట్టీ ఓటర్ ఐడీ కార్డులు తయారు చేసినట్లు తెలుస్తోంది. ఫేక్ ఓటర్ ఐడీల ప్రచారంపై హైదరాబాద్ జిల్లా ఎన్నికల అధికారులు సీరియస్ అయ్యారు. దీంతో రంగంలోకి దిగిన అధికారులు.. ఎక్కడ వీటిని ఫ్యాబ్రికేట్ చేశారు? ఎవరు ప్రచారం చేశారు? అన్న అంశాలపై ఎన్నికల సంఘం విచారణ చేపట్టింది. సోషల్ మీడియాలో ఫోటోలు వైరల్ చేయడంతో పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు నమోదయింది.అటు జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల ప్రచారంలో ప్రధాన పార్టీల అభ్యర్థులు దూసుకుపోతున్నారు. బీఆర్ఎస్ అభ్యర్థి సునీతతో పలు డివిజన్లలో ముమ్మర ప్రచారం చేస్తున్నారు. మరోవైపు కాంగ్రెస్ అభ్యర్థి నవీన్ యాదవ్ ప్రచారంలో దూసుకుపోతున్నాడు. అటు నిన్ననే తమ అభ్యర్థిపై బీజేపీ ప్రకటన విడుదల చేసింది. ఈ ఉప ఎన్నికల్లో తమ అభ్యర్థిగా లంకల దీపక్ రెడ్డి పేరును బీజేపీ అధిష్టానం ప్రకటించింది. దీంతో ఆయన కూడా ప్రచారాన్ని ముమ్మరం చేస్తున్నారు. జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల నామినేషన్ ప్రక్రియ మరికొద్ది రోజుల్లో ముగియనుంది. దివంగత బీఆర్ఎస్ ఎమ్మెల్యే మాగంటి గోపీనాథ్ మృతితో ఈ స్థానానికి ఉపఎన్నిక వచ్చిన విషయం తెలిసిందే.

## కాంగ్రెస్ హైకమాండ్ ఆదేశాలను పాటిస్తా: మంత్రి కొండా సురేఖ

**-మొదటిపేజీ తరువాయి:** తెలంగాణ రాష్ట్ర వ్యవహారాల ఇన్‌ఛార్జ్ మీనాక్షి నటరాజన్ , టీపీసీసీ చీఫ్ మహేష్ కుమార్ గౌడ్ లతో మంత్రి కొండా సురేఖ గురువారం సమావేశం అయ్యారు. ఈ సమావేశంలో పలు కీలక అంశాలపై చర్చించారు. ఈ సందర్భంగా మీడియాతో మాట్లాడారు మంత్రి కొండా సురేఖ.నాక్షి నటరాజన్‌ని తాను ఇవాళ కలిశానని చెప్పుకొచ్చారు మంత్రి సురేఖ. తాను చెప్పాల్సింది చెప్పానని తెలిపారు. జరుగుతున్న విషయాల గురించి కాంగ్రెస్ పెద్దలకు వివరించినట్లు చెప్పుకొచ్చారు. వాళ్లు ఏ నిర్ణయం తీసుకున్నా సరే పాటిస్తానని స్పష్టం చేశారు. తన ఆలోచనలు, ఇబ్బందులని కాంగ్రెస్ పెద్దలకు చెప్పానని వివరించారు మంత్రి కొండా సురేఖ.పార్టీ పెద్దలు కూర్చొని మాట్లాడి సమస్యలు పరిష్కరిస్తామని హామీ ఇచ్చినట్లు మంత్రి పేర్కొన్నారు. జరిగిన విషయాలన్నింటినీ మీనాక్షి నటరాజన్ దృష్టికి తీసుకెళ్లానని.. భారం అంతా పార్టీ పెద్దలపైనే ఉంచానని స్పష్టం చేశారు. విచారణ చేసి త్వరలో నిర్ణయం చెబుతామని పార్టీ పెద్దలు చెప్పారని పేర్కొన్నారు. పెద్దలు ఏ నిర్ణయం తీసుకున్నా.. వారు ఇచ్చే ఆదేశాలను పాటిస్తానని మంత్రి కొండా సురేఖ స్పష్టం చేశారు.

## మైనర్లతో వీడియోలపై హైదరాబాద్ సీపీ స్ట్రాంగ్ వార్నింగ్

**-మొదటిపేజీ తరువాయి:** సోషల్ మీడియా ఇన్‌ఫ్లుయెన్సర్‌లు, పలు యూట్యూబ్ నిర్వాహకులకు హైదరాబాద్ సీపీ సజ్జనార్ వార్నింగ్ ఇచ్చారు. వ్యూస్ కోసం మైనర్లతో వీడియోలు తీయడంపై సీపీ ఫైర్ అయ్యారు. వైరల్ హబ్ యూట్యూబ్ ఛానల్‌లో మైనర్స్ ఇంటర్వ్యూని ఉద్దేశిస్తూ స్ట్రాంగ్ వార్నింగ్ ఇచ్చారు సజ్జనార్. వ్యూస్ మాయలో పడి విలువలు మర్చిపోతే ఎలా అంటూ ట్విట్టర్ వేదికగా ప్రశ్నలు సంధించిన హైదరాబాద్ సీపీ... సోషల్ మీడియాలో ఫేమస్ కావడానికి చిన్నారుల భవిష్యత్తును నాశనం చెయ్యొద్దంటూ హెచ్చరిక జారీ చేశారు. అసభ్యకరమైన కంటెంట్ చేస్తూ సభ్య సమాజానికి ఏం సందేశం ఇస్తున్నారని ప్రశ్నలు సంధించారు. తక్షణమే వీడియోలు డిలీట్ చేయాలని ఆదేశాలు జారీ చేశారు. అప్లోడ్ చేసిన వీడియోలు డిలీట్ చేయకపోతే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఇటువంటి వీడియోలు చేస్తే ఫోక్సో, జువెనైల్ జస్టిస్ యాక్ట్ వంటి చట్టాలను ఉల్లంఘించడమేనని అన్నారు. చిన్నారులతో సమాజానికి స్ఫూర్తినిచ్చే వీడియోలు చేయాలని ఆదేశించారు. సోషల్ మీడియాలో చిన్న పిల్లల అసభ్య వీడియోలు ఉంటే ఫిర్యాదు చేయాలని ప్రజలకు వినతి చేశారు. హెల్ప్ లైన్ నెంబర్ 1930కు కాల్ గానీ, జాతీయ సైబర్ క్రైమ్ పోర్టల్ http://cybercrime.gov.in లో ఫిర్యాదు చేయాలన్నారు. 'తల్లిదండ్రులుగా మీ బాధ్యత పిల్లలను పెంచడం మాత్రమే కాదు.. వారి బాల్యాన్ని, మానసిక ఆరోగ్యాన్ని, భవిష్యత్తును కాపాడటం అనే విషయాన్ని మరచిపోవద్దు. మీ పిల్లలను అనుచిత కంటెంట్ నుంచి దూరంగా ఉంచండి. వారికి సానుకూల వాతావరణం, సరైన విలువలు అందించండి' అంటూ హైదరాబాద్ సీపీ సజ్జనార్ విజ్ఞప్తి చేశారు.

# తెలంగాణ కేబినెట్ భేటీ.. పలు కీలక అంశాలకి ఆమోదం

**-మొదటిపేజీ తరువాయి:**

**బీసీ రిజర్వేషన్లపై చర్చ..**

బీసీలకు 42 శాతం రిజర్వేషన్ల పెంపుపై సుప్రీంకోర్టులో వేసిన డిస్మిస్ కావడంతో తదుపరి కార్యాచరణపై కేబినెట్‌లో చర్చించారు. ఈ కేసును వాదించిన సీనియర్ న్యాయ వాదులు, న్యాయ నిపుణుల సలహాలు సూచనల మేరకు తదుపరి కార్యాచరణ చేపట్టాలని కేబినెట్ నిర్ణయం తీసుకుంది. రెండు రోజుల్లో న్యాయ నిపుణుల అభిప్రాయాలతో నివేదిక ఇవ్వాలని అధికారులకు సీఎం రేవత్‌రెడ్డి ఆదేశాలు జారీ చేశారు.

**కొత్త వ్యవసాయ కళాశాలలు**

అలాగే, జయశంకర్ వర్సిటీకి మూడు కొత్త వ్యవసాయ కళాశాలలకు కేబినేట్ ఆమోదం తెలిపింది. వ్యవసాయ కళాశాలలు లేని ఉమ్మడి నల్లగొండ, నిజామాబాద్ వికారాబాద్ జిల్లాల్లో ఈ విద్యా సంవత్సరం నుంచి ప్రారంభించేందుకు గ్రీన్ సిగ్నల్ ఇచ్చింది.

**ప్రజా పాలన - ప్రజా విజయోత్సవాలు..**

డిసెంబర్ 1వ తేదీ నుంచి 9వ తేదీ వరకు ప్రజా పాలన - ప్రజా విజయోత్సవాలు నిర్వహించాలని కేబినెట్ నిర్ణయం తీసుకుంది. రాష్ట్రంలో ప్రజా ప్రభుత్వం ఏర్పడి రెండేళ్లు పూర్తయిన సందర్భంగా ఉత్సవాల నిర్వహణకు మంత్రి మండలి నిర్ణయించింది. అలాగే,ఆర్ అండ్ బీ హ్యామ్ రోడ్లకు కేబినెట్ ఆమోదం తెలిపింది. రూ.10,500 కోట్లతో నిర్మించే 5500 కిలోమీటర్ల హ్యామ్ రోడ్లకు కేబినెట్ ఆమోదించింది. త్వరలో టెండర్లు పిలవాలని కేబినెట్ నిర్ణయం తీసుకుంది.

# బీసీ రిజర్వేషన్లపై సుప్రీంకోర్టులో రేవంత్ సర్కార్‌కు షాక్

**-మొదటిపేజీ తరువాయి:** రాష్ట్రంలో 42 శాతం బీసీ రిజర్వేషన్ల అమలు జీవోపై సుప్రీంకోర్టులో గురువారం విచారణ జరిగింది. రాష్ట్ర ప్రభుత్వం తరఫున అభిషేక్ సింఘ్వీ వాదనలు వినిపించారు. ఈ అంశంపై తక్షణమే జోక్యం చేసుకోవాలని న్యాయస్థానాన్ని కోరారు. రిజర్వేషన్లు 50శాతం మించొద్దనే అభిప్రాయం సరికాదని కోర్టుకు వివరించారు. ఇందిరా సహానీ కేసులోనూ 50శాతం పరిమితి దాటొచ్చని ఉందని గుర్తు చేశారు. దేశంలో ఎక్కడా జరగని విధంగా తెలంగాణలో కులగణన సర్వే జరిగిందని అన్నారు. ప్రభుత్వం ఇంటింటి సర్వే చేసి లెక్క తేల్చిందని అభిషేక్ సింఘ్వీ న్యాయస్థానానికి వివరించారు. రిజర్వేషన్ల పెంపుపై అసెంబ్లీలో అన్ని పార్టీలు ఏకాభిప్రాయం వ్యక్తం చేశాయని.. 3 నెలలు దాటినా బిల్లుపై గవర్నర్ నిర్ణయం తీసుకోలేదని వాదించారు. 3 నెలల్లో నిర్ణయం తీసుకోకపోతే బిల్లు ఆమోదం పొందినట్టేనని సుప్రీం చెప్పిందని.. సుప్రీం తీర్పు ప్రకారం బిల్లు చట్టంగా మారినట్టేనని వాదనలు బలంగా వినిపించారు. రాష్ట్ర ప్రభుత్వం దాఖలు చేసిన పిటిషన్‌పై విచారణ చేపట్టిన జస్టిస్ విక్రమ్‌నాథ్, జస్టిస్ సందీప్ మెహతాల ధర్మాసనం గురువారం పిటిషన్ ను డిస్మిస్ చేసింది. కాగా, రాష్ట్రంలో బీసీ రిజర్వేషన్ల అమలు జీవోపై హైకోర్టు స్టే ఇవ్వడాన్ని రాష్ట్ర ప్రభుత్వం అత్యున్నత న్యాయస్థానంలో సవాలు చేసిన విషయం తెలిసిందే.

# నవీన్ యాదవ్‌ను గెలిపిస్తే జరిగేది ఇదే: పీసీసీ చీఫ్

**-మొదటిపేజీ తరువాయి:** ప్రజల మధ్య ఉండే నాయకుడు కావాలి కాబట్టే నవీన్ యాదవ్‌ను పార్టీ అభ్యర్థిగా అధిష్టానం ప్రకటించిందని వెల్లడించారు. నవీన్ యాదవ్‌ను గెలిపిస్తే ప్రజల మధ్యనే ఉంటారన్నారు. ప్రజా సమస్యలు పరిష్కరించే వ్యక్తి కావాలని నవీన్ యాదవ్‌ను జూబ్లీహిల్స్ ప్రజలు కోరుకుంటున్నారని తెలిపారు. పదేళ్ల బీఆర్ఎస్ పాలనలో ఒక్క డబుల్ బెడ్ రూమ్ ఇవ్వలేదని విమర్శించారు. ఒక్క రేషన్ కార్డు ఇవ్వలేదన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక 40 లక్షల రేషన్ కార్డులు ఇచ్చామని చెప్పుకొచ్చారు. జూబ్లీహిల్స్ నియోజకవర్గంలో పదేళ్ల పాలనలో ఎలా జరిగిందో ప్రజలు ఆలోచించాలని అన్నారు. రాష్ట్రాన్ని డ్రగ్స్ మయంగా చేసిన ఘనత బీఆర్ఎస్ ప్రభుత్వానిది అని వ్యాఖ్యలు చేశారు. యువతను మత్తుకు బానిస చేశారని పీసీసీ చీఫ్ ఆరోపించారు. నవీన్ యాదవ్‌ను గెలిస్తే జూబ్లీహిల్స్ నియోజకవర్గం అభివృద్ధి చెందుతుందన్నారు. జూబ్లీహిల్స్ నియోజకవర్గంలో 85 శాతం బీద జనం ఉన్నారని.. కాంగ్రెస్ గెలిస్తేనే నియోజకవర్గం అభివృద్ధి జరుగుతుందని వెల్లడించారు. రాహుల్ గాంధీ ఆశయం మేరకు సీఎం రేవంత్ నేతృత్వంలో కుల సర్వే నిర్వహించామన్నారు. బీసీ రిజర్వేషన్లకు కట్టుబడి కాంగ్రెస్ బీసీ అభ్యర్థిని ప్రకటించిందని తెలిపారు. సర్వేల ఆధారంగా జూబ్లీహిల్స్‌లో నవీన్ యాదవ్ భారీ మెజారిటీతో గెలవబోతున్నారని అన్నారు. కాంగ్రెస్ కార్యకర్తల కృషితో 50 వేలకు పైగా మెజార్టీతో నవీన్ యాదవ్ గెలవడం ఖాయమని ధీమా వ్యక్తం చేశారు. నవీన్ యాదవ్‌ను గెలిపించి సోనియా గాంధీ, రాహుల్ గాంధీ, మల్లికార్జున ఖర్గేకు బహుమతిగా ఇవ్వాలని పిలుపునిచ్చారు. ప్రతిపక్షాల విష ప్రచారం నమ్మవద్దని.. ప్రజలకు అవగాహన కల్పించాలని కార్యకర్తలకు పీసీసీ చీఫ్ మహేష్ కుమార్ గౌడ్ సూచనలు చేశారు. ఈ సమావేశంలో మంత్రులు పొన్నం ప్రభాకర్, వివేక్ వెంకటస్వామి, తుమ్మల నాగేశ్వరరావు, ఎంపీ అనిల్ కుమార్ యాదవ్, కార్పొరేషన్ రియాజ్, కార్పొరేటర్లు విజయా రెడ్డి, సంగీత, మాజీ ఎంపీ అజారుద్దీన్, ఎన్‌సీయూఐ సెక్రటరీ కుందన్ యాదవ్, జూబ్లీ హిల్స్ అసెంబ్లీ ప్రెసిడెంట్ విజయ్ కుమార్, స్థానిక సీనియర్ నాయకులు పాల్గొన్నారు.

# జూబ్లీహిల్స్ ఉపఎన్నికతో రాష్ట్ర రాజకీయాల్లో మార్పు ఖాయం

**-మొదటిపేజీ తరువాయి:**

**ఆ మూడు కుటుంబ పార్టీలే...**

పాతబస్తీలో మజ్లీస్ గుండాల కారణంగా చాలా ఇళ్లు ఖాళీ చేసి వెళ్లిపోయారన్నారు. బీఆర్ఎస్, కాంగ్రెస్, ఎంఐఎం పార్టీలు రాష్ట్రాన్ని పాలించాయన్నారు. నాడు కేసీఆర్ పాలనలో మజ్లీస్ పార్టీ భుజాల మీద మోశారని.. ఇప్పుడు కాంగ్రెస్ పార్టీ అదే చేస్తోందని తెలిపారు. ఈ మూడు పార్టీలు ఒక్కటే అంటూ వ్యాఖ్యలు చేశారు. వీరందరూ కలిసి బీజేపీ పార్టీని అడ్డుకోవాలని చూస్తున్నారని మండిపడ్డారు. కాంగ్రెస్ పాలనలో బీఆర్ఎస్ పార్టీ నేతలు మంత్రి పదవులు అనుభవించారని గుర్తు చేశారు. ఈ మూడు పార్టీలు కుటుంబ పార్టీలే అని.. వారి కోసమే పని చేస్తాయని విమర్శలు గుప్పించారు. జూబ్లీహిల్స్ నియోజకవర్గాన్ని పరోక్షంగా మజ్లీస్ పార్టీ ఏలాలని చూస్తోందన్నారు. జూబ్లీహిల్స్‌ను మజ్లీస్ పార్టీకి అప్పజెప్పొద్దన్నారు సెంట్రల్ మినిస్టర్.

**హామీలు ఏమయ్యాయి?..**

కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన ఆరు గ్యారెంటీలు ఏమయ్యాయని ప్రశ్నించారు. మహిళలకు ఇస్తామన్న రూ.2,500, మోటార్ సైకిళ్లు, తులం బంగారం ఏమయ్యాయని నిలదీశారు. కాంగ్రెస్ నాయకులు విపరీతమైన దోపిడీ చేస్తున్నారని ఆరోపించారు. నిరుద్యోగ యువతకు ఇస్తామన్న రూ.4,000 ఏమయ్యాయని అడిగారు కేంద్రమంత్రి. వీటిపై యువకులు, మహిళలు కాంగ్రెస్‌ను నిలదీయాలన్నారు. ఇప్పటికి ఒక్కరికి కూడా కొత్త పెన్షన్ ఇవ్వలేదన్నారు. బీసీలు, బడుగు బలహీన వర్గాల సంక్షేమం కోసం ఇస్తామన్న లక్ష కోట్లు ఏమయ్యాయని.. ఎందుకు ఇవ్వలేదో రాహుల్ గాంధీ, రేవంత్ రెడ్డి చెప్పాలని డిమాండ్ చేశారు. ప్రతి దళిత కుటుంబానికి రూ.12 లక్షలు ఇస్తామన్నారని, ఇచ్చారా అని నిలదీశారు. కాంగ్రెస్ పార్టీ ఏ హామీని కూడా నెరవేర్చలేదన్నారు. కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం జూబ్లీహిల్స్ నియోజకవర్గంలో కనీసం స్ట్రీట్ లైట్లు కూడా వేయలేదని కేంద్రమంత్రి మండిపడ్డారు. ముఖ్యమంత్రి తిరిగే రూట్లలో కూడా స్ట్రీట్ లైట్లు లేవన్నారు. తెలంగాణలో బీజేపీ ఎదగకుండా అధికార పార్టీతో కలిసి మజ్లీస్ పార్టీ ప్రయత్నిస్తుందని కిషన్ రెడ్డి ఆరోపించారు. బీఆర్ఎస్, కాంగ్రెస్ పార్టీకి ఓటు వేస్తే అది మజ్లీస్ పార్టీకి వేసినట్టే అని అన్నారు. బీఆర్ఎస్‌కు తెలంగాణలో భవిష్యత్ లేదని.. ఆ పార్టీకి ఓటు వేస్తే మూసీలో వేసినట్టే అంటూ కామెంట్స్ చేశారు. బీజేపీ కార్యకర్తలు నవంబర్ 11 వరకు నిబద్ధతతో పని చేయాలని.. ప్రజల మధ్యలో పని చేయాలని సూచించారు. బీజేపీ అభ్యర్థి దీపక్ ప్రజల మధ్యలో ఉన్న నాయకుడన్నారు. ప్రజల సమస్యల పరిష్కారంలో చురుకుగా పని చేశారన్నారు. బీజేపీ అభ్యర్థి అయిన దీపక్ కోసం పని చేయాలని.. కార్యకర్తలం అందరం కలిసికట్టుగా పని చేయాలని పిలుపునిచ్చారు. మజ్లీస్ పార్టీ కబంధ హస్తాల నుంచి హైదరాబాద్‌ను రక్షించుకోవాలన్నారు. ఎన్ని తప్పుడు ప్రచారాలు చేసినా జూబ్లీహిల్స్‌లో న్యాయం గెలవాలని.. ప్రజలే గెలవాలని తెలిపారు. పేద ప్రజలకు బీజేపీ అనేక సంక్షేమ కార్యక్రమాలను అమలు చేస్తోందని వెల్లడించారు. అందరికీ ఉచిత బియ్యాన్ని అందిస్తోందన్నారు. దేశానికి ప్రధాన మంత్రి మోదీ ప్రపంచ వ్యాప్తంగా పేరు తీసుకొచ్చారని.. పేదల కోసం అహర్నిశలు కృషి చేస్తున్నారని కేంద్రమంత్రి కిషన్ రెడ్డి పేర్కొన్నారు.

# మంత్రి కూతురి ఆరోపణలపై విచారణ చేయాల్సిందే: రామచంద్ర రావు

**-మొదటిపేజీ** తరువాయి: డెక్కన్ సిమెంట్ ఫ్యాక్టరీ వివాదంపై బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు రామచంద్ర రావు స్పందించారు. గురువారం మీడియాతో మాట్లాడుతూ.. సిమెంట్ ఫ్యాక్టరీ యజమానిని బెదిరించడంలో పెద్దవారి హస్తముందని కొండా కుటుంబ సభ్యులు అంటున్నారని.. దీని వెనుక ఎవరెవరు ఉన్నారో బయట పెట్టాలని డిమాండ్ చేశారు. 'పోలీసులు ఓ మంత్రి ఇంట్లోకి వెళ్ళారు. మంత్రి కూతురు.. సీఎం రేవంత్ రెడ్డితో పాటు అనేక మందిపై ఎలిగేషన్ చేశారు. సిమెంట్ కంపెనీల యజమానులను బెదిరింపులకు పాల్పడినట్లు చెప్పారు. కాంగ్రెస్, కరెప్షన్ సమానంగా ప్రయాణం చేస్తున్నాయి. రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ దీనిపై వివరణ ఇవ్వాలి. ఇది దోచుకునే ప్రభుత్వంగా మారిపోతోంది. టికెట్‌లు కూడా దోచుకునే వారికే ఇస్తున్నారు' అని మండిపడ్డారు. మంత్రి కూతురు చేసిన ఆరోపణలపై సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు. గత ప్రభుత్వం దోచుకున్న సొత్తు పంచుకుంటున్నారని.. ఇప్పుడు దోచుకున్న సొత్తు పెంచుకునేందుకు తప్పుకుంటున్నారని ఎద్దేవా చేశారు. ఈ ప్రభుత్వం దోచుకునే ప్రభుత్వమా అని ప్రశ్నించారు. జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల్లో తెలంగాణను  పార్టీలను ఓడించాలన్నారు. కాంగ్రెస్ డీఎన్ఏ.. అవినీతి, తప్పుడు పాలన, దోపిడీ అంటూ వ్యాఖ్యలు చేశారు. ప్రజలకు వాస్తవాలు తెలపాలని బీజేపీ డిమాండ్ చేస్తోందని బీజేపీరాష్ట్ర అధ్యక్షులు రామచంద్ర రావు వెల్లడించారు. రామచంద్ర రావు ఇంకా మాట్లాడుతూ.. స్థానికంగా తయారైన వస్తువులు కొనుగోలు చేసే ఆలోచన ప్రతి ఒక్కరిలో రావాలన్నారు. చేతి వృత్తులు భారత దేశంలో అనేక వస్తువులు ఉన్నాయని.. భూవనగిరి, గద్వాల, సిరిసిల్ల వంటి ప్రాంతాల్లో చేతి వృత్తులకు ప్రత్యేకత ఉందని తెలిపారు. ఇలాంటి వృత్తి చేసేవారు ఈ మధ్య ఆత్మహత్యలు చేసుకోవడం దురదృష్టకరమన్నారు. వీరికి ఉపాధి అవకాశాలు కల్పించేలా స్థానికంగా తయారైన ఉత్పత్తులను కొనుగోలు చేయాలని బీజేపీ ఆలోచన చేస్తోందన్నారు. భారత వస్తువులకు బయట కూడా డిమాండ్ రావాలని.. ఈ ప్రభావం ఆర్థిక వ్యవస్థపై కూడా ఉంటుందన్నారు. బీజేపీ వచ్చిన తర్వాత లెఫ్ట్ వింగ్ ఎక్స్ట్రీమిజంను నిర్మూలిస్తామని చెప్పామని.. నిన్న అనేక మంది మావోలు ప్రభుత్వం ముందు లొంగిపోయారన్నారు. చాలామంది అజ్ఞాతంలో ఉన్న నక్సల్స్ లొంగి పోయారనితెలిపారు. లెఫ్ట్ వింగ్ ఎక్స్ట్రీమిజం ఫ్రీ భారతదేశంగా మారుతుందని బీజేపీ రాష్ట్ర అధ్యక్షులు రామచంద్ర రావు వెల్లడించారు.

# నక్సలిజంపై యుద్ధం.. అమిత్ షా సంచలన ప్రకటన..

**-మొదటిపేజీ** తరువాయి: ఆ పోస్టులో .. 'నక్సలిజానికి వ్యతిరేకంగా జరుగుతున్న పోరాటంలో ఇది కీలకమైన రోజు. ఈ రోజు ఛత్తీస్‌గఢ్‌లో 170 మంది నక్సలైట్లు లొంగిపోయారు. నిన్న 27 మంది లొంగిపోయారు. నిన్న మహారాష్ట్రలో 61 మంది నక్సలైట్లు లొంగిపోయారు. కేవలం రెండు రోజుల్లోనే 258 మంది నక్సలైట్లు హింసను వదిలిపెట్టేశారు. నేను వారి నిర్ణయాన్ని అభినందిస్తున్నాను. ప్రధాని నరేంద్ర మోదీ నేతృత్వంలోని ప్రభుత్వం చేస్తున్న నిరంతర కృషి కారణంగా నక్సలిజం అంతం అవ్వబోతోంది అనటంలో ఎలాంటి అతిశయోక్తి లేదు. మా లక్ష్యం చాలా స్పష్టంగా ఉంది. ఎవరైనా లొంగిపోవాలని అనుకుంటే వారిని స్వాగతిస్తాము. లేదు గన్నులే పట్టుకుంటాము అంటే మా దళాల దమ్మును ఎదుర్కోండి. నేను మరో సారి విన్నవిస్తున్నా.. ఇప్పటికైనా నక్సలిజాన్ని వదిలేసేయండి. 2026, మార్చి 31 నాటికి దేశంలో నక్సలిజం నిర్మూలనకు కట్టుబడి ఉన్నాము' అని అన్నారు.

# సేవా కార్యక్రమాలను మరింత విస్తరిస్తాం

-ట్రస్ట్ అధ్యక్షుడు మారం తిరుపతి యాదవ్
-నలుగురు వాలంటీర్లకు యాదవ్ ట్రస్ట్ గౌరవ వేతనం

పెద్దపల్లి, నియోజకవర్గం అక్టోబర్ 16 (తెలంగాణ పత్రిక)

యాదవ్ చారిటబుల్ ట్రస్ట్ మరోసారి తమ దాతృత్వాన్ని చాటుకుంది. పెద్దపల్లి జిల్లా ప్రధాన ఆసుపత్రిలో ఎలాంటి వేతనం లేకుండా స్వచ్ఛందంగా సేవలందిస్తున్న నలుగురు వాలంటీర్లకు గౌరవ వేతనం అందించే కార్యక్రమం గురువారం ఘనంగా జరిగింది. వారి అంకితభావాన్ని గుర్తించి, ట్రస్ట్ ఒక్కొక్కరికి రూ.4,500 చొప్పున మొత్తం రూ.18వేల ఆర్థిక సహాయం అందించింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా మాజీ జెడ్పిటిసి గంట రాములు యాదవ్, అఖిల భారత



యాదవ మహాసభ జిల్లా అధ్యక్షులు మేకల మల్లేశం యాదవ్ హాజరయ్యారు. వాలంటీర్ల సేవలను వారు ప్రత్యేకంగా అభినందించారు. ఈ సందర్భంగా ట్రస్ట్ అధ్యక్షుడు మారం తిరుపతి యాదవ్ మాట్లాడుతూ ,ప్రజా సేవలో వాలంటీర్లు చూపుతున్న అంకితభావం నిజంగా ప్రశంసనీయం. సమాజానికి నిస్వార్థంగా సేవ చేస్తున్న వారికి తోడుగా నిలబడడం మనందరి బాధ్యత. వారి సేవలకు ప్రోత్సాహంగానే ఈ చిన్న సహాయాన్ని అందిం చామని పేర్కొన్నారు. భవిష్యత్తులో కూడా సేవా కార్యక్రమాలను మరింత విస్తృతంగా, ముఖ్యంగా ఆరోగ్య, విద్యా రంగాల్లో కొనసాగించే సంకల్పాన్ని ఆయన వ్యక్తం చేశారు. ఈ గౌరవ వేతన కార్యక్రమంలో సహకరించిన గంట రాములు యాదవ్, మేకల మల్లేశం యాదవ్ తో పాటు సందనవేని రాజేందర్ యాదవ్, గొడుగు రాజకుమార్ యాదవ్ లకు ట్రస్ట్ తరపున ఆయన ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ట్రస్ట్ ప్రధాన కార్యదర్శి గొడుగు రాజ్ కుమార్ యాదవ్, ట్రస్టీలు బత్తిని లక్ష్మణ్ యాదవ్, మేకల కొమురయ్య యాదవ్, మల్లెత్తుల నాగరాజు యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

# ఉచిత గాలి కుంట వ్యాధి నిరోధక టీకాల కార్యక్రమాన్ని ప్రారంభించిన

-ఎమ్మెల్యే విజయరమణారావు

పెద్దపల్లి, నియోజవర్గం అక్టోబర్ 16 (తెలంగాణ పత్రిక)

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం పశు వైద్య పశు సంవర్ధక శాఖ పెద్దపల్లి జిల్లా ఆధ్వర్యంలో పెద్దపల్లి మండలం నిట్టూరు గ్రామంలో జాతీయ పశువ్యాధుల నిర్మూలన కార్యక్రమంలో భాగంగా ఉచిత గాలి కుంటు వ్యాధి నిరోధక పాడి పశువులకు టీకాలు వేసి కార్యక్రమాన్ని అధికారులు స్థానిక నాయకులతో కలిసి ప్రారంభించిన పెద్దపల్లి శాసనసభ్యులు చింతకుంట విజయరమణారావు ముందుగా అధికారులు, గ్రామస్తులు ఎమ్మెల్యేను ఘన స్వాగతం పలికారు. తదుపరి పశు వైద్య పశు సంవర్ధక శాఖ



అధికారులతో కలిసి పోస్టర్ ఆవిష్కరించిన ఎమ్మెల్యే విజయ రమణారావు. ఈ కార్యక్రమంలో పశు వైద్య పశు సంవర్ధక శాఖ అధికారులు రైతులు కాంగ్రెస్



పార్టీ నాయకులు కార్యకర్తలు గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

# ఉచిత క్యాన్సర్ స్క్రీనింగ్ శిబిరాన్ని సద్వినియోగం చేసుకోండి

-మందలపు సాయిబాబు చౌదరి

కూకట్‌పల్లి అక్టోబర్ 16 (తెలంగాణ పత్రిక)

బసవతారకం ఇండో అమెరికన్ క్యాన్సర్ హాస్పిటల్, రీసెర్చ్ ఇన్స్టిట్యూట్ వారి సౌజన్యంతో బీఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు మందలపు సాయిబాబుచౌదరి ఆధ్వర్యంలో కేపీహెచ్‌బీ కాలనీ డివిజన్ పరిధి సర్దార్ పటేల్ నగర్ లోని రోడ్డు నెంబర్ 20 ప్లాట్ నెంబర్ 127 లో శుక్రవారం ఉదయం 10 గంటల నుండి సాయంత్రం 5 గంటల వరకు ఉచిత క్యాన్సర్



స్క్రీనింగ్ శిబిరం నిర్వహిస్తున్నారు. నియోజకవర్గం ప్రజలతోపాటు పరిసర ప్రాంతాలకు చెందిన స్త్రీ, పురుషులు ఇద్దరు కూడా ఈ సదావకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని సాయిబాబు చౌదరి కోరారు. ప్రజల ఆరోగ్య పరిరక్షణ కోసం ఏర్పాటు చేసిన ఉచిత క్యాన్సర్ స్క్రీనింగ్ శిబిరాన్ని స్థానికులు వినియోగించుకోవాలని, కాంటాక్ట్ నెంబర్ 9346678842 లో సంప్రదించి పూర్తి సమాచారం పొందాలని మందలపు సాయిబాబు చౌదరి కోరారు.

## సదాశివ నగర్ లో ఉరి వేసుకుని వ్యక్తి ఆత్మహత్య

సంగారెడ్డి అక్టోబర్ 16 (తెలంగాణ పత్రిక) న్యూస్ ప్రతినిధి....

సంగారెడ్డి మండలం సదాశివ నగర్ లోని గురువారం కుటుంబ కలహాలతో రాజశేఖర్ (39) అని యువకుడు ఆత్మహత్య చేసుకున్నాడు. ఏడీఏల క్రితం వివామైనా పిల్లలు లేకపోవడం, ఇంట్లో గొడవల కారణంగా మనస్థాపానికి గురై రాజశేఖర్ ఎవరు లేని సమయంలో ఇంట్లో దూలానికి ఉరేసుకొని ఆత్మహత్య చేసుకున్నాడు. ఈ సంఘటన పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు. మోహన్ రెడ్డి కథనం ప్రకారం ఈ వివరాలు వెల్లడయ్యాయి. ఇక పూర్తి వివరాలు తెలియాల్సి ఉంది.



## ఆ సంగారెడ్డిలో హై టెన్షన్ వైర్ల తొలగించాలని వినతి

సంగారెడ్డి అక్టోబర్ 16 (తెలంగాణ పత్రిక) న్యూస్ ప్రతినిధి......

సంగారెడ్డి పట్టణంలోని లక్ష్మీ నగర్ లో ఇండ్లపై ఉన్న హై టెన్షన్ వైర్లను తొలగించాలని కోరుతూ మాజీ కౌన్సిలర్ శ్రీకాంత్ ఆధ్వర్యంలో, సంగారెడ్డి జిల్లా కలెక్టర్ ప్రావిణ్యకు గురువారం వినతిపత్రం సమర్పించారు. ఈ హై టెన్షన్ వైర్ల వల్ల ప్రజలు తీవ్ర ఇబ్బంది



పడుతున్నారని కలెక్టర్ దృష్టికి తీసుకెళ్లారు. ఈ సమస్యను పరిష్కరిస్తామని కలెక్టర్ హామీ ఇచ్చినట్లు వారు తెలిపారు.

# పటాన్చెరులో రాష్ట్రస్థాయి స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ క్రీడలకు ఘన ఆరంభం



-ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి ఆతిథ్యంపై ప్రశంసల వర్షం

పటాన్చెరు నియోజకవర్గం అక్టోబర్ 16 తెలంగాణ పత్రిక

పటాన్చెరు పట్టణంలోని మైత్రి మైదానంలో గురువారం 69వ స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ రాష్ట్రస్థాయి కబడ్డీ, వాలీబాల్ పోటీలు అంగరంగ వైభవంగా ప్రారంభమయ్యాయి. ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి ఆతిథ్యంలో జరిగిన ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా మెదక్ ఎంపీ రఘునందన్ రావు, ఎమ్మెల్సీ అంజిరెడ్డి, సంగారెడ్డి జిల్లా కలెక్టర్ ప్రావిణ్య, ఎస్పీ పరతోష్ పంకజ్ లు హాజరయ్యారు. 33 జిల్లాల నుండి తరలి వచ్చిన క్రీడాకారులు, వ్యాయామ ఉపాధ్యాయుల సమక్షంలో క్రీడా జ్యోతిని వెలిగించి, పతాకాన్ని ఎగురవేశారు. అనంతరం శాంతి కపోతాలను ఎగురవేసి క్రీడలను అధికారికంగా ప్రారంభించారు. జిల్లా పరిషత్



బాలికల ఉన్నత పాఠశాల విద్యార్థులు క్రీడా జ్యోతిని అందించగా, క్రీడాకారులు నిర్వహించిన మార్చ్ పాస్ట్, సాంస్కృతిక కార్యక్రమాలు అందరినీ ఆకట్టుకున్నాయి. ఎంపీ రఘునందన్ రావు మాట్లాడుతూ "పటాన్చెరులో రాష్ట్రస్థాయి క్రీడలు నిర్వహించడం గర్వకారణం. క్రీడల అభివృద్ధి పట్ల శ్రద్ధ చూపే ఎమ్మెల్యే మహిపాల్ రెడ్డి పటాన్చెరు ప్రజల అదృష్టం. భారతదేశం 150 కోట్ల జనాభా కలిగిన దేశం అయినా, ఒలింపిక్స్‌లో క్రీడాకారుల ప్రాతినిధ్యం తక్కువగా ఉంది. విద్యార్థి దశ నుంచే క్రీడలపై ఆసక్తి పెంపొందించాలి," అన్నారు. 2036 ఒలింపిక్స్ భారతదేశంలో నిర్వహించేందుకు ప్రధాని నరేంద్ర మోడీ కృషి చేస్తున్నారని పేర్కొన్నారు. జిల్లా కలెక్టర్ ప్రావిణ్య మాట్లాడుతూ "క్రీడల్లో ప్రతిభ కనబరిచే వారికి ప్రభుత్వ ఉద్యోగాల్లో



క్రీడాకారుల కోటా ద్వారా అవకాశాలు లభిస్తున్నాయి. రాష్ట్ర స్థాయి క్రీడలకు ఆతిథ్యం ఇచ్చిన ఎమ్మెల్యే మహిపాల్ రెడ్డి ప్రశంసనీయులు," అని తెలిపారు. ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి మాట్లాడుతూ "పటాన్చెరును క్రీడల కేంద్రంగా తీర్చిదిద్దడమే మా లక్ష్యం. భవిష్యత్తులో జాతీయ స్థాయి క్రీడలు కూడా ఇక్కడే జరిగేలా కృషి చేస్తున్నాం. నియోజకవర్గంలోని ఐదు మండలాల్లో మినీ స్టేడియాలు నిర్మించి క్రీడాకారులకు అవకాశాలు కల్పిస్తున్నాం," అని తెలిపారు. తరువాత ఎంపీ రఘునందన్ రావు, కలెక్టర్ ప్రావిణ్య, ఎమ్మెల్సీ అంజిరెడ్డి, ఎస్పీ పరతోష్ పంకజ్, ఎమ్మెల్యే మహిపాల్ రెడ్డి వాలీబాల్ ఆడుతూ క్రీడాకారులకు ఉత్సాహాన్నిచ్చారు. పటాన్చెరు డిఎస్పీ ప్రభాకర్, సీఐ వినాయక్ రెడ్డి పటిష్టమైన బందోబస్తు ఏర్పాట్లు చేశారు.

## బీసీ.రిజర్వేషన్ పై ఈనెల 18వ రాష్ట్ర బంద్ కు మద్దతు తెలిపిన సి.పి.ఐ (ఎం-ఎల్) మాస్ లైన్ (ప్రజాపంథా) పార్టీ



తెలంగాణ దినపత్రిక : అక్టోబర్ 16.

బోధన్ పట్టణంలోని రైస్ మిల్ అసోసియేషన్లో ఆవరణలో గురువారం రోజున సి.పి.ఐ (ఎం-ఎల్) మాస్ లైన్ (ప్రజాపంథా) పార్టీ, బోధన్ డివిజన్ సహాయ కార్యదర్శి. బి మల్లేష్ ఆధ్వర్యంలో సమావేశం నిర్వహించారు. ఈ నెల 18 తారీఖున బీసీ సంఘాల రాష్ట్ర బందుకు సి.పి.ఐ (ఎం-ఎల్) మాస్ లైన్ (ప్రజాపంథా) పార్టీ సంపూర్ణ మద్దతు ఇస్తున్నట్టు తెలియజేశారు. బి మల్లేష్ మాట్లాడుతూ రాష్ట్రంలోని బిసి జనాభా కులగన ప్రతిపాదికంగా పైన 42 శాతం రిజర్వేషన్ న్యాయబద్ధమైనది అన్నారు. రాష్ట్రంలోని బీసీలకు స్థానిక సంస్థల ఎన్నికల రిజర్వేషన్ కానీ అదేవిధంగా విద్యా ఉద్యోగ అవకాశాల్లో 42 శాతం రిజర్వేషన్ అమలు చేయాలని. తెలుపుతూ రాష్ట్ర బీసీ సంక్షేమ సంఘం చేస్తున్న పోరాటానికి 18 తారీఖున రాష్ట్ర బంద్ కు సి.పి.ఐ (ఎం-ఎల్) మాస్ లైన్ (ప్రజాపంథా) పార్టీ సంపూర్ణ మద్దతిస్తున్నట్టు తెలిపారు. ఈ కార్యక్రమంలో సి. పి.ఐ (ఎం-ఎల్) మాస్ లైన్ (ప్రజాపంథా) పార్టీ.డివిజన్ సహాయ కార్యదర్శి బి.మల్లేష్, పాలకుర్తి బుడ్డన్న, ధ్యాకం పోశెట్టి, పడాల ప్రవీణ్, గోదావరి, తదితరులు పాల్గొన్నారు.

## విజేత జూనియర్ కాలేజీ లో ఎంపీసీ చదువుతున్న విద్యార్థి మిస్సింగ్ అయిన అర్జున్ను బోధన్ టౌన్ ఎస్ఐ భాస్కర్ టీం తో గాలించి నిన్న మధ్యాహ్నం నిజం సాగర్ దగ్గర పట్టుకోవడం జరిగింది

తెలంగాణ పత్రిక బోధన్. అక్టోబర్ 16.



నిజాంబాద్ జిల్లా బోధన్ పట్టణంలోని విజేత జూనియర్ కాలేజీలో ఎంపీసీ చదువుతున్న విద్యార్థి అర్జున్ మిస్సింగ్ అయిన విషయం తెలిసిందే గత రెండు రోజుల క్రితం నుండి విద్యార్థి పరిపోవడంతో కళాశాల సిబ్బంది మరియు వారి తల్లిదండ్రి బోధన్ టౌన్ పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేయడం జరిగింది. అయితే ఇటు ఫిర్యాదును స్వీకరించిన వెంకటనారాయణ సిఐ చొరచూపి తమ టౌన్ లో పనిచేస్తున్న భాస్కర్ ఎస్సై టీం తో విద్యార్థి పట్టుకునే ప్రయత్నం చేస్తుండగా ఆ యొక్క విద్యార్థి నిజం సాగర్ దగ్గర ఉన్నట్లు సమాచారం తెలియడంతో ఎస్సై భాస్కర్ టీం వెంటనే అక్కడికి వెళ్లి విద్యార్థిని పట్టుకొని బోధన్ టౌన్ కి తీసుకొచ్చి సేవ్ వెంకట్ నారాయణకు అప్పజెప్పడం జరిగింది అయితే విద్యార్థి తల్లిదండ్రులను మరియు కళాశాల యజమాన్యం కు పిలిపించి అ విద్యార్థిని అప్పజెప్పడం జరిగింది.

## బెస్ట్ స్కూల్ కరస్పాండెంట్ అవార్డు అందుకున్న లయోల పాఠశాల సురేష్...



తెలంగాణ పత్రిక బోధన్. అక్టోబర్ 16.

నిజాంబాద్ జిల్లా బోధన్ పట్టణంలోని లయోల పాఠశాల కరస్పాండెంట్ సురేష్ బెస్ట్ స్కూల్ కరస్పాండెంట్ అవార్డును అందుకున్నారు. బుధవారం హైదరాబాద్ నగరంలో లీడ్ ఇండియా ఫౌండేషన్ డా.కలాం బెస్ట్ టీచర్ అవార్డుల ప్రధాన మహోత్సవ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా లయోల పాఠశాల కరెస్పాండంట్ సురేష్ సెంట్రల్ డిఫెన్స్ మినిస్టర్ అడ్వైసర్ సతీష్ రెడ్డి చేతుల మీదుగా అవార్డు అందుకున్నారు. ఈ సందర్భంగా అవార్డు అందుకోవడం పట్ల ఆయన హర్షం వ్యక్తం చేస్తూ కృతజ్ఞతలు తెలిపారు.

## ప్రజల అండగా నిలుస్తున్న నాయకుడు రాథోడ్ వినేష్

బోథ్ నియోజకవర్గ ప్రతినిధి-తెలంగాణ పత్రిక-అక్టోబర్ 16 :-

అధికారంలో ఉన్నా లేకున్నా ప్రజలకు ఎల్లప్పుడూ అండగా ఉంటానని మాట నిలబెట్టుకున్న నాయకుడు రాథోడ్ వినేష్ గారు గ్రామాల్లో ఎదురవుతున్న సమస్యలను ముందుండి పరిష్కరిస్తూ ప్రజల మనసులు గెలుచుకుంటున్నారు. ఇటీవల వర్షాకాలం కారణంగా సేవదాస్ నగర్ వెళ్లే రహదారి దారుణంగా మారిపోవడంతో ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొన్నారు. ఈ పరిస్థితిని గమనించిన రాథోడ్ వినేష్ వెంటనే స్పందించి తన సొంత ఖర్చుతోనే రహదారి మరమ్మతులు చేయించి ప్రజలకు సౌకర్యాన్ని కల్పించారు. ప్రజల కోసం స్వయంగా ముందుకొచ్చే అలాంటి నాయకుడే నిజమైన ప్రజానాయకుడు అని స్థానికులు అభినందిస్తున్నారు.



## లబ్ధిదారులకు సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కు పంపిణీ చేసిన ఎమ్మెల్యే కృష్ణారావు

కూకట్‌పల్లి అక్టోబర్ 16 (తెలంగాణ పత్రిక)



అల్లాపూర్ డివిజన్ కు చెందిన ఎస్.చంద్రకళకు సీఎం రిలీఫ్ ఫండ్ ద్వారా మంజూరైన సుమారు 2 లక్షల రూపాయల విలువైన చెక్కును గురువారం క్యాంపు కార్యాలయంలో కూకట్‌పల్లి నియోజకవర్గం ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు ఆమె భర్త ఎస్.రంగాచారికి అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కృష్ణారావు మాట్లాడుతూ, ముఖ్యమంత్రి సహాయ నిధి రాష్ట్ర ప్రజల పాలిట వరంలా మారిందని, ఆపదలో సంజీవని మాదిరిగా ఆదుకుంటున్నదన్నారు. బాధిత మహిళకు మెరుగైన వైద్య చికిత్స అందే విధంగా కృషి చేస్తానని ఈ సందర్భంగా ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో డివిజన్ కు చెందిన పలువురు బీఆర్‌ఎస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు.

## ఉరి వేసుకొని వ్యక్తి మృతి



లక్షెట్టిపేట, అక్టోబర్ 16, తెలంగాణ పత్రిక:

మండలంలోని ఎల్లారం గ్రామానికి చెందిన వావిలాల రమేష్ అనే (39) వ్యక్తి ఆత్మహత్య చేసుకొని మృతి చెందాడని ఎస్సై సురేష్ ఒక ప్రకటనలో తెలిపారు. ఆయన తెలిపిన వివరాల ప్రకారం మృతుడు వృత్తిరీత్యా లారీ డ్రైవర్ అతిగా మద్యానికి బానిసయ్యాడన్నారు. ఇంట్లో వాళ్ళు మానుకోమని చెప్పిన మద్యం అలవాటు మానలేదు. ఈనెల 14న మంచిర్యాల వెళ్లి మధ్యాహ్నం అతిగా మద్యం సేవించి వచ్చి మద్యం మత్తులో ఇంట్లో ఎవరు లేని సమయంలో చీరతో రేకుల కింది వాసనికి ఉరి వేసుకొని ఆత్మహత్య చేసుకొని మృతి చెందాడన్నారు. మృతుని భార్య రజిని పిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై తెలిపారు.

## బీజేపీ సారథిని కలసిన పార్టీ రాష్ట్ర నాయకులు డాక్టర్ కొరదాల నరేష్



కూకట్‌పల్లి అక్టోబర్ 16 (తెలంగాణ పత్రిక)

భారతీయ జనతా పార్టీ రాష్ట్ర నాయకులు డాక్టర్ కోరదాల నరేష్ పార్టీ తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు రామచందర్ రావును నగరంలోని నివాసంలో మర్యాదపూర్వకంగా కలిశారు. నియోజకవర్గంలో బీజేపీని తిరుగులేని శక్తిలా బలోపేతం చేసేందుకు తీసుకుంటున్న పలు వివరాలను డాక్టర్ నరేష్ పార్టీ చీఫ్ రామచందర్ రావుకు వివరించారు. ఈ సందర్భంగా బీజేవైఎం రాష్ట్ర నాయకులు అక్కినపల్లి సాయికుమార్ పార్టీ సారథి రామచందర్ రావును కలిసి సలహాలు సూచనలు తీసుకున్నారు. ఈ కార్యక్రమంలో పలువురు పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## గీతంలో ప్రమాణ సెక్రటేరియట్ ప్రారంభం



పటాన్చెరు నియోజకవర్గం అక్టోబర్ 16 తెలంగాణ పత్రిక

గీతం డీమ్డ్ విశ్వవిద్యాలయం, హైదరాబాద్ క్యాంపస్‌లో ప్రమాణ సచివాలయంను గురువారం లాంఛనంగా ప్రారంభించారు. ప్రతి ఏడాది సాంకేతిక, సాహిత్య, నిర్వహణ రంగాల మేళవింపుగా జరిగే మూడు రోజుల వార్షిక ఉత్సవం లి'ప్రమాణ'లికు సన్నాహకంగా ఈ కార్యాలయాన్ని ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో సాంకేతిక శిక్షణలు, నిపుణుల ఉపన్యాసాలు, వివిధ పోటీలు, ర్యాంప్ వాక్, సింఫోనీ, కన్సర్ట్, బ్యాటిల్ ఆఫ్ బ్యాండ్స్, కార్నివాల్ వంటి వినోదాత్మక కార్యక్రమాలు, అలాగే యాజమాన్య నైపుణ్యాలను అభివృద్ధి చేసే ప్రత్యేక పోటీలు కూడా నిర్వహించనున్నట్లు నిర్వాహకులు తెలిపారు. గీతం హైదరాబాద్‌లోని టెక్నాలజీ, మేనేజ్‌మెంట్, సైన్స్, ఫార్మసీ, ఆర్కిటెక్చర్, హ్యూమానిటీస్, పబ్లిక్ పాలసీ స్కూళ్ల విద్యార్థులందరూ ఈ వేడుకల్లో ఉత్సాహంగా పాల్గొనేలా రూపకల్పన చేయాలని రెసిడెంట్ డైరెక్టర్ డీ.వి.వి.ఎస్.ఆర్. వర్మ, ఆతిథ్య-క్యాంపస్ లైఫ్ డైరెక్టర్ అంబికా ఫిలిప్ సూచించారు.

# ముధోల్ లో ఉచిత ఆయుర్వేద వైద్య శిబిరం

**- వైద్య శిబిరానికి లభించిన అనూహ్య స్పందన**

ముధోల్:16అక్టోబర్(తెలంగాణ పత్రిక)



నియోజకవర్గ కేంద్రమైన ముధోల్ లోని శ్రీ పశు పతినాథ్ ఆలయ ఆవరణలో గురువారం నిర్వహించిన ఆరాధన ఆయుర్వేద వైద్య శిబిరానికి అనూహ్య స్పందన లభించింది. ఆరాధన ఆయుర్వేద వెల్నెస్ రీసెర్ సెంటర్ (భైంసా) ఆధ్వర్యంలో వైద్యురాలు జూలీ (కేరళ) చే దీర్ఘకాలిక వ్యాధులకు ఆయుర్వేద మందులు, యోగ, నేచురోపతి పద్ధతుల్లో ఉపశమనం పొందవచ్చన్నారు.వైద్య శిబిరంలో వచ్చిన రోగులకు వైద్య పరీక్షలను నిర్వహించి సలహాలు, సూచనలు అందజేశారు. ఈ వైద్య శిబిరానికి సుమారు 100 రోగులకు ఉచిత వైద్య పరీక్షలను నిర్వహించి మందులను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో వైద్యులు వేదాంత్ పాటిల్, వీడీసీ అధ్యక్షుడు వరగంటి విఠల్, మున్నూరు కాపు సంఘం తాలూకా అధ్యక్షుడు రోళ్ళ రమేష్, బీడీసీ ఉపాధ్యక్షుడు పల్లె నాగేష్, కోశాధికారి జిందంవార్ వెంకటేష్, ఆసుపత్రి పర్యవేక్షకులు పి. శ్రీనివాస్, సిబ్బంది గణేష్, పాపేష్, తదితరులు పాల్గొన్నారు.

# సీఎంఆర్ఎఫ్ తో భరోసా

**-180 మందికి రూ 46.63 లక్షల ఆర్థిక సహాయం**

గంగాధర, అక్టోబర్ 16 (తెలంగాణ పత్రిక) :



ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం ఆదేశాల మేరకు, గంగాధర మండలంలోని వివిధ గ్రామాలకు చెందిన సీఎంఆర్ఎఫ్ లబ్దిదారులు 180 మందికి రూ.46,63,000 ల చెక్కులను కాంగ్రెస్ పార్టీ నాయకులు మధురానగర్ ప్రజా కార్యాలయంలో గురువారం పంపిణీ చేశారు. ఈ సందర్భంగా మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు పురమల్ల మనోహర్ మాట్లాడుతూ ముఖ్యమంత్రి సహాయనిధి (సిఎంఆర్ఎఫ్) ద్వారా ప్రమాదాల్లో గాయపడినవారు, అనారోగ్యంతో బాధపడుతున్న పేద, మధ్యతరగతి కుటుంబాలవారికి ఆర్థిక సహాయం అందించడమై భరోసా కలిగిందని తెలిపారు. అనంతరం లబ్ధిదారులు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మరియు ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం కు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు దుబ్బాసి బుచ్చయ్య, రామిడి రాజిరెడ్డి, సత్తు కనుకయ్య, రోమాల రమేష్, కర్ర విద్యాసాగర్ రెడ్డి, గుజ్జుల బాపురెడ్డి, తోట కరుణాకర్, వేముల భాస్కర్, దోర్నాల శ్రీనివాస్ రెడ్డి, జాగిరపు శ్రీనివాస్ రెడ్డి, వేముల అంజి, గరిగంటి కరుణాకర్, ముచ్చ శంకరయ్య, శ్రీనివాస్, మంత్రి మహేందర్ తదితరులు పాల్గొన్నారు.

# ఏకాభిప్రాయంతోనే డీసీసీ అధ్యక్షుడి ఎన్నిక, అనిల్ కుమార్ యాదవ్..

రంగారెడ్డి జిల్లా, శేరిలింగంపల్లి నియోజకవర్గం, అక్టోబర్ 16, (తెలంగాణ పత్రిక)





కాంగ్రెస్ పార్టీని సంస్థాగతంగా బలోపేతం చేసే దిశగా డీసీసీ అధ్యక్షుల నియామక ప్రక్రియ పూర్తిచేసే దిశగా సంఘటన్ సృజన్ అభియాన్ కార్యక్రమం శేరిలింగంపల్లి సమన్వయ కమిటీ సమావేశం ఎం పి ఎస్ కన్వెన్షన్ హాల్ లో రంగారెడ్డి జిల్లా అధ్యక్షులు చల్లా నరసింహ రెడ్డి, అధ్యక్షతన నిర్వహించడం జరిగింది, ఇట్టి కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఏఐసీసీ అబ్జర్వర్లు తమిళ్నాడు ఎం పీ రాబర్ట్ బ్రూస్, టీపీసీసీ ఉపాధ్యక్షులు కోటింరెడ్డి వినయ్ రెడ్డి, రాష్ట్ర యువజన కాంగ్రెస్ అధ్యక్షులు శివ చరణ్ రెడ్డి, శేరిలింగంపల్లి కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ జగదీశ్వర్ గౌడ్, సీనియర్ కాంగ్రెస్ నాయకులు అనిల్ కుమార్ యాదవ్, తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఏఐసీసీ, టీపీసీసీ అబ్జర్వర్లు మాట్లాడుతూ జిల్లా కాంగ్రెస్ పార్టీ (డిసిసి) కొత్త అధ్యక్షుడి ఎంపిక కోసం అభిప్రాయాలు సేకరించేందుకు ఈ సమావేశానికి విచ్చేసామని తెలియజేశారు, నాయకుల, కార్యకర్తల అభిప్రాయాలను సేకరించి ఈ నెల 22 న ఏఐసీసీకి నివేదిక అందిస్తామని తెలిపారు, మెజార్టీ అభిప్రాయం మేరకు, అన్ని అంశాలను పరిగణలోకి తీసుకుని జిల్లా అధ్యక్షుడి ఎంపికపై ఏఐసీసీ తుది నిర్ణయం తీసుకుంటుందని తెలియజేశారు, అనంతరం సీనియర్ కాంగ్రెస్ నాయకులు అనిల్ కుమార్ యాదవ్, మీడియాతో మాట్లాడుతూ.. జిల్లా అధ్యక్షుడి ఎంపిక పూర్తి పారదర్శకంగా, అందరి అభిప్రాయం మేరకు, అన్ని అంశాలను పరికణంలోకి తీసుకుని ఏఐసీసీ... డీసీసీ అధ్యక్షుడి నియామకంపై తుది నిర్ణయం తీసుకుంటుందని తెలియజేశారు, అదేవిధంగా ఓట్ చోరీ అంశానికి సంబంధించి మాట్లాడుతూ,ఇప్పటికే లోక్ సభ ప్రతిపక్ష నాయకులు రాహుల్ గాంధీ, ఓట్ చోరీకి సంబంధించి ఆధారాలు బయటపెట్టిన, ఎలక్షన్ కమిషన్ చర్యలు తీసుకోకుండా బిజెపి కనుసన్నల్లో ఎన్నికల సంఘం పనిచేస్తుందన్నారు, 2024 లోక్సభ ఎన్నికల్లో భాగంగా కర్ణాటక రాష్ట్రంలోని బెంగుళూరు సెంట్రల్ లోక్ సభ స్థానంలోని మహాదేవపుర అసెంబ్లీ సెగ్మెంట్లో ఒక లక్ష 250 ఓట్లు దొంగ ఓట్ల దొంగతనం జరిగిందని రాహుల్ గాంధీ ఆధారాలను బయటపెట్టిన, ఎన్నికల సంఘం చర్యలు తీసుకోకుండా, ఓట్ చోరిని బయటపెట్టిన రాహుల్ గాంధీ, ని క్షమాపణ చెప్పాలని, అఫిడవిట్ ఇవ్వాలని ఎన్నికల సంఘం కోరడం దుర్మార్గమన్నారు, స్వయం ప్రతిపత్తి కలిగిన ఎన్నికల సంఘం బిజెపి చెప్పు చేతల్లో పనిచేస్తూ, ప్రజాస్వామ్యాన్ని కూనీ చేస్తుందన్నారు, బీసీ రిజర్వేషన్ల పై మాట్లాడుతూ, బిసి రిజర్వేషన్లను అడ్డుకోవడంలో ప్రధాన ముద్దాయిలు బిఆర్ఎస్ బిజెపి పార్టీలని ధ్వజమెత్తారు, కులగణన చారిత్రాత్మక నిర్ణయమని, పారదర్శకంగా నిర్వహించామని, బిజెపి -బిఆర్ఎస్ కలిసి బిసి రిజర్వేషన్లను అడ్డుకునే కుట్ర చేస్తున్నాయని విమర్శలు గుప్పించారు, కాంగ్రెస్ ప్రభుత్వం అసెంబ్లీలో చేసిన బిల్లు గవర్నర్ దగ్గర పెండింగ్ లో ఉందని, తెలంగాణ శాసన సభ ఏకగ్రీవంగా ఆమోదం తెలిపిన బిల్లును గవర్నర్ వద్ద ఆపింది బిజెపి ప్రభుత్వం కాదా అంటూ కిషన్ రెడ్డిని సూటిగా నిలదీశారు..

# అథ్లెటిక్ ఛాంపియన్షిప్ పోటీలను ప్రారంభించిన కలెక్టర్, మేయర్, ఎంపీ

తెలంగాణ పత్రిక హనుమకొండ జిల్లా స్టాఫ్ రిపోర్టర్ అక్టోబర్ 16







హనుమకొండ జేఎన్ఎస్ స్టేడియంలో నిర్వహించిన 5th ఇండియన్ ఓపెన్ U23 అథ్లెటిక్ ఛాంపియన్షిప్ పోటీలను వరంగల్ ఎంపీ కడియం కావ్య, మేయర్ గుండు సుధారాణి, హనుమకొండ కలెక్టర్ స్నేహ శబరీశ్ ప్రారంభించారు. ఈ అథ్లెటిక్ ఛాంపియన్షిప్ పోటీలు మూడు రోజులుగా జరుగుతాయని పేర్కొన్నారు. ఈ పోటీల్లో దేశంలోని క్రీడాకారులందరూ పాల్గొంటున్నారన్నారు. సీఎం రేవంత్ రెడ్డి క్రీడా రంగానికి పెద్ద పీట వేస్తున్నారని వరంగల్ ఎంపీ కడియం కావ్య అన్నారు. హైదరాబాద్కు ధీటుగా వరంగల్ నగరాన్ని అన్ని రంగాలలో అభివృద్ధి చేయడమే లక్ష్యంగా కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం పనిచేస్తుందని పేర్కొన్నారు.

# నాగలిగిద్ద ఉపాధ్యాయుల గైరాజరు: బడి బయటి విద్యార్థులు ఎదురుచూపులు

సంగారెడ్డి అక్టోబర్ 16 (తెలంగాణ పత్రిక)
న్యూస్ ప్రతినిధి....




సంగారెడ్డి జిల్లా నాగలిగిద్ద మండలంలోని బిక్కయనాయక్ శ్యామ్ నాయక్ తండాల్లో గురువారం ఉపాధ్యాయులు కావడంతో విద్యార్థులు బడి బయటే కూర్చున్నారు. మండల కాంప్లెక్స్ ఉపాధ్యాయులు రెండు చోట్ల విధులు నిర్వహిస్తుండడం వల్ల తండాలో అధికారుల పర్యవేక్షణ లోపించిందని స్థానికులు ఆరోపిస్తున్నారు. విద్యార్థులకు విద్య అందేలా అధికారులు చర్యలు తీసుకోవాలి కానీ వారు అలాంటి చర్యలు తీసుకోకుండా విద్యార్థులకు చదువు చెప్పే విధంగా లేకుండా ఉన్నారని తండావాసులు వాపోతున్నారు. ఉపాధ్యాయులు అంటే రోజు బడికి వచ్చి పిల్లలకు పాఠాలు చెప్పి వెళ్లి పోవలసిన పని లక్షల్లో జీతాలు తీసుకొని పిల్లలకు తండవాసులకు చుక్కలు చూపిస్తున్నటువంటి నాగలిగిద్ద ఉపాధ్యాయులను ఏమనాలో అర్థం కావడం లేదు. మరి జిల్లా అధికారులు పట్టించుకోవడం లేకుండా ఉండడం వలన ఇలాంటి చర్యలు జరుగుతున్నాయని తండవాసులు తెలుపుతున్నారు. ఇప్పటికీ ఇలాగే కొడుతుంటారని వారిని మేము అనలేకపోతున్నామని తండవాసులు తెలిపారు. నిన్న అబ్దుల్ కలాం జయంతి సందర్భంగా మాట్లాడినటువంటి మాటలు నాగలగిద్దలో నిజమయ్యాయి. విద్యార్థులు పనిచేయదు చదువుకోవాలి అన్నారు ఆయన కానీ ఇక్కడ పని చేయండి చదువుకోవద్దు అనే పరిస్థితి వచ్చింది.మరి జిల్లా అధికారులు పట్టించుకోని మా తండావాసులను ఆదుకోవాలని వారు కోరుచున్నారు.

# కల్తీ కల్లు దందా జోరు...

-గ్రామీణ ప్రాంతాల ప్రజలను మత్తులో ముంచుతున్న వైనం?
-మామూళ్ల మత్తులో ఎక్సైజ్ శాఖ....!
-చోద్యం చూస్తున్న పోలీసులు....

ఆందోల్ నియోజకవర్గం అక్టోబర్ 16: (తెలంగాణ పత్రిక)

జాతీయ రహదారిని సైతం వదలకుండా మత్తు పానీయాలను విక్రయిస్తూ సంపాదనే ధ్యేయంగా ముందుకు సాగుతున్న వైనం ఇది. అల్లదుర్గం మండలంలో కల్తీకల్లు విక్రయాలు జోరుగా సాగుతున్నాయి. స్వచ్ఛమైన కల్లుకు బదులు ప్రాణాంతకమైన మత్తు పదార్థాలను కలుపుతూ కృత్రిమ కల్లును తయారు చేస్తున్నారని విమర్శలు వస్తున్నాయి. ధనవర్జనే లక్ష్యంగా కొందరు వ్యాపారులు కల్తీ కళ్ళు తయారు చేస్తూ ప్రజల ప్రాణాలతో చెలగాటం ఆడుతున్నారు. అల్లాదుర్గం మండలంలోని చిల్వర్, కాయిదంపల్లి, రాంపూర్,



సీతానగర్ గ్రామాలలో కల్తీకల్లు విక్రయాలు జోరుగా సాగుతున్నాయని స్వచ్ఛమైన కల్లుకు బదులు చెట్ల నుండి తీసిన కొద్దిపాటి కల్లులో, కృత్రిమ ప్రాణానంతక మత్తు పదార్థలు కలుపుతూ గ్రామీణ ప్రాంత ప్రజల ప్రాణాలతో చెలగాటం ఆడుతున్నప్పటికీ ఎక్సైజ్ అధికారులు తూతూ మంత్రంగా తనిఖీలు చేయడం తప్ప చర్యలు తీసుకోవడం లేదని ఆయా గ్రామాల ప్రజల విమర్శలు వినిపిస్తున్నాయి. ఆల్ఫోజలం, డైజోఫామ్ లాంటి రసాయనతో కల్లు తయారు చేయడం వల్ల సేవించేవారు మత్తులోకి వెళ్లిపోవడం, అనారోగ్య సమస్యల కు గురికావడం, కాకుండా ప్రమాదాలకు కూడా గురవుతున్న సందర్భాలు ఉన్నాయి. ఏ పల్లెలో చూసిన ఏ గల్లిలో చూసిన ఇలాంటి భయానక సంఘటనలు కనిపిస్తున్నాయి కథలు ఇంత అంత కాదు...మోకాళ్ళ నొప్పులు, బుద్ధి మందగించడం, బిపి షుగర్ లాంటి, వ్యాధుల దరిచేరి ఆస్కారం ఉండడమే కాకుండా, మత్తులో ఏం చేస్తున్నారో వారికే తెలియని పరిస్థితి, కల్తీ కల్లు తో ఎన్నో నష్టాలు జరుగుతున్న సందర్భాలు అనేకం. ఎక్సైజ్ అధికారులు ఆయా ప్రాంతాల్లో తూతూ మంత్రంగా కల్లు దుకాణాలు తనిఖీ చేస్తూ మామూళ్లు తీసుకుంటూ చూసి చూడనట్లు వ్యవహరిస్తున్నారని పలువురు ఆరోపిస్తున్నారు. ఇప్పటికైనా జిల్లా ఉన్నత అధికారులు, నిఘా విభాగం వారు స్పందించి కల్తీకల్లు పై నిగా పెట్టి కఠిన చర్యలు తీసుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉంది.

## స్థానిక సంస్థల ఎన్నికలపై గందరగోళ పరిస్థితులను సృష్టించిన కాంగ్రెస్ సర్కార్

- కేంద్ర ప్రభుత్వ నిధులతో గ్రామాల్లో అభివృద్ధి పనులు
- బిజెపి జిల్లా అధికార ప్రతినిధి, సెంట్రల్ ఫిలిం సెన్సార్ బోర్డు సభ్యులు బొంతల కళ్యాణ్ చంద్ర

కరీంనగర్ టౌన్,అక్టోబర్16(తెలంగాణ పత్రిక)

కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి 22 నెలలు కావస్తున్న గ్రామ పాలనను గాడిలో పెట్టే ఆలోచన చేయకపోవడం దురదృష్టకరమని , రెండేళ్ల కాలంగా గ్రామ పరిపాలన వ్యవస్థ సక్రమంగా లేక నేడు గ్రామాలు అనేక సమస్యలతో కొట్టుమిట్టాడుతున్నాయని బిజెపి జిల్లా అధికార ప్రతినిధి, సెంట్రల్ ఫిలిం సెన్సార్ బోర్డు సభ్యులు బొంతల కళ్యాణ్ చంద్ర అన్నారు. గురువారం కరీంనగర్లో ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ సర్కార్ అధికారంలోకి వచ్చాక గ్రామాల అభివృద్ధి గురించి పట్టించుకున్న పాపాన పోలేదని ఆయన విమర్శించారు. గ్రామాల అభివృద్ధి కోసం ఒక్క రూపాయి కూడా ఖర్చు చేయలేని దుర్భర స్థితిలో రేవంత్ రెడ్డి ప్రభుత్వం ఉందని ఆయన ఘాటుగా వ్యాఖ్యానించారు. నేడు గ్రామాల్లో జరుగుతున్న అనేక అభివృద్ధి పనులు పూర్తిగా కేంద్ర ప్రభుత్వ నిధులు( ఈజీఎస్) తో జరుగుతుంటే కాంగ్రెస్ ప్రభుత్వం ఆ పనుల ఘనత తమదేనని , గ్రామ ప్రజానీకాన్ని మోసం చేస్తూ ఇన్నేళ్లుగా గొప్పలు చెప్పుకుంటూ కాలం వెళ్ళ దీసుకొచ్చిందన్నారు. బీసీలకు 42 శాతం రిజర్వేషన్ లతో స్థానిక



సంస్థల ఎన్నికలు వెళతామన్న రేవంత్ రెడ్డి ప్రభుత్వం కు హైకోర్టు , సుప్రీంకోర్టు షాక్ ఇచ్చిందన్నారు. పాత రిజర్వేషన్ పద్ధతిలోనే ఎన్నికలు నిర్వహించుకోవచ్చని కోర్టు తీర్పు ఇవ్వడంతో ఆ ఎన్నికలు ఉంటాయో , ఉండవో ననే గందరగోళ, అయోమయ పరిస్థితులను రేవంత్ రెడ్డి ప్రభుత్వం తీసుకువచ్చి, రాజకీయ డ్రామాలు మొదలుపెట్టిందని ఆయన విమర్శించారు. అసలే గ్రామాల్లో పరిపాలన వ్యవస్థ లేక గడ్డుకాల పరిస్థితులు ఉన్నాయని తెలిపారు. ముఖ్యంగా గ్రామాల్లో రాజకీయ అధికారాలను చేపట్టాలని అనుకుంటున్న గ్రామ స్థాయి నాయకులకు అత్యంత గడ్డు పరిస్థితి ఎదురవుతోందన్నారు. గ్రామస్థాయిలోనిలదొక్కుకోవాలనుకుంటున్న నాయకులకు పంచాయతీ, పరిషత్ ఎన్నికలు కీలకమని భావిస్తుంటే, కాంగ్రెస్ ప్రభుత్వం మాత్రం ఈ ఎన్నికలను చాలా వరకూ వివాదాల్లోకి నెట్టేసిందన్నారు. స్థానిక సంస్థల ఎన్నికలను కోర్టు కేసుల్లో పెట్టించి బీసీ రిజర్వేషన్లు అంశంతో కాంగ్రెస్ అనవసర రాజకీయాలు చేస్తుందని ఆయన మండిపడ్డారు.. బీసీల రిజర్వేషన్ అంశం తేలే వరకు స్థానిక సంస్థల ఎన్నికలను నిర్వహించే ఆలోచన కాంగ్రెస్ చేస్తున్న ప్రకటనలతో మొత్తం మీద ప్రభుత్వానికి ఎన్నికలు నిర్వహించాలనే ఆలోచన ఇప్పట్లో లేదని స్పష్టంగా అర్థమవుతుందన్నారు. బీసీ రిజర్వేషన్లకు హామీ ఇచ్చాం, జీవోలు ఇచ్చేసి, ఎన్నికలకు వెళితే కోర్టు కేసుల్లో పడితే ఇబ్బందులు వస్తాయని తెలిసికూడా ఈ వ్యవహారంలో ఇతర పార్టీల మీద బురదచల్లలనే దుర్మార్గపు ఆలోచనతో కాంగ్రెస్ సర్కార్ ఉన్నట్లు స్పష్టంగా కనబడుతుందన్నారు. ముఖ్యంగా రాజ్యాంగాన్ని సవరించుకండా రిజర్వేషన్లు ఇవ్వలేని పరిస్థితులు ఉంటే , ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మోదీని దింపేసి రాహుల్ ను ప్రధానిని చేసి రిజర్వేషన్లు ఇస్తామని ప్రకటనలు చేయడం హాస్యస్పదంగా ఉందన్నారు. రిజర్వేషన్లు అసాధ్యమని తెలిసినప్పుడు ఓ జీవో జారీ చేసి.కోర్టుల ద్వారా ఓకే చేయించుకోగలమని రేవంత్ రెడ్డి ప్రభుత్వం ఎలా అనుకుంది. రిజర్వేషన్ల వ్యవహారంలో రాష్ట్ర ప్రాసెస్ చెల్లుబాటు కాదని న్యాయనిపుణులు చెబుతున్నారని , హైకోర్టు , సుప్రీంకోర్టు తీర్పు లు కూడా అదే విషయాన్ని స్పష్టం చేశాయని ఆయన ఈ సందర్భంగా గుర్తు చేశారు. 42 శాతం రిజర్వేషన్ల తో నే ఎన్నికలకు వెళ్తామన్న కాంగ్రెస్ వైఖరి చూస్తుంటే,ఇప్పట్లో లోకల్ ఎలక్షన్స్ నిర్వహించాలనే ఆలోచన ప్రభుత్వానికి లేదనేది స్పష్టంగా అర్థమవుతుందన్నారు.

## ఏఐపై అతిగా ఆధారపడొద్దు - గాంధీజీ స్వావలంబనను ఉటంకించిన ప్రొఫెసర్ నరేష్ కుమార్ శర్మ

పటాన్చెరు నియోజకవర్గం అక్టోబర్ 16 తెలంగాణ పత్రిక

కృత్రిమ మేధస్సు (ఏఐ) నిజమైన తెలివి కాదని, అది మానవ నిర్మిత గణాంక నమూనాల ఫలితమని హైదరాబాదు విశ్వవిద్యాలయం స్కూల్ ఆఫ్ ఎకనామిక్స్ మాజీ డీన్ ప్రొఫెసర్ నరేష్ కుమార్ శర్మ అభిప్రాయపడ్డారు. గీతం స్కూల్ ఆఫ్ హ్యుమానిటీస్ అండ్ సోషల్ సైన్సెస్‌లోని పొలిటికల్ సైన్స్ విభాగం ఆధ్వర్యంలో గురువారం “150 ఏళ్ల గాంధీ: కృత్రిమ మేధస్సు యుగంలో మహాత్మాగాంధీ జీవితం, వారసత్వాన్ని తిరిగి సందర్శించడం” అనే అంశంపై ఆయన ఆతిథ్య ఉపన్యాసం నిర్వహించారు. “ఏఐలో ఎంత కృత్రిమం, ఎంత మేధస్సు?” అనే ప్రశ్నతో తన ప్రసంగాన్ని ప్రారంభించిన ఆయన, గాంధీ తత్వంలో అహింస, నైతిక బాధ్యత, సాధనాల పవిత్రత వంటి అంశాల ప్రాముఖ్యతను వివరించారు. సాంకేతికత కేంద్రీకరణ పట్ల గాంధీ సందేహాన్ని ప్రస్తావిస్తూ,





గ్రామీణాభివృద్ధి, స్వావలంబన పట్ల ఆయనకు ఉన్న నిబద్ధతను నొక్కి చెప్పారు. 1929లో గాంధీ నిర్వహించిన చరఖా డిజైన్ పోటీని స్వయం ఉపాధి, ఆవిష్కరణలకు ఉదాహరణగా ప్రొఫెసర్ శర్మ పేర్కొన్నారు. కేంద్రీకృత శక్తి, యంత్రాలపై ఆధారపడటం వ్యక్తిగత స్వేచ్ఛను, నైతిక విలువలను దెబ్బతీస్తుందని గాంధీ హెచ్చరిక ఇప్పటికీ సార్వకాలికమని ఆయన అన్నారు. సభ్యుల ప్రశ్నలకు సమాధానమిస్తూ, గాంధీని విభజనకు బాధ్యుడిగా చూపడం చారిత్రకంగా తప్పు అని ఆయన పేర్కొన్నారు. సాంకేతిక ఆధారిత సమాజం ఎదుర్కొంటున్న సవాళ్లను పరిష్కరించడంలో గాంధీ తత్వం ఇప్పటికీ ప్రస్తుతప్రయోజనకరమని ప్రొఫెసర్ శర్మ అన్నారు.

# బీసీ సంఘం బలోపేతానికి పటిష్ట చర్యలు

పెద్దపల్లి, నియోజకవర్గం అక్టోబర్ 16 (తెలంగాణ పత్రిక)

బీసీ సంఘం బలోపేతానికి పటిష్టమైన చర్యలు తీసుకుంటామని బీసీ సంక్షేమ సంఘం నాయకులు తెలిపారు. పెద్దపల్లి ప్రెస్ క్లబ్ లో గురువారం మీడియా సమావేశంలో వారు మాట్లాడుతూ,తెలంగాణ రాష్ట్ర బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షులు మేకపోతుల నరేందర్ ఆదేశాల మేరకు నూతన నియామకాలు చేపట్టామని అన్నారు.బిసిల సత్తా చాటేందుకు ఐక్యంగా ముందుకు సాగుదామని ప్రతిన బూనారు. సంఘం జిల్లా అధ్యక్షులు కందుల సదాశివ్ ఆధ్వర్యంలో, రాష్ట్ర జనరల్ సెక్రటరీ సురేష్ గౌడ్,బీసీ సంక్షేమ సంఘం పెద్దపల్లి మండల అధ్యక్షులు సింగారపు రవికుమార్ యాదవ్,జిల్లా ప్రధాన కార్యదర్శి కందుల అశోక్ పటేల్ సమక్షంలో నియామక పత్రాలు అందజేశారు. బీసీ సంక్షేమ సంఘం జిల్లా సలహాదారులుగా మంద భాస్కర్ యాదవ్, జిల్లా ఉపాధ్యక్షులుగా దాసరి కొమురయ్య యాదవ్, జిల్లా యూత్ అధ్యక్షులుగా గోవిందుల



ఎల్ల స్వామి,ఎలిగేడు మండల అధ్యక్షులుగా బింగి రాజు,మండల యూత్ అధ్యక్షునిగా మెలుగూరి పరశురామ్ గౌడ్, జూలపల్లి మండల జనరల్ సెక్రటరీగా అమిటిషెట్టి శ్రీనివాస్, కనగర్తి గ్రామ అధ్యక్షులు పారిపెల్లి తిరుపతి,నాగులపల్లి గ్రామ అధ్యక్షులు కందుకూరి వెంకటయ్య, ఉపాధ్యక్షులు అమీరిశెట్టి రాజారెడ్డి లని నియమించారు. బీసీల సంక్షేమం కోసం అహర్నిశలు శ్రమిస్తామని, బీసీల హక్కులకై పోరాడుతామని నూతనంగా నియామకమైన వారు తెలిపారు.

## గీతంలో ఎన్‌సీసీ కార్యాలయం ప్రారంభం



పటాన్చెరు నియోజకవర్గం అక్టోబర్ 16 తెలంగాణ పత్రిక

అత్యాధునిక సౌకర్యాలతో, విశాలంగా ఏర్పాటు చేసిన నేషనల్ క్యాడెట్ కోర్ (ఎన్‌సీసీ) కార్యాలయాన్ని గురువారం గీతం హైదరాబాదు అదనపు ఉపకులపతి ప్రొఫెసర్ డీ.ఎస్. రావు, ఆతిథ్య-క్యాంపస్ లైఫ్ డైరెక్టర్ అంబికా ఫిలిప్ లాంఛనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, గీతం విద్యార్థులు వివిధ రంగాలలో అత్యుత్తమ ప్రతిభ కనబరుస్తూ, జాతీయ మరియు అంతర్జాతీయ ఎన్‌సీసీ క్యాంపుల్లో పాల్గొని గీతం విశ్వవిద్యాలయానికి, సంగారెడ్డి ఎన్‌సీసీ బెటాలియన్‌కి గౌరవం తీసుకొస్తున్నారని పేర్కొన్నారు. ఇకపై మరింత ఉత్సాహంతో ముందుకు సాగి, విశ్వవిద్యాలయానికి వన్నె తీసుకురావాలని విద్యార్థులను ప్రోత్సహించారు. ఈ కార్యక్రమంలో గీతం రెసిడెంట్ డైరెక్టర్ డీ.వి.వి.ఎస్.ఆర్. వర్మ, స్పోర్ట్స్ డిప్యూటీ డైరెక్టర్ డాక్టర్ నారాయణరావు, కేర్‌టేకింగ్ ఆఫీసర్ అజయ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## దండారి (గుస్సాడి) ఉత్సవాల్లో పాల్గొన్న... బలరాం జాదవ్



బోథ్ నియోజకవర్గ ప్రతినిధి-తెలంగాణ పత్రిక-అక్టోబర్ 16 :-

ఆదిలాబాద్ జిల్లా బోథ్ నియోజకవర్గం నేరడిగొండ మండలం లోని మంగల్ మోటా గ్రామంలో దీపావళి పండుగ సందర్భంగా వారం రోజుల పాటు సంప్రదాయ బద్ధంగా దండారి (గుస్సాడి) ఉత్సవాలు నిర్వహిస్తారు. ఈ ఉత్సవానికి గ్రామా ప్రజల ఆహ్వానం మేరకు తెలంగాణ రాష్ట్ర ఆధ్యాపకసంఘం ప్రధానకార్యదర్శి బలరాం జాదవ్ పాల్గొన్నారు. బలరాం జాదవ్ మాట్లాడుతు గ్రామస్తులు నిర్వహించే ఈ ఉత్సవాలు భారతదేశంలో పేరుప్రఖ్యాతులు గడించాయని అంతే కాకుండా అదివాసి బిడ్డలకు ప్రత్యేక గుర్తింపును తెచ్చి పెడుతున్నాయని అన్నారు. మన దేశ సంస్కృతి సాంప్రదాయాలను మనం కాపాడుకోవడం వల్ల ఐక్యత పెరుగుతుందని, ప్రజలు ఆనందదాయకంగా ఉంటారని, మన దేశంలో ఉన్నటువంటి సంస్కృతి సంప్రదాయాలు ప్రపంచంలో ఎక్కడా లేవని వాటిని మనం కాపాడు కోవాలంటే ఇలాంటి ఆచారాలు పాటించాలని అన్నారు.

## ప్రభుత్వ ఆసుపత్రిలో పండ్లు పంపిణీ



పెద్దపల్లి, నియోజకవర్గం అక్టోబర్ 16 (తెలంగాణ పత్రిక)

బొంకూరి సంతోష్ ప్రథమ వర్ధంతి సందర్భంగా పెద్దపల్లి జిల్లా ప్రభుత్వ ఆసుపత్రిలో రోగులకు దళిత లేబర్ వెల్ఫేర్ అసోసియేషన్ వ్యవస్థాపక అధ్యక్షులు బొంకూరి కైలాసం, నిఖిత్ ఆద్వర్యంలో గురువారం పండ్లు, బ్రెడ్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా కైలాసం మాట్లాడుతూ,తన కొడుకు ప్రథమ వర్ధంతి సందర్భంగా పండ్లు, బ్రెడ్లు పంపిణీ చేయడం ద్వారా చేసిన సేవతో తన కుమారుడి ఆత్మకి శాంతి కలగాలని కోరుకున్నారు. ఈ కార్యక్రమంలో పలువురు కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

## బాధిత కుటుంబాన్ని పరామర్శించిన రాజ్ గోండ్ సేవా సమితి జిల్లా అధ్యక్షులు న్యాయవాది పంద్రం శంకర్

బోథ్ నియోజకవర్గ ప్రతినిధి-తెలంగాణ పత్రిక-అక్టోబర్ 16 :-



ఆదిలాబాద్ జిల్లా బోథ్ మండలానికి చెందిన జుమ్మేరాత్ పోశెట్టి ఈ నెల అక్టోబర్ 13 రోజునా మహెూర్ లో డ్రైవింగ్ చేస్తుండగా ఆకస్మత్తుగా గుండెపోటుతో మరణించిన వారి కుటుంబ సభ్యులను పరామర్శించి బాధిత కుటుంబ సభ్యులకు 5000 రూపాయల ఆర్థిక సహాయాన్ని న్యాయవాది పంద్రం శంకర్ అందించడం జరిగింది ఈసందర్భంగా వారు మాట్లాడుతూ బాధిత కుటుంబ సభ్యులకు కష్ట కాలంలో అన్నివిధాలుగా సహాయ సహకారాలు ఎల్లప్పుడూ వుంటాయిని తెలిపారు వారి వెంట రాజ్ గోండ్ సేవా సమితి జిల్లా ఉపాధ్యక్షులు రామేల్లి భోజన్న డివిజన్ అధ్యక్షులు దుర్వ విశ్వేశ్వర్ రావ్ న్యాయవాది ఆడెపు హరీష్ మాజీ ఎంపిపి అప్క కిషన్ రాజ్ గోండ్ బోథ్ అధ్యక్షులు తోడషం గోపాల్ కుర్మే రాజన్న డోంగారి రమేష్ కార్ డ్రైవర్స్ అసోసియేషన్ సభ్యులు తబ్బు దేవేందర్ చందు మచేందర్ తదితరులు పాల్గొన్నారు

## తహసిల్దార్ కార్యాలయం ఆకస్మిక తనిఖీ



జగిత్యాల రూరల్ (తెలంగాణ పత్రిక) అక్టోబర్ 16

జగిత్యాల జిల్లా గొల్లపెల్లి మండలం తహసిల్దార్ కార్యాలయం ను ఆకస్మిక తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్ సత్యప్రసాద్.నూతనంగా ప్రవేశపెట్టిన భూ భారతి రెవెన్యూ సదస్సులో వచ్చిన భూ సమస్యలపై ప్రతి దరఖాస్తును క్షుణ్ణంగా పరిశీలించి పూర్తి చేయాలని అధికారులకు సూచించారు.మీసేవ సర్టిఫికెట్లను పెండింగ్ లేకుండా ఎప్పటికప్పుడు పూర్తి చేయాలని సర్టిఫికెట్ల ప్రజలకు అందించవలసిందిగా అధికారులకు ఆదేశించారు అనంతరం పలు రికార్డులను పరిశీలించారు.కలెక్టర్ వెంట జగిత్యాల రెవెన్యూడివిజనల్ అధికారి మధుసూదన్,గొల్లపెల్లి మండల తహసిల్దార్ ఎండి మాజీద్,రెవెన్యూ సిబ్బంది పాల్గొన్నారు.

## వ్యవసాయ క్షేత్రంలో గుర్తుతెలియని మృతదేహం లభ్యం

**- నేరడిగొండ ఎస్సై ఇమ్రాన్ ఖాన్**

**-ఈ నంబరుకు సంప్రదించగలరు 8712659947**

బోథ్ నియోజకవర్గ ప్రతినిధి-తెలంగాణ పత్రిక-అక్టోబర్ 16 :-



ఆదిలాబాద్ జిల్లా బోథ్ నియోజకవర్గం నేరడిగొండ మండలంలోని, బుద్ధికొండ గ్రామ సమీపంలోని నవీన్ రెడ్డి కి చెందిన వ్యవసాయ క్షేత్రం (పొలం) లో సుమారు 40 నుండి 45 సంవత్సరాల వయస్సు గల ఒక గుర్తుతెలియని వ్యక్తి విద్యుత్ షాక్‌తో మరణించారు. మృతుడు తెల్లటి చొక్కా, జీన్స్ ప్యాంటు ధరించి, కాళ్ళకు చెప్పులు వేసుకుని ఉన్నాడు. ఈ గుర్తుతెలియని వ్యక్తి వివరాలు తెలిసినవారు ఎవరైనా ఉంటే, దయచేసి నేరడిగొండ ఎస్.ఐ. ఆఫ్ పోలీస్‌కి ఈ 8712659947 నెంబర్‌కు కాల్ చేయగలరు.

## 42 కిలోల గంజాయి దహనం

**-గంజాయి డిస్పోజల్ కమిటీ ఆధ్వర్యంలో జరిగిన గంజాయి దహన కార్యక్రమం.**

బోథ్ నియోజకవర్గ ప్రతినిధి-తెలంగాణ పత్రిక-అక్టోబర్ 16 :-



అదిలాబాద్ జిల్లా నందు నమోదైన 18 కేసుల్లో పట్టుబడ్డ 41 కిలోల 918 గ్రాముల గంజాయి. దహనం చేసిన 21.057 కిలోల గంజాయి మొక్కలు, 20.861 కిలోల ఎండు గంజాయి. నిజామాబాద్ జిల్లా జక్రాన్ పల్లి వద్ద గల శ్రీ మెడికేర్ సర్వీసెస్ సెంటర్ వద్ద గంజాయి దహనం పాల్గొన్న కమిటీ సభ్యులు అదనపు ఎస్పీ బి సురేందర్ రావు, డిసిఆర్బి ఎస్ఐ హకీమ్, సిబ్బంది.

## ఐక్యత లోపం వల్లనే వెనుకబాటు

**-విశ్వకర్మ పట్టణ మాజీ అధ్యక్షులు దేవోజు సదానందం**

నర్సంపేట అక్టోబర్ తెలంగాణ పత్రిక



నర్సంపేట విశ్వకర్మ పట్టణ మాజీ అధ్యక్షులు దేవోజు సదానందం మాట్లాడుతూ. బిసి కులబాంధవులు గత 70 సంవత్సరాలుగా మన వెనుకబాటుకు కారణం మన ఐక్యత లోపం వల్లనే కారణంఅని మనం గుర్తు తెచ్చుకోవాల్సిన అవసరం ఉందని ఈరోజు బీసీ కుల బిడ్డలు ఒక్కతాటికి వచ్చి బీసీలకు 42 శాతం రాజకీయ ఉద్యోగ అన్ని భాగాల్లో అవకాశాల కోసం ప్రతి ఒక్కరం ముందు ఉండి పోరాటాలకు సిద్ధమై బీసీల ఐక్యతతోనే ఈ రిజర్వేషన్స్ సాధ్యమవుతుందని ప్రతి ఒక్కరం గ్రహించాలి కావున బీసీ కుల సంఘాల నుండి పార్టీలకు అతీతంగాఅధిక సంఖ్యలో పాల్గొని అక్టోబర్ 18న జరిగే బీసీ బంద్ కార్యక్రమంలో పాల్గొని విజయవంతం చేయాలని మీ బీసీ బిడ్డగా కోరుకుంటున్నాను. జై జై బీసీ బీసీల ఐక్యత వర్ధిల్లాలి. మాజీ విశ్వకర్మ పట్టణ అధ్యక్షులు దేవోజు సదానందం

## నేడు ముధోల్ కు ఎమ్మెల్యే రాక

ముధోల్:16అక్టోబర్(తెలంగాణ పత్రిక)



నియోజకవర్గ కేంద్రమైన ముధోల్ కు శుక్రవారం కల్యాణ లక్ష్మీ,షాది ముభారక్ చెక్కుల పంపిణీ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఎమ్మెల్యే రామారావు పటేల్ రానున్నట్లు మండల అధ్యక్షులు కోరి పోతన్న గురువారం ఒక ప్రకటనలో తెలియజేశారు. దీంతో క్యాంప్ కార్యాలయంలో మధ్యాహ్నం 12 గంటలకు చెక్కులను పంపిణీ చేయడం జరుగుతుందని పేర్కొన్నారు.కావున లబ్దిదారులు సకాలంలో హాజరై చెక్కులను తీసుకోవాలన్నారు.మండల నాయకులు, కార్యకర్తలు హాజరై కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు.

## జిల్లా అధ్యక్ష పదవిపై కార్యకర్తల అభిప్రాయ సేకరణ

**- పాల్గొన్న హుజూరాబాద్ నియోజకవర్గ,సైదాపూర్,చిగురుమామిడి కాంగ్రెస్ నాయకులు.**

**- నూతన ఒరవడికి శ్రీకారం చుట్టిన కాంగ్రెస్ పార్టీ.**

**- ఉత్సాహంగా జరిగిన కార్యక్రమం.**

హుజూరాబాద్ అక్టోబర్ 16 (తెలంగాణ పత్రిక)

సంఘటన్ శ్రీజన్ అభియాన్ కార్యక్రమం ద్వారా దేశంలో కాంగ్రెస్ పార్టీ నూతన ఒరవడిని తీసుకొచ్చిందని కర్ణాటక రాష్ట్ర హంగల్ శాసన సభ్యుడు మానే శ్రీనివాస్ అన్నారు.గురువారం రోజున హుజూరాబాద్ పట్టణంలో ఓ ప్రైవేట్ ఫంక్షన్ హాల్ లో స్థానిక కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇంచార్జీ వొడితల ప్రణవ్ ఆధ్వర్యంలో



జరిగిన కార్యక్రమంలో మానకొండూర్ శాసనసభ్యుడు కవ్వంపల్లి సత్యనారాయణ,టీపీసీసీ ఉపాధ్యక్షుడు చిట్ల సత్యనారాయణ,టీపీసీసి పరిశీలకులు మ్యాడం బాలకృష్ణ మీడియా సమావేశాన్ని నిర్వహించారు.అనంతరం వారు మాట్లాడుతూ గతాని కంటే బిన్నంగా ఈ సారి జిల్లా అధ్యక్షుల ఎంపికను వార్డు,గ్రామం,మండల, నియోజకవర్గ స్థాయి నాయకుల అభిప్రాయాలు తీసుకొని జిల్లా అధ్యక్షున్నీ ఎన్నుకోవడం జరుగుతుందని,దేశంలోనీ ఐదు రాష్ట్రాల్లో పూర్తి చేసుకొని దక్షిణ భారతదేశంలోనీ తెలంగాణకు ఈ కార్యక్రమాన్ని తీసుకువచ్చామని,జిల్లాల వారిగా పరిశీలకులు నాయకుల అభిప్రాయాలు తీసుకుంటున్నమని,ప్రజల మధ్య ఉండి ప్రజలతో మమేకమయ్యే నాయకులకు అవకాశం దక్కుతుందని,రాబోయే రోజుల్లో జిల్లా అధ్యక్షులకే కాదు మండల నాయకులను కూడా ఇదే విధంగా ఎన్నుకుంటామని తెలిపారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు.

## బీసీ రిజర్వేషన్ అమలుకు 18న బంద్ కు- బీసీ సంఘాల పిలుపు

**-బీసీల ఐక్యతతో బంద్ జయప్రదం చేయాలని పిలుపు**

తెలంగాణ పత్రిక, కుత్బుల్లాపూర్, అక్టోబర్ 16:

బీసీల హక్కుల సాధన కోసం రాష్ట్రవ్యాప్తంగా ఈ నెల 18న చేపట్టబోయే బంద్ ను విజయవంతం చేయాలని బీసీ సంఘాల నాయకులు పిలుపునిచ్చారు. జగద్గిరిగుట్టలోని కొండా లక్ష్మణ్ బాపూజీ విగ్రహం వద్ద బీసీ హక్కుల సాధన సమితి ఆధ్వర్యంలో బంద్‌కు మద్దతుగా సన్నాహక సమావేశం నిర్వహించారు.ఈ కార్యక్రమానికి బీసీ హక్కుల సాధన సమితి జిల్లా ఉపాధ్యక్షుడు ప్రవీణ్ అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా బీసీ నాయకులు మాట్లాడుతూ చట్టసభల్లో 42 శాతం రిజర్వేషన్లు వెంటనే అమలు చేయాలని, పార్లమెంటులో బీసీ బిల్లు ఆమోదం పొందేలా చర్యలు



తీసుకోవాలని బీసీ హక్కుల సాధన సమితి రాష్ట్ర నాయకులు ఉమా మహేష్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఇటీవల ఇచ్చిన జీవో నెంబర్ 9ను వెంటనే అమలు చేయాలని, గవర్నర్ ఆమోదం ఇచ్చి రాష్ట్రపతికి పంపించాలని కోరారు. లేకపోతే స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీలకు అన్యాయం జరుగుతుందని హెచ్చరించారు. బీసీల హక్కుల కోసం రాజకీయాలకతీతంగా ఒక్కటై 18న జరగనున్న బంద్‌ను జయప్రదం చేస్తే కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు తప్పకుండా స్పందించాల్సి వస్తుందని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా నాయకులు స్వామి, శ్రీనివాస్, బీసీ నాయకులు సాయికుమార్ పంతుల, నందగిరి సతీష్, పద్మశాలి సంఘం నాయకులు పల్లె దత్తాత్రేయ, మాయకోటి ప్రభాకర్, బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు ఎర్రం సంజీవ్, రాష్ట్ర నాయకురాలు రజిత పటేల్, సదానంద్, జానకిరామ్, వేణుగోపాల్, యాదవ సంఘం అధ్యక్షుడు గండి రాజు యాదవ్, శ్రీనివాస్ చారి, కృష్ణ, రజక సంఘం నాయకుడు నరసింహులు, దళిత సంఘం నాయకులు కొమ్ము వెంకటేష్, దొరవి బాబు, ఏఐటీయూసీ నాయకులు హరినాథ్ రావు, సుంకి రెడ్డి, జంబు తదితరులు పాల్గొన్నారు.

## జనహితమే లక్ష్యంగా కాంగ్రెస్ పాలన

**-ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ**

కరీంనగర్ తెలంగాణ పత్రిక అక్టోబర్ 16:

ప్రజాహితమే లక్ష్యంగా కాంగ్రెస్ ప్రభుత్వం పని చేస్తున్నదని మానకొండూర్ ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ అన్నారు. గురువారం ఎల్ఎండీ కాలనీలో ప్రజాభవన్ లో తిమ్మాపూర్ మండలానికి చెందిన 72 మందికి సీఎంఆర్ఎఫ్ కింద మంజూరైన 19 లక్షల 51వేల రూపాయల విలువ చేసే చెక్కులు ఆయన పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ మాట్లాడుతూ, రాష్ట్ర ప్రభుత్వం పేదల సంక్షేమాన్ని దృష్టిలో పెట్టుకొని అనేక పథకాలు ప్రవేశపెట్టిందన్నారు. గత పదేళ్ల బీఆర్ఎస్ పాలనలో పేదలకు అన్యాయం జరిగిందన్నారు. కొత్త రేషన్ కార్డులు, డబుల్ బెడ్ రూమ్ ఇళ్లు ఇవ్వకుండా ప్రజలను దగా చేశారని ఆయన విమర్శించారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చాక అనతికాలంలోనే కొత్త రేషన్ కార్డులు, ఇందిరమ్మ ఇళ్లు,ఉచిత విద్యుత్ అందిస్తున్నదని, ఉచిత బస్సు ప్రయాణం వల్ల సగటు మహిళలకు మేలు జరుగుతోందని,ప్రతిరోజూ పట్టణాలకు వెళ్లి షాపుల్లో పని చేసే మహిళలకు నెలకు కనీసం వెయ్యి



రూపాయల మేరకు బస్ చార్జీల ఖర్చు తప్పుతున్నాయన్నారు. రేషన్ దుకాణాల ద్వారా సన్నబియ్యం పంపిణీ చేయడం ప్రజల నుంచి సర్వత్రా హర్షం వ్యక్తమవుతున్నదని ఎమ్మెల్యే పేర్కొన్నారు. అలాగే ప్రజల ఆరోగ్యంపై ప్రభుత్వం ప్రత్యేక శ్రద్ధ తీసుకుంటున్నదని, అందులో భాగంగానే ప్రభుత్వ ఆస్పత్రులు, ఆరోగ్య కేంద్రాల్లో మందులను అందుబాటులో ఉంచడమే కాకుండా వాటిలో మౌలిక సదుపాయాలు కల్పిస్తోందన్నారు. ప్రైవేటు ఆస్పత్రులను వెళ్లకుండా ప్రభుత్వ ఆస్పత్రుల్లో చికిత్సలు చేయించుకోవాలన్నారు. ప్రైవేటు ఆస్పత్రుల్లో చికిత్సలు చేయించుకున్న నిరుపేదలకు ప్రభుత్వ పరంగా కొంత మేరకు ఆదుకోవాలనే ఉద్దేశంతో ముఖ్యమంత్రి సహాయ నిధి(సీఎంఆర్ఎఫ్) ద్వారా సాయం అందజేస్తున్నామన్నారు. నిమ్స్ ఆస్పత్రుల్లో లక్షల్లో ఖర్చయ్యే వైద్య చికిత్సల కోసం ఎల్వోసీ ఇప్పిస్తున్నామన్నారు. దీని వల్ల పేదలకు పెద్ద మొత్తంలో ఆర్థిక ప్రయోజనం చేకూరుతుందని ఆయన తెలిపారు. సీఎంఆర్ఎఫ్ కింద తిమ్మాపూర్ మండలానికి ఇప్పటి వరకు 20 విడుతలుగా 1364 మందికి 3,50,32,900 రూపాయలు మంజూరు కాగా, వాటిని చెక్కుల రూపంలో లబ్ధిదారులకు పంపిణీ చేశామన్నారు. ఈ కార్యక్రమంలో తిమ్మాపూర్ మండల కాంగ్రెస్ అధ్యక్షుడు బండారి రమేశ్, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు సుధగోని లక్ష్మినారాయణగౌడ్, మండల పార్టీ మాజీ అధ్యక్షుడు మోరపల్లి రమణారెడ్డి, పార్టీ నాయకులు గోపు మల్లారెడ్డి, తుమ్మనపల్లి శ్రీనివాసరావు, కుంట రాజేందర్ రెడ్డి, గంకిడి లక్ష్మారెడ్డి, పోలు రాము, రమేశ్, చింతల లక్ష్మారెడ్డి, గొట్టెముక్కుల సంపత్ రెడ్డి, కొత్త తిరుపతిరెడ్డి, చింతల తిరుపతిరెడ్డి, డాక్టర్ లక్ష్మణ్, నోముల అనిల్ గౌడ్, గోదారి తిరుపతి, జేజేల సంపత్, పోతుగంటి శ్రీనివాస్, మేడి అంజయ్య, బానుక సంపత్, రాయమల్లు తదితరులు పాల్గొన్నారు.

## బి.సి రిజర్వేషన్లపై జరుగు రాష్ట్ర బంద్ కు సిపిఐ సంపూర్ణ మద్దతు

**-బంద్ లో సిపిఐ శ్రేణులు పాల్గొనాలి.**

**-సిపిఐ జిల్లా కార్యదర్శి పంజాల శ్రీనివాస్ పిలుపు.**

కరీంనగర్ తెలంగాణ పత్రిక అక్టోబర్ 16:

42 శాతం బి.సి.లకు రిజర్వేషన్లు కల్పించాలని ఒకవైపు కాంగ్రెస్ ప్రభుత్వం నిర్ణయం తీసుకంటే, కొంత మంది రిజర్వేషన్లకు వ్యతిరేకంగా హై కోర్టుకు వెళ్లడంతో కోర్టు స్టే ఇవ్వడంపై రాష్ట్ర వ్యాప్తంగా బి.సి.సంఘాలు ఆందోళన చేయడానికి సిద్ధమైనవని,బి.సి.సంఘాల జేఏసీ ఆధ్వర్యంలో ఈ నెల 18వ తేదీన రాష్ట్ర బంద్ కు పిలుపునిచ్చాయని, బంద్ కు సిపిఐ సంపూర్ణ మద్దతు తెలపడంతో పాటు సిపిఐ నాయకులు,కార్యకర్తలతో పాటు ప్రజాసంఘాల నాయకులు బంద్ లో పాల్గొనాలని సిపిఐ జిల్లా కార్యదర్శి పంజాల శ్రీనివాస్ ఒక ప్రకటనలో శ్రేణులకు పిలుపునిచ్చారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో, విద్యా,ఉద్యోగ,ఉపాధి కల్పించే రంగాల్లో బి.సి లకు 42శాతం రిజర్వేషన్లు ఇవ్వాలని రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం నిర్ణయం తీసుకుందని,దానికనుగుణంగా జీ.వో 9



తీసుకవచ్చిందని దానిపై కొంతమంది కోర్టుకు వెళ్లడంతో హై కోర్టు స్టే ఇవ్వడం మూలంగా స్థానిక సంస్థల ఎన్నికలు వాయిదా పడ్డాయని,బి.సి రిజర్వేషన్లపై కేంద్రంలో అధికారంలో ఉన్న బిజెపి,రాష్ట్రంలో ప్రతిపక్షంలో ఉన్న బి. ఆర్.ఎస్ పార్టీలు స్పష్టమైన వైఖరి తెలపకపోవడం దుర్మార్గమని శ్రీనివాస్ అన్నారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అసెంబ్లీలో చేసిన చట్టాన్ని గవర్నర్ ఆమోదించకుండా కాలయాపన చేయడం, ఆ చట్టాన్ని 9వ షెడ్యూల్లో చేర్చి ఆమోదించవలసిన కేంద్ర ప్రభుత్వం అనుసరిస్తున్న నిర్లక్ష్య వైఖరి కారణంగానే రాష్ట్రంలో బీసీలకు రిజర్వేషన్లు దక్కకుండా పోతున్నాయన్నారు. ఇప్పటికైనా బీసీ రిజర్వేషన్లు సాధించడానికి అన్ని రాజకీయ పార్టీలను బీసీ సంఘాలను కలుపుకొని ఐక్య కార్యాచరణ ద్వారా బలమైన ఉద్యమాన్ని నిర్మించి మోడీ ప్రభుత్వానికి బి.సి లు తగిన గుణపాఠం చెప్పాలన్నారు. రాష్ట్రంలోని అన్ని రాజకీయ పార్టీలు బి.సి రిజర్వేషన్లపై రాజకీయాలకు అతీతంగా ఎక్కడికక్కడ ఉద్యమాలు నిర్వహించి రిజర్వేషన్లను సాధించుకోవాలని,ఈనెల 18న జరిగే రాష్ట్రవ్యాప్త బంద్ లో సిపిఐ నాయకులు,కార్యకర్తలతో పాటు ప్రజాసంఘాల నాయకులు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని శ్రీనివాస్ పిలుపునిచ్చారు.

# పత్తి,సోయా,మొక్క జొన్న పంట కొనుగోలు కేంద్రాలను వెంటనే ప్రారంభించాలి

**-రైతులకు మధ్యన భోజనం మరియు మంచినీళ్ళ వసతి కల్పించాలి**

**-బోథ్ ఎమ్మెల్యే అనిల్ జాదవ్**

బోథ్ నియోజకవర్గ ప్రతినిధి-తెలంగాణ పత్రిక-

అక్టోబర్ 16:-

అదిలాబాద్ జిల్లా కేంద్రంలోనీ కలెక్టర్ కాన్ఫరెన్స్ హాల్ లో జరిగిన జిల్లా వ్యవసాయ శాఖ మరియు ఉన్నత అధికారుల సమావేశంలో బోథ్ ఎమ్మెల్యే అనిల్ జాదవ్ మాట్లాడుతూ కిషన్ కపాస్ యాప్ ద్వారా రైతులకు చాలా ఇంబంది అవుతుంది మా బోథ్ నియోజకవర్గంలో చాలా గ్రామాలకు సేల్ ఫోన్ సిగ్నలు కూడా రావు అలాంటి గ్రామాలకు ప్రత్యేక అధికారులు నియమించాలి కిషన్ కపాస్ యాప్ లో స్లాట్ బుకింగ్ చేయాలి అని అనుకుంటున్నారో



గిరిజన మారుమూల గ్రామాల గిరిజన ప్రజలకు సాధ్యం కాదు. అందుకు స్థానిక రైతు వేదికల్లో సహాయకులకు నియమించి వారి ద్వారా రైతులకు స్లాట్ బుకింగ్ చేసేవిధంగా అధికారులు చొరవ తీసుకోవాలని అదేవిదంగా ఏ జిల్లా వారు అదే జిల్లాలో అమ్మే విధంగా కాకుండా రాష్ట్రంలో



ఎక్కడైనా రైతు తన పంటను అమ్ముకొనేవిదంగా సడలింపు ఇవ్వాలి అదే విధంగా మొదటి విడత సరుకు అమ్మే రైతులకు తేమ శాతం సడలింపు ఇవ్వాలి అని అన్నారు. అన్ని మార్కెడ్ మరియు జిన్నింగ్ మిల్లులలో సీసీ కెమెరాలు ఏర్పాటు చేయాలి అని అన్నారు, పంటలు అమ్మిన రైతులకు మూడు రోజుల లోపు డబ్బులు వారి ఖాతాలో పడేలా చర్యలు తీసుకోవాలని అని అన్నారు.

# గత 7 సంవత్సరాలుగా కాంగ్రెస్ పార్టీ నుంచి కృషి చేస్తున్నా

**-యారా అజయ్ రెడ్డి**

ఉమ్మడి వరంగల్ జిల్లా అక్టోబర్ తెలంగాణ పత్రిక

2018లో ఎన్ ఎస్ యు ఎల్ కార్యకర్తగా బల్మూరు వెంకట్ ఆధ్వర్యంలో చేరడం జరిగింది..హన్మకొండ వాగ్దేవి డిగ్రీ కళాశాలలో ఎన్ఎస్ యు ఎల్ యూత్ ఇన్చార్జ్ గా పని చేయడం జరిగింది. కాకతీయ యునివర్సిటీలో విద్యార్థుల కోసం ధర్నాలు చేసి అధికారులను నిలదీయడం జరిగింది.విద్యార్థుల ఫీజు రియంబర్స్ మెంట్స్, స్కాలర్షిప్స్ కోసం ప్రభుత్వాన్ని ప్రశ్నించడం జరిగింది.విద్యార్థుల కోసం దర్నాలు చేస్తుండగా కొన్ని అక్రమ అరెస్టులకు సైతం లొంగిపోకుండా కృషి చేయడం జరిగింది.

వెంకట్ బల్మూరు ఆధ్వర్యంలో, వారి సూచనల మేరకు హైదరాబాద్ లో పలు ధర్నాల్లో పాల్గొనడం జరిగింది. కరోనా సమయంలో, విద్యార్థులకు అవసరం అయిన ఆన్లైన్ క్లాస్ లు నిర్వహించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేయడం జరిగింది. ఉమ్మడి వరంగల్ జిల్లాలోని పలు కళాశాలల్లో ఎన్ఎస్ యు ఎల్ సభ్యత్వాలు కూడా చేయడం జరిగింది. పలు ప్రభుత్వ పాఠశాలల్లో ఇన్స్పెక్షన్ నిర్వహించి, విధ్యార్థులకు సరిపడా స్టాఫ్ ఉండాలని మాట్లాడడం జరిగింది. 2018 ఎలక్షన్స్ లో కాంగ్రెస్ పార్టీ ఓడిపోయినా, కొందరు నాయకులు పార్టీని వీడమని సూచించినా, పార్టీని వీడకుండా, ఎన్ ఎస్ యు ఎల్ తరపున కృషి చేస్తూ రావడం జరిగింది.యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు గా.2020. డిసెంబర్ 5 న భూపాలపల్లి నియోజకవర్గ యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడిగా 1474 ఓట్ల మెజారిటీ తో గెలవడం జరిగింది. నియోజకవర్గ అభివృద్ధి కోసం, విద్యార్థుల కోసం, రైతుల కోసం పలు దర్నాలు, రాస్తారోకోలు చేయడం జరిగింది.కరోనా సమయంలో పాఠశాలలను ఐసోలేషన్ సెంటర్లుగా మార్చాలని ప్రభుత్వాన్ని డిమాన్డ్ చేయడం జరిగింది.జర్నలిస్టు



లను కరోనా వారియర్స్ గా ప్రకటించాలని ప్రభుత్వానికి సూచన ఇవ్వడం జరిగింది. ఏ రైతు నష్టపోకుండా ఉండాలని, వడ్ల కొనుగోళ్లు తొందరగా జరగాలని కొనుగోళ్ల కేంద్రాల వద్ద ధర్నాలు చేయడం జరిగింది. పెట్రోలు, డీజిల్, గ్యాస్ ధరలను తగ్గించాలని బందులు నిర్వహించి ధర్నాలు చేయడం జరిగింది.కరోనా సమయంలో ఇంటర్ విద్యార్థులను పాస్ చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేయడం జరిగింది..ఎమ్మెల్సీ ఎలక్షన్స్ (2021) లో పార్టీ తరపున కృషి చేయడం జరిగింది. యువజన కాంగ్రెస్ రాష్ట్ర అధ్యక్షుడు శివసేనా రెడ్డి నాయకత్వంలో పలు కార్యక్రమాల్లో పాల్గొనడం జరిగింది. భూపాలపల్లి నియోజకవర్గంలో పలు అభివృద్ధి పనుల కోసం అప్పటి ఎమ్మెల్యే కి వినతి పత్రాలు ఇవ్వడం జరిగింది. సామాజిక సేవలో భాగంగా బ్లడ్ డోనేషన్ కార్యక్రమాల్లో పాల్గొని సహాయం చేయడం జరిగింది.అప్పటి అధికార పార్టీ నాయకులు సందర్శన కోసం వస్తే నిలదీస్తారని నన్ను ముందస్తు అరెస్టులు చేయడం జరిగింది. రేవంత్ రెడ్డి పాదయాత్రలో భాగంగా, భూపాలపల్లి నియోజక వర్గంలో పాల్గొనడం జరిగింది.అప్పటి పీసీసీ అధ్యక్షులు రేవంత్ రెడ్డి ఆధ్వర్యంలో -పలు కార్యక్రమాల్లో పాల్గొనడం జరిగింది.. రైతుల భూముల పట్టాల కోసం మొగుళ్ళపల్లి మండలి కేంద్రంలోని అధికారులను ప్రశ్నించి వారికి అన్ని పనులు త్వరగా జరిగే విధంగా చేయడం జరిగింది. కల్తీ విత్తనాల విషయంలో రైతులకు నాణ్యమైన విత్తనాలు ఇవ్వాలని పలు కల్తీ విత్తనాల కంపెనీలను రద్దు చేయాలని ప్రభుత్వాన్ని ప్రశ్నించడం జరిగింది. రైతులకు వ్యవసాయ బావుల వద్ద కరెంటు సమస్యలు పరిష్కరించాలని అధికారులను ప్రశ్నించడం జరిగింది. మొగుళ్లపల్లి కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షుడితో కలిసి ఎన్నో కార్యక్రమాల్లో పాల్గొని పని చేయడం జరిగింది. మండలంలోని BC, SC బిసి ఎస్సి హాస్టళ్లను సందర్శించి విద్యార్థులకు తగిన సౌకర్యాలు అందాలని అధికారులకు సూచించడం జరిగింది. 2023 ఎలక్షన్స్ లో భ్యూపాలపల్లిలో గండ్ర సత్య నారాయణ రావు గెలవడానికై కృషి చేయడం జరిగింది. మరియు ఎంపీ ఎలక్షన్స్ లో కడియం కావ్య గెలుపుకై కృషి చేయడం జరిగింది. రాష్ట్రంలో ప్రజా ప్రభుత్వం అధికారం లోకి వచ్చాక అన్ని సంక్షేమ పథకాలు పేద ప్రజలకు అందేలా కృషి చేయడం జరుగుతుంది.మధ్య తరగతి కుటుంబం నుంచి మరియు ఎటువంటి రాజకీయ బ్యాక్ గ్రౌండ్ లేని కుటుంబం నుంచి వచ్చి, రాహుల్ గాంధీ ఆలోచనలు పేద ప్రజలకు ఉపయోగపడతాయి అని భావించి, నేషనల్ కాంగ్రెస్ పార్టీని ఎన్నుకుని ఎన్ ఎస్ యు ఎల్ తో చేరడం జరిగింది. ప్రజా సంక్షేమమే లక్ష్యంగా భావించి ఎందరో కాంగ్రెస్ పార్టీ నాయకులతో కలిసి పైన పేర్కొన్న అన్ని కార్యక్రమాల్లో పాల్గొనడం జరిగింది. పార్టీ అధికారంలో ఉన్నా, లేకున్నా నిత్యం ప్రజా సంక్షేమం కోసం ఒకే పార్టీ లో ఉంటూ నమ్ముకున్న సిద్ధాంతాల కోసం కొట్లాడడం జరుగుతుంది.

# “ స్థానిక సంస్థ ఎన్నికల్లో బిజెపి సత్తా చాటాలి’

**-జిల్లా అధ్యక్షుడు నీలం చిన్న రాజులు.**

సదాశివనగర్, అక్టోబర్16(తెలంగాణ పత్రిక):

త్వరలో జరగబోయే స్థానిక సంస్థలు ఎన్నికల్లో తమ పార్టీ సత్తా చాటుతుందని బిజెపి జిల్లా అధ్యక్షుడు నీలం చిన్న రాజులు ధీమా వ్యక్తం చేశారు.సదాశివనగర్ మండల కేంద్రంలో పార్టీ మండల స్థాయి స్థానిక సంస్థల ఎన్నికల సన్నాహక సమావేశం పార్టీ మండల అధ్యక్షుడు కుంట రాంరెడ్డి ఆధ్వర్యంలో గురువారం నిర్వహించారు.ఈ సమావేశానికి హాజరైన నీలం చిన్న రాజులు మాట్లాడుతూ స్థానిక సంస్థల ఎన్నికలలో పార్టీ



తరపున పోటీ చేసే అభ్యర్థులను గెలిపించుకుంటామని ఆయన పేర్కొన్నారు.మండలంలో ఎంపీపీ,జడ్పిటిసి పదవులను కైవసం చేసుకుంటామని ఆయన ధీమా వ్యక్తం చేశారు.ప్రభుత్వం ఎప్పుడు ఎన్నికలు పెట్టినా ప్రతి కార్యకర్త సిద్ధంగా ఉండాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి గరిడే రవీందర్ రావు,జిల్లా కౌన్సిల్ మెంబర్ పోలబోయిన సాయిలు,కిసాన్ మోర్చా అధ్యక్షులు భాస్కర్ రెడ్డి,సీనియర్ నాయకులు కొప్పుల గంగారెడ్డి,ఎస్టీ మోర్చా అధ్యక్షులు చందర్ నాయక్,మండల ప్రధాన కార్యదర్శులు అమృత భూంరావు,తిరుమల చక్రధర్ గౌడ్,రమేష్ రెడ్డి,జిల్లా నాయకులు,మండల నాయకులు,బూత్ అధ్యక్షులు,శక్తికేంద్రం ఇంచార్జిలు,నాయకులు,కార్యకర్తలు పాల్గొన్నారు.

# 18న బిసి రాష్ట్ర బంద్ కు బీ.డీ.ఎస్.ఎఫ్ విద్యార్థి సంఘం సంపూర్ణ మద్దతు

**-బీ.డీ.ఎస్.ఎఫ్.నిజామాబాద్ జిల్లా అధ్యక్షులు సంజయ్ తల్లారే.**

అక్టోబర్16(తెలంగాణ పత్రిక):

నిజామాబాద్ జిల్లా బహుజన డెమోక్రటిక్ స్టూడెంట్ ఫెడరేషన్ ( బీ.డీ.ఎస్.ఎఫ్ ) ఆధ్వర్యంలో జిల్లా కార్యాలయంలో గురువారం రోజున విలేకరుల సమావేశం నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షులు సంజయ్ తల్లారే మాట్లాడుతూ ఏదైతే ఈనెల 18న బీసీ బంద్ ఉందో దానికి బహుజన డెమోక్రటిక్ స్టూడెంట్ ఫెడరేషన్ జిల్లా కమిటీ తరఫున సంపూర్ణ మద్దతు తెలియజేస్తూ బందులో పాల్గొనడం జరుగుతుందని తెలిపారు. ఈ సందర్భంగా కేంద్ర రాష్ట్ర ప్రభుత్వలు ఏదైతే బీసీలకు రావాల్సిన వాట ఉందో అది ఇవ్వకుండా అన్యాయం చేస్తుందని అని అన్నారు.42% బిసి రిజర్వేషన్లను రాజ్యాంగంలోని 9 వ షెడ్యూల్ చేర్చాలని కేంద్రంలోని బిజెపి ప్రభుత్వాన్ని



డిమాండ్ చేస్తూ 18 బిసి రాష్ట్ర బంద్ కు మద్దతుగా బహుజన డెమోక్రటిక్ స్టూడెంట్ ఫెడరేషన్ ( బీ.డీ.ఎస్.ఎఫ్ ) గురువారం రోజున నిజామాబాద్ జిల్లా కేంద్రం గల సుభాష్ నగర్ జిల్లా కార్యాలయం లో ప్రెస్ మీట్ లో ఆయన మాట్లాడుతూ స్థానిక సంస్థల్లో 42% బిసి రిజర్వేషన్ అమలు చేయడానికి రాజ్యాంగంలోని 9వ షెడ్యూల్ చేర్చే విధంగా తెలంగాణ రాష్ట్రంలోని బిసి కులాల ప్రజలు బిజెపి కేంద్ర ప్రభుత్వంపై ఒత్తిడి పెంచేందుకు 18 బిసి రాష్ట్ర బంద్ లో పెద్ద ఎత్తున పాల్గొని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. 42% బిసి రిజర్వేషన్లను రాజ్యాంగంలోని9 వ షెడ్యూల్ చేర్చే భాధ్యత కేంద్రంలోని బిజెపి ప్రభుత్వానిదేనని సంజయ్ తెలిపారు.తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం స్థానిక సంస్థల్లో 42% బిసి రిజర్వేషన్లను ప్రకటించినప్పుడు అసెంబ్లీలో మద్దతు ప్రకటించిన బిజెపి, బీఆర్ఎస్ పార్టీ లు ఇప్పుడు 9వ జీవో పై హైకోర్టు స్టే ఇవ్వడంతో మాట మార్చి మొత్తం నెపం తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వంపై నెట్టి రాజకీయ లబ్ధి పొందేందుకు బిజెపి,బీఆర్ఎస్ పార్టీలు ప్రయత్నించడం భావ్యం కాదన్నారు. 18 బిసి రాష్ట్ర బంద్ కు ఎస్సీ ఎస్టీ మత మైనారిటీలు సంపూర్ణ మద్దతు ఇవ్వాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా నాయకులు ఉదయ్, రాకేష్, నరేందర్, మంగేష్ తదితరులు పాల్గొన్నారు.

# గీసుగొండ ప్రజలకు పోలీసు వారి విజ్ఞప్తి,



పరకాల నియోజకవర్గం అక్టోబర్ 16 తెలంగాణపత్రిక

భూ సమస్యలు ఆర్థిక లావాదేవీల సమస్యలు పోలీస్ స్టేషన్లో పరిష్కరించబడవు, అటువంటి సివిల్ తగాదాలను ప్రజలు సంబంధిత న్యాయస్థానాలలో పరిష్కరించుకోవాలి.పోలీసు వారు శాంతి భద్రతలు కాపాడడం కోసం 24 గంటలు శ్రమిస్తున్నారు, ఎవరైనా ప్రజాశాంతికి భంగం కలిగించిన, నేరానికి పాల్పడిన, నేరాన్ని ప్రేరేపించిన, ఇతరులను కించపరిచినట్టు లేదా రెచ్చగొట్టినట్టు సామాజిక మాధ్యమాలలో పోస్టులు పెట్టిన లేదా ఇతర ఏ విధమైన నేరానికి పాల్పడిన అటువంటి వారిని గుర్తించి వారిపై చట్టపరమైన కఠిన చర్యలు తీసుకోబడతాయి.ప్రజా రక్షణ కొరకై నేర నియంత్రిణ నేర పరిశోధనకు ఉపయోగపడే సిసి కెమెరాలను నివాసాలకు కాలనీలలో ఏర్పాటు చేసుకోవలసినదిగా ప్రజలను కోరుచున్నాం.ప్రజలు మత్తు మాదక ద్రవ్యాల బారిన పడకండి మత్తు పదార్థాలు రవాణా చేసిన, కలిగి ఉన్న, సేవించిన చట్టరీత్యా నేరం, అలాంటి సమాచారం తెలిస్తే వెంటనే పోలీసు వారికి సమాచారం అందించండి. అటువంటి వాటిపై పోలీసు శాఖ కఠినమైన చర్యలు తీసుకుంటుంది.ప్రజలు అత్యవసర సమయంలో డయల్ 100 సదుపాయాన్ని వినియోగించుకొని సత్వర సహాయాన్ని పొందవచ్చు.ప్రజలు నిర్భయంగా పోలీస్ స్టేషన్ కు వచ్చి వారి యొక్క ఫిర్యాదులను పోలీసు వారికి తెలియజేయవచ్చు. సీఐ విశ్వేశ్వర్ గీసుకొండ

# పార్టీలకతీతంగా సంక్షేమ పథకాల అమలు: ఎమ్మెల్యే నాగరాజు



తెలంగాణ పత్రిక హనుమకొండ జిల్లా స్టాఫ్ రిపోర్టర్ అక్టోబర్ 16:

సుబేదారిలోని క్యాంప్ ఆఫీసులో గ్రేటర్ వరంగల్ 2వ, 43, 56వ డివిజన్ల పరిధిలోని 32 మంది కల్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ లబ్ధిదారులకు ఎమ్మెల్యే నాగరాజు చెక్కులను పంపిణీ చేశారు. పార్టీలకతీతంగా సంక్షేమ పథకాలను అమలు చేస్తున్నామని, రాష్ట్రంలోని పేద వర్గాలకు కాంగ్రెస్ ప్రభుత్వం అండగా ఉంటుందన్నారు. కార్యక్రమంలో అధికారులు, ప్రజా ప్రతినిధులు ఉన్నారు.

# చిన్నారులను ఆశీర్వదించిన బిజెపి జిల్లా అధ్యక్షులు గంట రవికుమార్ జిల్లా ప్రధాన కార్యదర్శి డాక్టర్ గోగుల రాణా ప్రతాప్ రెడ్డి



నర్సంపేట అక్టోబర్ తెలంగాణ పత్రిక

నర్సంపేట నియోజకవర్గ బిజెపి నాయకులు ఆబోతు అరుణ-రాజు యాదవ్ దంపతుల పుత్రికలు చి,, సింధుశ్రీ, నేహశ్రీ ల నూతన వస్త్ర ఫలపుష్పాలంకరణ మహోత్సవ కార్యక్రమానికి ఖానాపూరం లో హాజరై చిన్నారులను ఆశీర్వదించిన లిబిజెపి వరంగల్ జిల్లా అధ్యక్షులు గంట రవికుమార్. జిల్లా ప్రధాన కార్యదర్శి డాక్టర్ గోగుల రాణా ప్రతాప్ రెడ్డి,వారితో పాటు బిజెపి రాష్ట్ర నాయకులు కంభంపాటి పుల్లారావు, జిల్లా ఉపాధ్యక్షులు రేసు శ్రీనివాస్ రాష్ట్ర నాయకులు ఓబీసీ మచ్చ జిల్లా నాయకులు సీనియర్ నాయకులు కూనమల్ల పృథ్వీరాజ్,వనపర్తి మల్లయ్య, పార్లమెంట్ కో కన్వీనర్ కట్ల రామచందర్ రెడ్డి జిల్లా నాయకులు, మండల అధ్యక్షులు, మండల నాయకులు తదితరులు పాల్గొన్నారు.

తెలంగాణ పత్రిక



## బెస్ట్ స్కూల్ కరస్పాండెంట్ అవార్డు అందుకున్న బోధన్ కు చెందిన లయోల పాఠశాల సురేష్.




తెలంగాణ దినపత్రిక : అక్టోబర్ 16.

రాష్ట్ర రాజధాని హైదరాబాద్ నగరంలో లీడ్ ఇండియా ఫౌండేషన్ ఆధ్వర్యంలో డా.కలాం బెస్ట్ టీచర్ అవార్డుల ప్రధాన మహోత్సవ కార్యక్రమం నిర్వహించారు. బోధన్ పట్టణానికి చెందిన లయోల పాఠశాల కరస్పాండెంట్, సురేష్. సెంట్రల్ డిఫెన్స్ మినిస్టర్ అడ్వైసర్ సతీష్ రెడ్డి చేతుల మీదుగా "బెస్ట్ స్కూల్ కరస్పాండెంట్ అవార్డును" అందుకున్నారు. ఈ సందర్భంగా అవార్డు అందుకోవడం పట్ల సురేష్ ఆనందాన్ని వ్యక్తం చేస్తూ కృతజ్ఞతలు అభినందనలు తెలిపారు.

## ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణానికి భూమి పూజ



వాంకిడి, అక్టోబర్ 16 (తెలంగాణ పత్రిక):-

వాంకిడి మండలంలోని సోనపూర్ గ్రామ పంచాయతీ పరిధిలోని కొలం గూడ లో ఎస్టీ కోటలో మంజూరైన ఇండ్ల నిర్మాణానికి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు గుర్నులె నారాయణ భూమి పూజ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం పేదల సంక్షేమానికి కట్టుబడి ఉందని, అందులో భాగంగా ఇళ్ళు మంజూరు చేశారన్నారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీకి మెజారిటీ ఇవ్వాలని ప్రజలకు పిలుపునిచ్చారు. కార్యక్రమంలో ఆసిఫాబాద్ నియోజకవర్గ మాజీ అధ్యక్షుడు దుర్గం జీవన్, వాంకిడి మాజీ ఉపసర్పంచ్ సెల్వట్కార్ పెంటు, సమేల గ్రామ అధ్యక్షులు రేపాక నాగభూషణం, వడ్గురె సంతోష్, జిల్లా సంక్షేమ సంఘం అధ్యక్షులు ఆత్రం జలపత్ రావు, ఏఈ నాగరాజు, కాంట్రాక్టర్ ఇస్మాయిల్, పంచాయతీ కార్యదర్శి, లబ్ధిదారులు, గ్రామ పెద్దలు పాల్గొన్నారు.

## గుంతలతో ప్రమాదాలు- చోద్యం చూస్తున్న అధికారులు

తెలంగాణ పత్రిక మధిర (16.10.2025)

మధిర అభివృద్ధి అంటే గుంతలతో దర్శనమిచ్చే రోడ్లేనా ఎంతోకాలంగా మధిరలో రోడ్లన్నీ పలు ప్రాంతాల్లో గుంతల పడి ప్రమాదాలు జరుగుతున్న అధికారులు పట్టించుకోని వైనం మధిర మున్సిపాలిటీ పరిధిలోని అనేక ప్రాంతాల్లో ఆర్ బి ఆర్ అండ్ బిమున్సిపాలిటీకి సంబంధించిన రోడ్లలో భారీ గుంతలు ఏర్పడి అనేక ప్రమాదాలలు జరుగుతున్నాయి. ఎన్నోసార్లు అధికారులకు తెలిసిన కూడా తూతూ మంత్రంగా మట్టి పోసి మరమ్మత్తులు చేపడుతున్నారే కానీ.. ప్రమాద నివారణకు గుంతలను పూడ్చి ప్రజలకు సౌకర్యంతమైన రవాణా సౌకర్యాన్ని కల్పించడంలో ప్రభుత్వ అధికారులు విఫలం అయ్యారు. మధిర- విజయవాడ రోడ్డు పాత కళామందిర్ ఎదురుగా భారీగా గుంత పడి గత కొన్ని రోజులుగా వాహనదారులు ప్రమాదాలకు గురవుతున్నారు. ప్రభుత్వ అధికారులకు తెలియజేసిన కూడా పట్టించుకోకుండా నిర్లక్ష్యం వహిస్తున్నారు. ప్రభుత్వ ఆర్ అండ్ బి అధికారుల నిర్లక్ష్యాన్ని వీడి గుంతల పూడ్చి వాహనదారులను ప్రమాదాల భారీ నుండి కాపాడవలసిందిగా వేడుకుంటున్నారు ప్రభుత్వ అధికారులారా నిర్లక్ష్యాన్ని వీడండి... ప్రజల ప్రాణాలను సంరక్షించండి...

## మధిర మార్కెట్ యార్డులో వెంటనే సిసిఐ కొనుగోలు కేంద్రం ఏర్పాటు చేయాలి.

తెలంగాణ పత్రిక మధిర (16.10.2025)

పత్తి సీజన్ ప్రారంభమైన ప్రభుత్వం పత్తి కొనుగోలు కేంద్రం ఏర్పాటు చేయలేదని రైతులు ఆవేదన.మధిర నుండి ఖమ్మం మార్కెట్ కి పత్తిని తీసుకొని వెళ్లాలంటే రైతుకు ఇబ్బందిగా మారిందని వాపోతున్న వైనం.ఇప్పటికే అకాల వర్షాలతో నష్టపోయిన పత్తి రైతులు.పండిన ఆ కాస్త పత్తి కొనుగోలునైన మధిర మార్కెట్ యార్డ్ లో ప్రభుత్వం ఆధ్వర్యంలో సిసిఐ ద్వారా కొనుగోలు చేయాలని మధిర ప్రాంత రైతులు ప్రభుత్వాన్ని కోరుతున్నారు.



## చదువుతోపాటు క్రీడలు ముఖ్యమే : పి . ప్రావీణ్య ,జిల్లా కలెక్టర్







**-రానున్న కామన్వెల్త్ ఒలంపిక్ క్రీడల్లో పథకాల సంఖ్య పెంపుకు ప్రతి ఒక్కరు కృషి చేయాలి : రఘునందన్ రావు మెదక్ ఎంపీ**

**-విద్యార్థులు క్రమశిక్షణతో క్రీడా పోటీల్లో పాల్గొనాలి : గూడెం మహిపాల్ రెడ్డి పటాన్చెరువు ఎమ్మెల్యే ఎమ్మెల్యే.**

**-పటాన్చెరువు లో అట్టహాసంగా ప్రారంభమైన 69వ ఎస్ జి ఎఫ్ క్రీడలు.**

అక్టోబర్16(తెలంగాణ పత్రిక):

విద్యార్థులకు చదువుతోపాటు క్రీడలు ముఖ్యమే అని జిల్లా కలెక్టర్ పి ప్రావీణ్య అన్నారు. గురువారం పటాన్చెరు మైత్రి క్రీడా మైదానంలో రాష్ట్రస్థాయి, 69వ ఎస్ జి ఎఫ్ క్రీడా పోటీలు ప్రారంభమయ్యాయి. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా జిల్లా కలెక్టర్ పి . ప్రావీణ్య ,మెదక్ ఎంపీ రఘునందన్ రావు, ఎమ్మెల్సీ అంజిరెడ్డి ,పటాన్చెరు ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి హాజరయ్యారు. రాష్ట్రస్థాయి ఎస్జీఎఫ్ క్రీడా పోటీల ప్రారంభం సందర్భంగా ముందుగా క్రీడా ప్రాంగణంలో క్రీడాజ్యోతిని క్రీడా పతాకాన్ని ముఖ్య అతిథులు ఆవిష్కరించారు. ఈ సందర్భంగా కలెక్టర్ ప్రావీణ్య మాట్లాడుతూ... క్రీడా పోటీల్లో పాల్గొనే క్రీడాకారులకు ఈ మూడు రోజులు అత్యంత కీలకమన్నారు .ఈ మూడు రోజులపాటు జరిగే క్రీడల్లో రాణిస్తే జాతీయ స్థాయి క్రీడల్లో పాల్గొనే అవకాశం దక్కుతుందన్నారు. చదువుతోపాటు విద్య ఉద్యోగ ఉపాధి అవకాశాలను ప్రాముఖ్యం లభించే వీలు ఏర్పడుతుందన్నారు. క్రమశిక్షణతో క్రీడా పోటీల్లో పాల్గొని జాతీయ స్థాయి క్రీడల్లో రాణించేలా ప్రతి ఒక్క క్రీడాకారుడు కృషి చేయాలని కలెక్టర్ సూచించారు. ఈ సందర్భంగా ఎంపీ రఘునందన్ రావు మాట్లాడుతూ.... రాష్ట్ర స్థాయి క్రీడా పోటీలకు పటాన్ చెరువులో జరిగేలా ఆతిథ్యం కల్పించినందుకు స్థానిక ఎమ్మెల్యే మహిపాల్ రెడ్డికి కృతజ్ఞతలు తెలిపారు. ప్రపంచంలో అత్యధిక జనాభా మన దేశంలో ఉన్నప్పటికీ కామన్వెల్త్ ఒలింపిక్ క్రీడల్లో పథకాల పట్టికలో మన దేశం చివరి స్థానంలో ఉంటున్నదన్నారు. అలాంటి పరిస్థితి రూపుమాపేందుకు ప్రధానమంత్రి మోడీ ఆధ్వర్యంలో గ్రామీణ ప్రాంత క్రీడాకారులను వెలికి తీయడం కోసం అనేక కార్యక్రమాలు చేపట్టినట్లు తెలిపారు. రానున్న ఒలంపిక్ క్రీడా పోటీల వరకు పథకాల పట్టికను దేశాన్ని అగ్రస్థానంలో నిలిపేందుకు వ్యాయామ ఉపాధ్యాయులు ఉపాధ్యాయులు విద్యార్థుల తల్లిదండ్రులు చర్యలు చేపట్టాలన్నారు. విద్యార్థులకు చదువుతోపాటు క్రీడలు కూడా ముఖ్యం అనే విషయాన్ని విద్యార్థుల తల్లిదండ్రులు ఉపాధ్యాయులు గ్రహించాలన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్సీ అంజిరెడ్డి మాట్లాడుతూ... విద్యార్థులు క్రమశిక్షణతో క్రీడా పోటీల్లో పాల్గొని జాతీయ స్థాయికి ఎంపిక కావాలని క్రీడా పోటీల్లో పాల్గొనడం వల్ల శారీరక మానసిక దృఢత్వం తోపాటు విద్యా ,ఉపాధి అవకాశాల లో పుష్కలమైన అవకాశాలు వస్తాయని ఆ విషయాన్ని దృష్టిలో ఉంచుకొని క్రీడాకారులు క్రీడల్లో రాణించాలన్నారు. ఈ సందర్భంగా పటాన్చెరు ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి మాట్లాడుతూ... గత పది రోజులుగా రాష్ట్ర స్థాయి క్రీడా పోటీలకు విజయవంతం కోసం అహర్నిశలు శ్రమించిన ఉపాధ్యాయులకు అధికారుల బృందానికి కృతజ్ఞతలు తెలిపారు. ఎస్పీ పరితోష్ పంకజ్ మాట్లాడుతూ... రాష్ట్ర స్థాయి క్రీడా పోటీల్లో పాల్గొని క్రీడాకారులకు శుభాకాంక్షలు తెలిపారు. విద్యార్థులు జాతీయస్థాయి పోటీలకు ఎంపికయ్యే విధంగా క్రమశిక్షణకు క్రీడా పోటీల్లో పాల్గొనాలని తమ పోలీసు శాఖ ఆధ్వర్యంలో క్రీడా పోటీల్లో పాల్గొనే క్రీడాకారులకు, విద్యార్థులకు అవసరమైన భద్రత పరమైన చర్యలు తీసుకున్నట్లు తెలిపారు. ఇలాంటి అభద్రతాభావానికి గురి కాకుండా స్వేచ్ఛగా క్రీడా పోటీల్లో విద్యార్థులు పాల్గొనాలని సూచించారు. ఏర్పాటు విద్యార్థులు క్రమశిక్షణతో రెఫరీలు ,కోచులు చెప్పిన విధంగా క్రీడా పోటీల్లో పాల్గొని 69 వ ఎస్ జి ఎఫ్ క్రీడా పోటీల విజయవంతం కోసం కృషి చేయడంతో పాటు జాతీయస్థాయిలో రాణించి రాష్ట్రానికి తమ పాఠశాలలకు గుర్తింపు తీసుకురావాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో జిల్లా యువజన సంక్షేమ, క్రీడా శాఖల అధికారి ఖాసీం బేగ్ , ఆర్డీఓ రాజేందర్, సంబంధిత శాఖ అధికారులు, కోచ్ లు, ఉపాధ్యాయులు, కార్పొరేటర్లు , ప్రజా ప్రతినిధులు, విద్యార్థులు, తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీలకు 42 శాతం రిజర్వేషన్ కల్పించాలి

**-బీసీ సంఘాల ఆధ్వర్యంలో నిర్వహించే ఈనెల 18 న తెలంగాణ బంద్ విజయవంతం చేయాలని పిలుపు**

ముస్తాబాద్ అక్టోబర్ 16(తెలంగాణ పత్రిక)



ముస్తాబాద్ పట్టణ కేంద్రంలో బీసీల ఆధ్వర్యంలో బీసీల ఐక్యవేదిక సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ స్థానిక సంస్థల ఎన్నికల్లో 42 శాతం రిజర్వేషన్లు సాధించుకునేందుకు బీసీ సంఘాల నాయకులు కార్యాచరణను రూపొందించామని అన్నారు.స్థానిక సంస్థల తోపాటు విద్యా,ఉద్యోగ,ఉపాధి రంగాల్లో బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు కల్పించాలని డిమాండ్ చేశారు.ఈనెల 18న బీసీ సంఘాల ఆధ్వర్యంలో నిర్వహించబోయే తెలంగాణ బంద్ ను విజయవంతం చేయాలని కోరారు.వస్త్ర,వ్యాపార,వాణిజ్య సముదాయాలతో పాటు విద్యాసంస్థలను మూసివేసి సహకరించాలని కోరారు.ఈ సమావేశంలో బీసీ సంక్షేమ సంఘం జాతీయ కార్యదర్శి పిడుగురాళ్ల సురేష్,జిల్లా మాజీ అధ్యక్షుడు యాదగిరి గౌడ్,బీసీ నాయకులు తోట ధర్మేందర్ యూత్ విభాగం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి శీలం స్వామి,జేఏసీ నాయకులు సత్తయ్య గౌడ్,గుండెల్లి శ్రీనివాస్ బాలకృష్ణ,గూడూరి భరత్,పిట్ల విట్టల్,శ్రీనివాస్,శంకర్,పుల్లూరి రవి తదితరులు పాల్గొన్నారు.

## పటాన్‌చెరులో ఐసీడీఎస్ ఆధ్వర్యంలో ఘనంగా పోషక ఆహార వారోత్సవాలు

**-పౌష్టికాహారం ద్వారానే సమతుల్య ఆరోగ్యం ౦ ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి**

**-గర్భిణీలు, బాలింతలు, చిన్నారులు క్రమం తప్పకుండా పౌష్టికాహారం తీసుకోవాలని సూచన**

పటాన్‌చెరు నియోజకవర్గం అక్టోబర్ 16 తెలంగాణ పత్రిక





పటాన్‌చెరు డివిజన్ పరిధిలోని మున్నూరు కాపు సంఘం భవనంలో సమగ్ర శిశు అభివృద్ధి సంస్థ (ICDS) ఆధ్వర్యంలో పోషక ఆహార మాసోత్సవాలు, సామూహిక శ్రీమంతాలు, సామూహిక అక్షరాభ్యాసాల కార్యక్రమాలను గురువారం ఘనంగా నిర్వహించారు. కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా మెదక్ పార్లమెంట్ సభ్యులు రఘునందన్ రావు, జిల్లా కలెక్టర్ ప్రావిణ్య, పటాన్‌చెరు శాసన సభ్యులు గూడెం మహిపాల్ రెడ్డి హాజరై కార్యక్రమాలను ప్రారంభించారు. అనంతరం అంగన్‌వాడీ సిబ్బంది ఏర్పాటు చేసిన పౌష్టికాహార స్టాల్స్‌ను సందర్శించారు. ఈ సందర్భంగా 250 మంది గర్భిణీ మహిళలకు సామూహిక శ్రీమంతాలు, 50 మంది చిన్నారులకు అన్నప్రాసన, మరో 50 మంది చిన్నారులకు అక్షరాభ్యాస కార్యక్రమాలు నిర్వహించారు. సభలో మాట్లాడిన ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి మాట్లాడుతూ "గర్భిణీ స్త్రీలు, బాలింతలు, చిన్నారులు ప్రతిరోజూ పౌష్టికాహారం తీసుకోవడం ద్వారానే సమతుల్య ఆరోగ్యం సాధ్యమవుతుంది. మహిళా, శిశు సంక్షేమంలో అంగన్‌వాడీ సిబ్బంది కృషి ప్రశంసనీయమైనది. పిల్లలకు చిన్న వయస్సు నుంచే సరైన పౌష్టికాహారం అందించడం ద్వారా భవిష్యత్‌లో ఆరోగ్య సమస్యలు తలెత్తకుండా నివారించవచ్చును. పటాన్‌చెరు నియోజకవర్గంలో అంగన్‌వాడీ సేవల బలోపేతం కోసం ఎల్లప్పుడూ కృషి చేస్తాను" అన్నారు. ఎంపీ రఘునందన్ రావు మాట్లాడుతూ "గర్భిణీలు, బాలింతలు, చిన్నారులు ఆరోగ్యంగా ఉండేందుకు పోషకాహారం అత్యంత అవసరము. పోషకాహారం అందించడం మాత్రమే కాదు, దాని ప్రాముఖ్యతపై అవగాహన కల్పించడం కూడా ఐసీడీఎస్ ప్రధాన బాధ్యత. గర్భిణీలు, బాలింతలు ఆరోగ్యంగా ఉండేందుకు ప్రభుత్వం అందిస్తున్న పథకాలను సమర్థంగా వినియోగించాలి" అన్నారు. కలెక్టర్ ప్రావిణ్య తెలిపారు "ప్రభుత్వం మహిళా, శిశు సంక్షేమానికి అత్యంత ప్రాధాన్యతనిస్తుంది. ప్రతి అంగన్‌వాడీ కేంద్రం ద్వారా పిల్లలకు సమతుల్య ఆహారం అందించే చర్యలు తీసుకుంటున్నాం. తల్లులు తమ పిల్లలకు పౌష్టికాహారం ఇవ్వడంలో నిర్లక్ష్యం చేయరాదని సూచిస్తున్నాం" అన్నారు. కార్యక్రమంలో ఐసీడీఎస్ రీజినల్ జాయింట్ డైరెక్టర్ మోతి, జిల్లా అధికారి లలిత కుమారి, పటాన్‌చెరు కార్పోరేటర్ మెట్టు కుమార్ యాదవ్, రామచంద్రాపురం కార్పోరేటర్ పుష్ప నగేష్, గూడెం యాదమ్మ మహిపాల్ రెడ్డి, గూడెం కల్పన మధుసూదన్ రెడ్డి, సీడీపీఓ జయరాం నాయక్, అంగన్‌వాడీ టీచర్లు, ఆయాలు, గర్భిణీలు, బాలింతలు, చిన్నారులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. సాంస్కృతిక కార్యక్రమాలు, పౌష్టికాహార ప్రదర్శనలు, అవగాహన సదస్సులు ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి.

## చిన్నారులను ఆశీర్వదించిన ఖమ్మం ఎంపీ రఘురాం రెడ్డి

(తెలంగాణ పత్రిక అక్టోబర్ 16 ఉమ్మడి ఖమ్మం జిల్లా బ్యూరో)

ఖమ్మం రూరల్:లి మండలంలోని ఆరెకోడు గ్రామానికి చెందిన అబ్బోజు నరేష్ కుమార్తె భావన ప్రియ ఓణీల అలంకరణ, కుమారుడు ఉదయ్ తరుణ్ పంచకట్టు వేడుక మారెమ్మ దేవస్థానం వద్ద గురువారం జరగగా..ఖమ్మం ఎంపీ రామసహాయం రఘురాం రెడ్డి హాజరై ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ జిల్లా నాయకులు కొప్పుల చంద్రశేఖర్, టెలిఫోన్ అడ్వైజరీ కమిటీ సభ్యులు ఉమ్మినేని కృష్ణ, ఇమామ్ భాయ్, నాయకులు మొగిలిచర్ల సైదులు, తదితరులు పాల్గొన్నారు.



# చెల్లని జీవోల పేరుతో కాంగ్రెస్ ప్రభుత్వం డ్రామాలు

**ఓటు బ్యాంకు రాజకీయాల కోసమే కాంగ్రెస్ కామారెడ్డి డిక్లరేషన్.**

జగిత్యాల పట్టణం (తెలంగాణ పత్రిక) అక్టోబర్ 16

జగిత్యాల జిల్లా బి ఆర్ యస్ పార్టీ కార్యాలయం లో పత్రిక విలేఖరుల సమావేశం.కేటీఆర్ ఆదేశానుసారం 42 శాతం బిసి రిజర్వేషన్ల సాధనకై అక్టోబర్ 18 వ తేదీ నాడు తెలంగాణ బంద్ కు బీసీ సంఘాల నాయకులు, బి ఆర్ యస్ పార్టీ మద్దతు కోరగా సంపూర్ణ మద్దతు ప్రకటించడం జరిగింది.ఈ సందర్భంగా కల్వకుంట్ల విద్యాసాగర్ రావు మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం మోసపూరిత 420 హామీలు, 6 గ్యారంటీలు, కామారెడ్డి బిసి డిక్లరేషన్ రాహుల్ గాంధీతో బీసీ రిజర్వేషన్ల కోసం మాట్లాడించి పార్లమెంట్ లో సవరణ చేయకుండా,చట్టబద్దత లేకుండా 42 శాతం రిజర్వేషన్ ఇస్తామని బి సి ప్రజలను మభ్యపెట్టే విధంగా చేశారు.బి సి లను మోసం చేశారు.అక్టోబర్ 18నాడు బంద్ కు జగిత్యాల జిల్లా బి ఆర్ యస్ పార్టీ పక్షాన మద్దతు తెలిపారు.జగిత్యాల జిల్లా బి ఆర్ యస్ శ్రేణులు బంద్ లో పాల్గొనాలని తెలిపారు.రమణ మాట్లాడుతూ బిఆర్ యస్ పార్టీ బిసి ల హక్కుల కోసం మద్దతు ఉంటుందని స్వాతంత్ర్య సమయంలో బి సి ల పాత్ర ఘనీయమైనదని అటువంటి బిసి వర్గాలను కాంగ్రెస్ పార్టీ పట్టించుకోలేదని,బలహీన వర్గాల ప్రజలకు కేసీఆర్



న్యాయం చేశారని, మోడీ,రాహుల్ గాంధీ పార్లమెంట్ ప్రత్యేక సమావేశాలు పెట్టి 42 శాతం బి సి రిజర్వేషన్ బిల్ ను ఆమోదించాలని పేర్కొన్నారు. కాంగ్రెస్ పార్టీ బి సి లకు బడ్జెట్ లో 10 లక్షల కోట్లు పెట్టగా కేవలం 10 వేల కోట్లు ఖర్చు పెట్టారని, నామినేటెడ్ పదవుల్లో 42 శాతం రిజర్వేషన్, కాంట్రాక్టుల్లో కూడా రిజర్వేషన్ ఇవ్వాలని, బి సి లు కన్నెర్ర చేస్తే కాంగ్రెస్,బిజెపి పార్టీ లు కనుమరుగు అవుతాయని, అక్టోబర్ 18న బంద్ కు వ్యాపార, వాణిజ్య వర్గాలు సహకరించాలని తెలిపారు.ఈ సందర్భంగా దావ వసంత సురేష్ మాట్లాడుతూ కేంద్ర మంత్రిగా ఉన్నప్పటి నుంచి మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ బీసీల పక్షాన నిలబడ్డారు.ఓటు బ్యాంకు రాజకీయాల కోసమే కామారెడ్డి డిక్లరేషన్ కాంగ్రెస్ పార్టీ ముందుకు తెచ్చింది.రాజ్యాంగ సవరణ ద్వారా తప్ప జీవోలతో బీసీ హక్కులు సాధించలేము అని తెలిసి కేవలం జీవోలతో కాలయాపన చేయడం విచారకరం.బీఆర్ఎస్ పార్టీకి చెందిన నలుగురు రాజ్యసభ సభ్యులు బీసీ బిల్లు ప్రవేశపెడితే మద్దతు ఇచ్చేందుకు సిద్ధంగా ఉన్నారు.బీసీల హక్కుల విషయం లోపల బీఆర్ఎస్ పార్టీ అసెంబ్లీలో తీర్మానం చేసి తన వంతు కృషి చేసింది.రాష్ట్ర కాంగ్రెస్ ప్రభుత్వం ఢిల్లీకి వెళితే, కనీసం ధర్నాకు రాహుల్ గాంధీ గాని, ప్రియాంక గాంధీ గాని, మల్లికార్జున్ ఖర్గే గాని సంఘీభావం తెలుపకపోవడం, పార్లమెంట్లో మాట్లాడకపోవడం విచారకరం.బీసీల కోసం బీసీల హక్కుల సాధన కోసం ఎల్లవేళలా ముందుండి ఒక బీసీ బిడ్డగా పోరాటం చేస్తా.18న తలపెట్టిన బీసీ సంఘాల బంద్ ను విజయవంతం చేయాలని,బంద్ కు అన్ని వర్గాల ప్రజలు సహకరించాలని వసంత విజ్ఞప్తి చేశారు.కేసీఆర్ ఉద్యమ కాలం నుండి కేంద్ర మంత్రిగా ఉండి బిసి నాయకులు కృష్ణయ్యని బిసి ల గురుంచి పిల్లీకి అఖిలపక్షాన్ని తీసుకెల్లాలని అక్టోబర్ 18బంద్ కోసం మద్దతు తెలిపారు.. జగిత్యాల జిల్లా బిసి జేఏసీ నాయకులు మర్యాదపూర్వకంగా పార్టీ కార్యాలయంలో మాట్లాడుతూ బంద్ కు మద్దతు రాజ్యసభలో మా పార్టీ అభ్యర్థుల మద్దతు ఉంటుందని చెప్పడం పట్ల హర్షం వ్యక్తం చేసిన జగిత్యాల జిల్లా బిసి జేఏసీ.ఈ కార్యక్రమంలో గట్టు సతీష్, వొల్లెం మల్లేశం,ఆనంద్ రావు,చింత గంగాధర్, దావ సురేష్ ,కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# మునగాల తహసిల్దార్ కార్యాలయం ఆకస్మిక తనిఖీ

**-గైహాజరైన ఉద్యోగులను విధుల నుండి సస్పెండ్-**

**-జిల్లా కలెక్టర్ తేజస్ నందలాల్ పవార్ -**

మునగాల : అక్టోబర్ 16 (తెలంగాణ పత్రిక)

విధులకు గైర్హాజరయ్యే, సమయపాలన పాటించని ఉద్యోగులపై కఠిన చర్యలు తీసుకుంటామని జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్ హెచ్చరించారు. గురువారం సూర్యాపేట జిల్లా, మునగాల తహసిల్దార్ కార్యాలయాన్ని ఆకస్మికంగా తనిఖీ చేశారు. జిల్లా కలెక్టర్ ఆకస్మిక తనిఖీ సందర్భంగా డిప్యూటీ తహసిల్దార్ డి. సత్యనారాయణ, ఎంపీఎస్ ఓ సంపత్,జూనియర్ అసిస్టెంట్ సునీల్ గవాస్కర్ ,రికార్డ్ అసిస్టెంట్ ప్రశాంత్ లు విధులకు రిపోర్ట్



చేయలేదు. కార్యాలయ సమయం ఉదయం 10.30 దాటినప్పటికీ సిబ్బంది విధులకు హాజరు కాకపోవడం పై ఆగ్రహించిన జిల్లా కలెక్టర్ గైర్హాజరైన వారందరినీ విధుల నుండి సస్పెండ్ చేస్తున్నట్లు ప్రకటించారు.అంతే కాక ఈ అంశం పై తహసీల్దార్ సరితను వివరణ కోరారు.జిల్లా కలెక్టర్ తహసిల్దార్ కార్యాలయ సిబ్బంది హాజరు రిజిస్టర్ ను పరిశీలించగా, మొత్తం కార్యాలయంలో 18 మంది ఉద్యోగులకు గాను నలుగురు ఉపనియామకంపై ఇతర కార్యాలయాలలో పని చేస్తుండగా, ఇద్దరు ఆకస్మిక సెలవులపై ఉన్నారు. మరొక ఉద్యోగి సర్వే విధులకు వెళ్లారు.డిప్యూటీ తహసిల్దార్, ఎంపీ ఎస్ఓఎస్, రికార్డ్ అసిస్టెంట్లు విధులకు హాజరు కాలేదు.తక్కినవారు హాజరయ్యారు.సిబ్బంది అందరూ సకాలంలో విధులకు హాజరుకావాలని, ఒకవేళ విధులకు గైర్హాజరైనా ఆలస్యంగా వచ్చిన చర్యలు తప్పవని కలెక్టర్ హెచ్చరించారు.

## కాంగ్రెస్ బిజెపి నుండి బిఆర్ఎస్ పార్టీ లో చేరిన తాజా మాజీ సర్పంచులు మరియు 50 మంది నాయకులు

**-మాజీ మంత్రి సిద్దిపేట ఎమ్మెల్యే హరీష్‌లిరావు గారి సమక్షంలో**

**-మాజీ ఎమ్మెల్యే క్రాంతి కిరణ్ గారు**

సంగారెడ్డి అక్టోబర్ 16 (తెలంగాణ పత్రిక) న్యూస్ ప్రతినిధి....

బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు జైపాల్ రెడ్డిలిగారు పైతర సాయికుమార్ గారి ఆధ్వర్యంలో సంగారెడ్డి జిల్లామునిపల్లి మండల్ చిన్న చల్మెడ గ్రామలితాజా మాజీ సర్పంచ్ గాడి కాన విజయభాస్కర్ బోడపల్లి తాజా మాజీ సర్పంచ్ చాట్ల బిందు రామకృష్ణ మండలంలోని కాంగ్రెస్ మరియు బిజెపి పార్టీ నుండి పెద్దలోడి నరేష్ తక్కడపల్లి సత్తయ్య బొడిశెట్టి పల్లి అక్రమ్ అశోక్ మరియువివిధ గ్రామాల నుండి బిఆర్ఎస్ లో సుమారు 50 మంది హైదరాబాదులోని హరీష్ రావు గారి నివాసంలో పార్టీలో కలవడం జరిగింది ఈ సందర్భంగా హరీష్



రావు గారు మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ ప్రజా పాలన పేరిట ప్రజలకు మోసం చేస్తున్న విషయాన్ని ప్రజలకు వివరించాలని మోసపు హామీలతో అధికారంలోకి వచ్చి ప్రజలను నయవంచనకు గురిచేస్తుందని వారన్నారు వచ్చే స్థానిక సంస్థల ఎన్నికలలో మండలంలో మరోసారి గులాబీ జెండా రెపరెప లాడించవలసిన అవసరం ప్రతి కార్యకర్తపై ఉన్నదని వారన్నారు పార్టీలోకి వచ్చిన మాజీ సర్పంచులను వారు అభినందించారు కార్యక్రమంలో మునిపల్లి తాజా మాజీ జెడ్పిటిసి పైతర మీనాక్షి సాయికుమార్ మండల పార్టీ సీనియర్ నాయకులు



పెద్దలోడి వెంకటేశం గడ్డం భాస్కర్ చిన్న చల్మడ మొగులయ్య మాజీ సర్పంచులు శ్రీనివాస్ ప్రభు బాగన్న గ్రామ పార్టీ అధ్యక్షులు లింగంపల్లి అప్పర్ పెద్ద లోడి మొగులయ్య ఒగ్గ మోహన్ దత్తు తక్కడపల్లి ఆనంద్ నాయకులు సుల్తాన్ మునిపల్లి నవీన్ ఉప సర్పంచ్ దత్తు ఉప సర్పంచ్ రాజు పెద్దలోడి రాజు లింగంపల్లి సుధాకర్ అల్లాపురం ఇబ్రహీం పార్టీ సీనియర్ నాయకులు వివిధ గ్రామాల నాయకులు తదితరులు ఉన్నారు.

# బాధితులకు భరోసా కల్పించాలి

**-పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా ఐపీఎస్**

తెలంగాణ పత్రిక ,మంచిర్యాల /హాజీపూర్, అక్టోబర్ 16:

రామగుండం పోలీస్ కమిషనర్ శ్రీ అంబర్ కిషోర్ ఝా ఐపీఎస్ గురువారం హాజీపూర్ పోలీస్ స్టేషన్‌ను వార్షిక తనిఖీల్లో భాగంగా సందర్శించారు. పోలీస్ స్టేషన్‌కు వచ్చే బాధితులకు తక్షణమే స్పందించి, భరోసా కల్పించడం, ప్రజలకు ఎల్లవేళలా అందుబాటులో ఉండి విధులు నిర్వహించడం అత్యంత ముఖ్యమని ఈ సందర్భంగా అధికారులకు ఆయన స్పష్టం చేశారు. తనిఖీలకై స్టేషన్‌కు చేరుకున్న కమిషనర్ కి పోలీస్ అధికారులు పూలమొక్కలు అందజేసి స్వాగతం పలికారు. అనంతరం సిబ్బందితో మాట్లాడి వారి విధులు, పనితీరు, సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఈ తనిఖీల్లో భాగంగా, సీపీ పోలీస్ స్టేషన్ రిసెప్షన్, సీసీటీఎన్ఎస్ విభాగాల పనితీరును పరిశీలించి, సంబంధిత సిబ్బందిని శాఖాపరమైన సమస్యల గురించి అడిగారు. అత్యవసర సమయంలో కమ్యూనికేషన్ ఎలా ఉంటుందో తెలుసుకునేందుకు కంట్రోల్ రూమ్ కి సెట్ ద్వారా మాట్లాడించారు. పోలీస్ స్టేషన్‌కు సంబంధించిన పలు రికార్డులను




క్షుణ్ణంగా తనిఖీ చేయడంతో పాటు, పెండింగ్ కేసులు, కోర్టు కేసులు, ప్రస్తుతం దర్యాప్తులో ఉన్న కేసులకు సంబంధించి వివరాలు పరిశీలించి అధికారులకు పలు ఆదేశాలు జారీ చేశారు. స్టేషన్ పరిధిలోని గ్రామాలు, నేరాలు, సమస్యలు, ప్రజల జీవన విధానం, ముఖ్యమైన ప్రాజెక్టుల గురించి అడిగి తెలుసుకున్నారు. రౌడీ షీటర్లు, అనుమానితులు, కేడీ, డీసీలు, మిస్సింగ్, ప్రాపర్టీ నేరాలకు సంబంధించిన రికార్డులను కూడా పరిశీలించారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ... "ప్రతి పోలీస్ ఉద్యోగి నిజాయితీ, నిబద్ధతతో విధులు నిర్వహించాలి. ప్రజల సమస్యలకు తక్షణ స్పందనతోపాటు,




మర్యాదపూర్వకంగా వారి సమస్య వినాల్సిన బాధ్యత అందరిపై ఉంది. విజిబుల్ పోలీసింగ్, పెట్రోలింగ్ నిర్వహించాలి. గ్రామాలను సందర్శించి ప్రజలతో మమేకమై వారిలో నమ్మకాన్ని, పోలీస్ వ్యవస్థ పట్ల విశ్వాసాన్ని పెంపొందించాలి" అని సూచించారు. రోడ్డు ప్రమాదాల నివారణకు పటిష్టమైన చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. తనిఖీల అనంతరం, పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా ఐపీఎస్ పోలీస్ స్టేషన్ ఆవరణలో మొక్కను నాటారు.

ఈ తనిఖీల్లో మంచిర్యాల డీసీపీ శ్రీ ఏ. భాస్కర్ ఐపీఎస్., ఏసీపీ శ్రీ ప్రకాష్, మంచిర్యాల రూరల్ సీఐ శ్రీ అశోక్ కుమార్, ఎస్.ఐ శ్రీ స్వరూప్ రాజ్ తదితరులు పాల్గొన్నారు.

# సజ్జల కృష్ణమూర్తి పార్థివదేహానికి పూలమాల వేసి నివలర్పించిన

**-కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు, ఏడవల్లి కృష్ణ**

**-కుటుంబ సభ్యులను ఓదార్చి ధైర్యం చెప్పిన,ఎడవల్లి**



కొత్తగూడెం ఆర్ సి అక్టోబర్ 16 (తెలంగాణ పత్రిక)

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కొత్తగూడెం నియోజకవర్గ పరిధిలోని, సుజాతనగర్ మండల కేంద్రంలోని, సజ్జల కృష్ణమూర్తి అనారోగ్యంతో స్వర్గీయులైనరు ఇట్టి విషయం తెలిసిన వెంటనే కృష్ణమూర్తి పార్థివదేహాన్ని సందర్శించి పూలమాల వేసి నివలర్పించి వారి కుటుంబ సభ్యులకు ధైర్యం చెప్పి ఓదార్చిన రాష్ట్ర నాయకులు ఏడవల్లి కృష్ణ ఈ కార్యక్రమములో సుజాతనగర్ మండలం అధ్యక్షులు చింతపూడి రాజశేఖర్,సోషల్ మీడియా రాష్ట్ర కార్యదర్శి రామలక్ష్మణ్,పెద్దమల్లు నాగేశ్వరావు,నాగార్జున,పూరెటి నరేష్,తదితరులు పాల్గొన్నారు.

# పోషణ మాసం కార్యక్రమం



గొల్లపల్లి అక్టోబర్ 16 తెలంగాణ పత్రిక

గొల్లపల్లి మండలంలో మండల స్థాయి పోషణ మాసం కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన సిడిపిఓ వీరలక్ష్మి మాట్లాడుతూ, గర్భిణీ బాలింతలు, పిల్లలు సమతుల్య ఆహారం తీసుకోవాలని ,తక్కువ ఖర్చుతో,ఎక్కువ పోషక విలువలు ఉండే ఆహారం తీసుకోవాలని సూచించారు మరియు తాజా ఆకుకూరలు కూరగాయలు పండ్లు మొలకెత్తిన గింజలు చిరుధాన్యాలు ప్రతిరోజు ఆహారంలో భాగంగా తీసుకోవాలని తెలియజేశారు ప్రతి ఒక్కరూ ఇండ్లలో న్యూట్రి గార్డెన్ ఏర్పాటు చేసుకోవాలి శ్రీమంతాలు ,అక్షరాభ్యాసం , అన్నప్రాసన, కార్యక్రమాలు నిర్వహిం చారు,ఈ కార్యక్రమానికి సిడిపిఓ వీరలక్ష్మి , ఈఓ పవిత్ర, సూపర్వైజర్స్ జానకి, జ్యోతి, గర్భిణీలు బాలింతలు, తల్లులు, పిల్లలు, మండల అంగన్వాడి టీచర్లు, జలజ, హరిప్రియ, రామ దేవి,అనంతలక్ష్మి,అంగన్వాడి ఆయాలు తదితరులు పాల్గొన్నారు

# కేటీఆర్ పిలుపుమేరకు







మందమర్రి టౌన్ అక్టోబర్ 16 (తెలంగాణ పత్రిక)

బిఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్, పిలుపు మేరకు, మాజీ ప్రభుత్వ విప్, చెన్నూర్ ఎమ్మెల్యే మంచిర్యాల జిల్లా బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు బాల్క సుమన్, ఆదేశాల మేరకు మందమర్రి పట్టణంలోని జయశంకర్ సార్ చౌరస్తా యందు కాంగ్రెస్ బాకీ కార్డులను, ప్రజలకు కాంగ్రెస్ పార్టీ ఎన్నికల్లో 420 హామీలను ఇచ్చి అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ పార్టీ ఇప్పటివరకు ఒక్క పథకం కూడా సరిగ్గ అందించ లేదు.వారి మోసాలను ప్రజల్లోకి తీసుకెల్లి ఎండగట్టడానికి, ఏ వర్గానికి ఎంత బాకీ పడ్డారో ప్రజలకు తెలియజేస్తూ, కాంగ్రెస్ బాకీ కార్డులను,ప్రతి ఒక్కరికీ పంపిణీ చేస్తూ వివరించడం జరిగింది. ఈ కార్యక్రమంలో చెన్నూరు నియోజకవర్గ బి ఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు డా, రాజరమేష్, మందమర్రి ఏరియా టీబీజీకేఎస్ యూనియన్ వైస్ ప్రెసిడెంట్ మేడిపల్లి సంపత్, మందమర్రి పట్టణ బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు, టీబీజీకే స్ యూనియన్ నాయకులు వార్డు అధ్యక్షులు, యూత్ విద్యార్థి సోషల్ మీడియా నాయకులు, మహిళా నాయకురాలు పాల్గొన్నారు.

## అప్పుడే మంచిగుండే కార్యక్రమంలో భాగంగా గేట్ మీటింగ్



మందమర్రి టౌన్ అక్టోబర్ 16 (తెలంగాణ పత్రిక )

మందమర్రి ఏరియా శాంతి ఖని గనిలో అప్పుడే మంచిగుండే కార్యక్రమంలో భాగంగా గేట్ మీటింగ్నిర్వహించిన టీబీజీకేఎస్ అధ్యక్షులు మిరియాల రాజి రెడ్డి, మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్, ఆనవాళ్లు లేకుండా చేస్తాం అని అంటున్న సీఎం రేవంత్ రెడ్డి వ్యాఖ్యలు నేడు సింగరేణి కారుణ్య నియామకాలు లేకుండా చేసే కుట్ర రాష్ట్ర, కేంద్ర ప్రభుత్వాల ఆధ్వర్యంలో జరిగింది. లాభాల వాటాలో వాస్తవ లాభాలు సింగరేణి కార్మికులకు 34 % ఇవ్వలేదు. సింగరేణి సంస్థను ప్రైవేట్ సంస్థ లకు కట్టబెట్టే విధంగా ఏర్పాట్లు, జరుగుతున్నాయి. సింగరేణి యువ కార్మికులు, సీనియర్ కార్మికులు మరో ఉద్యమానికి సిద్ధంగా ఉండాలని దిశా నిర్దేశించిన టీబీజీకేఎస్ అధ్యక్షులు మిరియాల రాజిరెడ్డి.

## బీసీ నాయకుల నిరసన కార్యక్రమం



జగిత్యాల పట్టణం (తెలంగాణ పత్రిక) అక్టోబర్ 16

జగిత్యాల పట్టణంలో భారత కమ్యూనిస్టు పార్టీ పిలుపుమేరకు బీసీ హక్కుల సాధన సమితి ఆధ్వర్యంలో జగిత్యాల పట్టణంలో బీసీ నాయకులు తమకు రావలసిన హక్కుల కొరకై రాష్ట్ర ప్రభుత్వము 42 శాతం రిజర్వేషన్ల బిల్లు పాస్ చేసింది.కావున ఇప్పుడు కేంద్ర ప్రభుత్వం 9 వ షెడ్యూల్లో పొందుపరిచి బిల్లుని ఆమోదించాలని బీసీ నాయకులు డిమాండ్ చేశారు. ఈనెల 18 వ తారీకు నాడు రాష్ట్ర బంద్ కు పిలుపునిచ్చారు.ఇట్టి రాష్ట్ర బంద్ లో జగిత్యాల పట్టణ వ్యాపారస్తులు,సినిమా ధియేటర్లు, ఆర్టీసీ బస్సులు, ప్రైవేట్ వాహనాలు, మార్కెట్ తెరవకూడదని బందు పిలుపుని ప్రజలందరూ విజయవంతం చేయాలని బీసీ నాయకులు పిలుపునిచ్చారు.

## తహసిల్దార్ కార్యాలయం ను ఆకస్మిక తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్ సత్యప్రసాద్.



గొల్లపల్లి అక్టోబర్ 16 తెలంగాణ పత్రిక

గొల్లపెల్లి మండలంలోని తహసిల్దార్ కార్యాలయాన్ని తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్. నూతనంగా ప్రవేశపెట్టిన భూ భారతి రెవెన్యూ సదస్సులో వచ్చిన భూ సమస్యలపై ప్రతి దరఖాస్తు ను శూన్యంగా పరిశీలించి పూర్తి చేయాలని అధికారులకు సూచించారు.మీసేవ సర్టిఫికెట్లను పెండింగ్ లేకుండా ఎప్పటికప్పుడు పూర్తి చేయాలని సర్టిఫికెట్ల ప్రజలకు అందజేయాలని అధికారులకు ఆదేశించారు అనంతరం పలు రికార్డులను పరిశీలించిన జిల్లా కలెక్టర్ కలెక్టర్ వెంట రెవెన్యూ డివిజనల్ అధికారి మధుసూదన్, మండల తహసిల్దార్ ఎండి మాజీద్ అబ్దుల్లా ఆర్ఐ, జీవన్ అనూష, రెవెన్యూ సిబ్బంది పాల్గొన్నారు.

## విద్యార్థులకు నోట్ బుక్స్ పంపిణీ

దేవరుప్పుల, అక్టోబర్ 16 (తెలంగాణ పత్రిక):



దేవ రుప్పుల ప్రాథమికోన్నత పాఠశాల లో గురువారం దేవ రుప్పుల లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో విద్యార్థులకు నోట్ బుక్స్ షూ పంపిణీ చేశారు.ఈ సందర్భంగా లయన్స్ క్లబ్ అధ్యక్షులు గోలి చిన్న ఉప్పల్ రెడ్డి కూతుర్లు సంకీర్తన- కార్తీక్ రెడ్డి, సింధు -సందీప్ లు కలిసి విద్యార్థులకు 30000 రూపాయలు విలువచేసే షూలు,నోట్ బుక్స్, అందజేశారు. అనంతరం జరిగిన సమావేశానికి పాఠశాల ప్రధానోపాధ్యాయులు స్వప్న అధ్యక్షత వహించగా పలువురు వక్తలు విద్యార్థులను ఉద్దేశించి ప్రసంగించారు. కార్యక్రమంలో లయన్స్ క్లబ్ అధ్యక్షులు గోలి చిన్న ఉప్పల్ రెడ్డి, ప్రతినిధులు మర్రి పట్టాభిరామిరెడ్డి, సెక్రటరీ బూత్కూర్ అశోక్ రెడ్డి, ఈదునూరి నరసింహారెడ్డి,కోశాధికారి ఈదునూరి రామచంద్ర రెడ్డి, గడ్డం సత్యనారాయణ రెడ్డి, , ఉపాధ్యాయులు, తదితరులు పాల్గొన్నారు.

# ఆసుపత్రికి తీసుకెళ్తుండగా మార్గమధ్యలో 108 లో బిడ్డకు జన్మనిచ్చిన తల్లి

**-108 కాల్ సెంటర్ డాక్టర్ల సహాయంతో క్షేమంగా డెలివరీ చేసిన సిబ్బంది**

తల్లాడ, (తెలంగాణ పత్రిక) అక్టోబర్ 16

తల్లాడ మండలం కుర్నవల్లి గ్రామంలో పురిటి నొప్పులతో బాధపడుతున్న ఇనపనూరి రమ్య కొరకు ఆశా కార్యకర్త 108 అంబులెన్స్ కు సమాచారం అందించారు. సమాచారం అందుకున్న తల్లాడ 108 సిబ్బంది ( ఎమర్జెన్సీ మెడికల్ టెక్నీషియన్ ). నల్లగట్ల రామారావు. పైలట్ ముళ్లపాటి నరసింహారావు హుటాహుటిన సంఘటన స్థలానికి చేరుకున్నారు. అర్ధరాత్రి సమయంలో సైతం జిల్లా మేనేజర్ అవులూరి దుర్గాప్రసాద్. ప్రోగ్రామ్ మేనేజర్ పాటి. శివకుమార్ స్వామి పర్యవేక్షణలో నిరంతరం అందుబాటులో ఉన్నాము అని నిరూపించిన తల్లాడ. 108 సిబ్బంది . తల్లాడ మండలం కుర్నవల్లి గ్రామానికి



చెందిన ఇనపనూరి రమ్య 22 సంవత్సరాలు. భర్త రమేష్. కుర్నవల్లి నుండి కల్లూరు ప్రభుత్వ ఆసుపత్రికి వెళుతుండగా మార్గం మధ్యలో మూడవ కాన్పులో అంబులెన్స్ లోనే కాన్పు జరిగింది. పాప జన్మించింది. ఉమ్మనీరు తక్కువ ఉందని మెడ చుట్టూ బొడ్డుతాడు రెండుసార్లు చుట్టుకుపోయింది అని స్కానింగ్ లో ఉండటం వల్ల ఆందోళనలో ఉన్న కుటుంబ సభ్యులు. ఎంతో చాకచక్యంగా అనుభవంతో 108 కాల్ సెంటర్ లో ఉన్న డాక్టర్ల సూచనలతో క్షేమంగా డెలివరీ చేసిన 108 సిబ్బంది. కల్లూరు ప్రభుత్వ ఆసుపత్రిలో చేర్పించారు తల్లి బిడ్డ క్షేమంగా ఉన్నారు. 108 అంబులెన్స్ సేవలు ఎల్లవేళలా అందుబాటులో ఉండటం వల్ల ప్రోగ్రాం మేనేజర్ పాటి. శివకుమార్ సార్ ని పలువురు అభినందించారు

# జిల్లాలోని ఏజెన్సీ ప్రాంత ప్రజలకు పోలీస్ శాఖ ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటుంది

**-అడిషనల్ ఎస్పీ ఆపరేషన్స్ నరేందర్**

కొత్తగూడెం ఆర్ సి అక్టోబర్ 16 (తెలంగాణ పత్రిక)

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా,జిల్లా ఎస్పీ రోహిత్ రాజు ఐపిఎస్ ఆదేశాల మేరకు చర్ల మండలంలోని ఛత్తీస్గఢ్ రాష్ట్ర సరిహద్దు గ్రామమైన ఎర్రంపాడు గ్రామాన్ని అడిషనల్ ఎస్పీ ఆపరేషన్స్ నరేందర్, మరియు భద్రాచలం ఏఎస్పి విక్రాంత్ కుమార్ సింగ్ ఐపిఎస్ సందర్శించారు. సిఆర్పిఎఫ్ 141బిన్ అసిస్టెంట్ కమాండెంట్ వివేక్ రంజన్,చర్ల సీఐ రాజు వర్మ,మరియు ఇతర పోలీస్ అధికారులు,సిబ్బందితో కలిసి మావోయిస్ట్ ప్రభావిత గ్రామంలోని 250 కుటుంబాలను సందర్శించారు.వరద ప్రభావిత ప్రాంతాల్లో నివసిస్తున్న ఈ గ్రామ ప్రజలకు నెస్ స్టీల్ కంపెనీ వారి సహకారంతో నిత్యావసర వస్తువులను అందించారు.ఈ సందర్భంగా అడిషనల్ ఎస్పీ, మాట్లాడుతూ జిల్లా ఎస్పీ, సారథ్యంలో ఏజెన్సీ ప్రజలకు పోలీస్ శాఖ ఎల్లప్పుడూ అందుబాటులో



ఉంటుందని,మావోయిస్ట్ ప్రభావిత ప్రాంతాల్లో నివసించే ఆదివాసీలకు విద్య,వైద్యం,రవాణా వంటి కనీస సౌకర్యాలను కల్పించడమే లక్ష్యంగా పనిచేస్తున్నామని అన్నారు.ఇందులో భాగంగానే జిల్లాలో ఏజెన్సీ ప్రాంతాల్లో ఇప్పటివరకు ఎన్నో అభివృద్ధి కార్యక్రమాలను చేపట్టడం జరిగిందని తెలిపారు.వరద ప్రభావిత ప్రాంతాల్లో నివసించే అదీవాసీ ప్రజలు అప్రమత్తంగా ఉండాలని సూచించారు.వర్షాల అనంతరం పరిసర ప్రాంతాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని



అన్నారు.డెంగీ,మలేరియా వంటి విషజ్వరాల బారిన పడకుండా ముందస్తు జాగ్రత్తలు తీసుకోవాలని అన్నారు.అభివృద్ధి నిరోధకులైన నిషేధిత మావోయిస్టులకు ఎవ్వరూ సహకరించవద్దని కోరారు.ప్రత్యక్షంగానైనా,పరోక్షంగానైనా మావోయిస్టులకు సహకరిస్తే,అట్టి వారిపై చట్టపరంగా కఠిన చర్యలు తీసుకొనబడతాయని అన్నారు.మారుమూల ఏజెన్సీ ప్రజలకు నిత్యావసర వస్తువులను అందించడానికి ముందుకొచ్చిన నెస్ స్టీల్ కంపెనీ వారికి ఈ సందర్భంగా ప్రత్యేక ధన్యవాదములు తెలిపారు.

# కాంగ్రెస్ నాయకులు సయ్యద్ కరీముల్లా కుమార్తె వివాహ వేడుకల్లో పాల్గొన్న

**-రాష్ట్ర మార్క్ ఫెడ్ మాజీ డైరెక్టర్ కొత్వాల**

కొత్తగూడెం ఆర్ సి అక్టోబర్ 16 (తెలంగాణ పత్రిక )

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా,పాల్వంచలో పలు శుభకార్యాల్లో పాల్గొన్న కొత్వాల,పాల్వంచ కాంగ్రెస్ నాయకులు,సయ్యద్ కరీముల్లా, కుమార్తె,నజీయా,ఇజాజ్ అహ్మద్, ల వివాహం సందర్భంగా,రాష్ట్ర మార్క్ ఫెడ్ మాజీ డైరెక్టర్, డీసీఎంఎస్ మాజీ చైర్మన్ కొత్వాల శ్రీనివాసరావు, పాల్గొని వధూవరులను ఆశీర్వదించారు.,జండాలబజార్, లో జరిగిన వివాహ కార్యక్రమంలో పాల్గొన్న,కొత్వాల,షాదీ ముబారక్ తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ అధ్యక్షులు కొండం వెంకన్న గౌడ్,సందు ప్రభాకర్,అన్వర్,నజీర్ రెహమాన్,జానీ



మియా,మాదిరాజు మధు,కరీం,కాజా,బాబా,యాకయ్య తదితరులు పాల్గొన్నారు, పాల్వంచ మున్సిపాలిటీ పరిధిలోని,శివనగర్ నివాసి,తోట సత్యనారాయణ నరసమ్మ,ల మనుమరాలు తోట,రఘు,సాయిలక్ష్మీల, కుమార్తె చిరంజీవి,సుమసహస్ర,ఓణీల అలంకరణ



వేడుకల్లో,కొత్వాల సతీమణి విమలాదేవి, దంపతులు పాల్గొని చిరంజీవిని ఆశీర్వదించారు.ఈ కార్యక్రమంలో కొండం వెంకన్న గౌడ్,బాదర్ల జోషి,ఆకుల ఆనంద్,తోట భాస్కరరావు,ప్రసాద్ కృష్ణ,బండి జానకిరామ్,బాదర్ల బాబూజీ తదితరులు పాల్గొన్నారు.

# ట్రాఫిక్ రూల్స్,సైబర్ క్రైమ్స్ పై విద్యార్థులకు అవగాహన కార్యక్రమం

**-అవగాహన కార్యక్రమం నిర్వహించిన టౌన్ ఎస్ఐ,ట్రాఫిక్ ఎస్ఐ.**

జగిత్యాల పట్టణం (తెలంగాణ పత్రిక) అక్టోబర్ 16

జగిత్యాల జిల్లా సూపరిండెంట్ ఆఫ్ పోలీస్ ఆదేశాల మేరకు స్థానిక ఓల్డ్ హైస్కూల్ విద్యార్థులకు ట్రాఫిక్ రూల్స్,సైబర్ క్రైమ్ పై అవగాహన కార్యక్రమం నిర్వహించారు.ఈ కార్యక్రమంలో ట్రాఫిక్ ఎస్ఐ మల్లేష్ మాట్లాడుతూ విద్యార్థులు 18 సంవత్సరాలు దాటిన తరువాత డ్రైవింగ్ లైసెన్స్ తీసుకొని వాహనాలు నడపాలని, అదేవిధంగా హెల్మెట్ ధరించాలని, కారులో వెళ్లేటప్పుడు సీట్ బెల్ట్



ధరించాలని, ట్రాఫిక్ సిగ్నల్స్ పై అవగాహన కల్పించారు.టౌన్ ఎస్ఐ రవి కిరణ్ మాట్లాడుతూ విద్యార్థులు గుర్తుతెలియని వ్యక్తుల ఫోన్ నుండి వచ్చిన లింకులు ఓపెన్ చేయవద్దని, విద్యార్థులు ఫోటోలు స్టేటస్ లో గాని, ఇన్ స్టాగ్రామ్ లో గాని పోస్ట్ చేయకూడదని, పోస్ట్ చేసిన పక్షంలో ఏఐ ద్వారా మార్ఫింగ్ చేసి బ్లాక్ మెయిల్ చేసే అవకాశం ఉన్నందున ఫోటోలు పోస్ట్ చేయొద్దని అన్నారు.ఈ కార్యక్రమంలో పాఠశాల ఇంచార్జ్ ప్రధానోపాధ్యాయులు సూర్య ప్రకాష్ పి ఆర్ టి యు టి ఎస్ జగిత్యాల జిల్లా శాఖ అధ్యక్షులు బోయినిపెల్లి ఆనంద్ రావు, ఉపాధ్యాయులు శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# విద్యారంగ బలోపేతం దిశగా ప్రభుత్వం చర్యలు

**-జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్**

తెలంగాణ పత్రిక, మంచిర్యాల,అక్టోబర్ 16:

విద్యారంగ వ్యవస్థను బలోపేతం చేసే దిశగా ప్రభుత్వం అనేక చర్యలు చేపడుతుందని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు. గురువారం జిల్లాలోని కోటపల్లి మండల కేంద్రంలో గల తెలంగాణ సంక్షేమ బాలికల ఆశ్రమ ఉన్నత పాఠశాలను మండల తహసిల్దార్ రాఘవేందర్ రావు, మండల పరిషత్ అభివృద్ధి అధికారి నాగేశ్వర్ రెడ్డిలతో కలిసి సందర్శించి కొనసాగుతున్న అభివృద్ధి పనులను పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ అన్ని ప్రభుత్వ పాఠశాలలలో పూర్తి స్థాయిలో సౌకర్యాలు కల్పించి నాణ్యమైన విద్యను అందించేందుకు ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందని తెలిపారు. పాఠశాలలో బాలికల మూత్రశాలలు, విద్యుత్, లైటింగ్, పెయింటింగ్, గదులకు అవసరమైన మరమ్మత్తులు, ఇతర అవసరమైన పనులను వేగవంతం చేసి త్వరగా పూర్తిచేయాలని అధికారులకు సూచించారు. విద్యార్థుల సంక్షేమంలో భాగంగా ప్రభుత్వం నూతన మెనూ అమలు చేస్తూ పోషక విలువలు కలిగిన ఆహారాన్ని అందిస్తుందని, ఈ క్రమంలో విద్యార్థులకు సకాలంలో పౌష్టిక ఆహారం, శు



ద్ధమైన త్రాగునీటిని అందించాలని, వారి ఆరోగ్యం పట్ల ప్రత్యేక శ్రద్ధ వహించాలని తెలిపారు. ప్రభుత్వం కల్పిస్తున్న సదుపాయాలను సద్వినియోగం చేసుకుని విద్యార్థులు ఏకాగ్రతతో చదివి ఉన్నత స్థానాలకు ఎదగాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# నీట్‌లో సత్తా చాటిన ఎస్ఆర్ విద్యార్థులు

- ఎంబీబీఎస్ సీట్లు సాధించిన 68 మంది స్టూడెంట్స్..
- సత్తా చాటిన ఎస్ఆర్ విద్యాసంస్థలు..
- మెడికల్ సీట్లు సాధించిన హైదరాబాద్ ఎస్ఆర్ విద్యార్థులకు ఘనంగా సన్మానం..
- విద్యార్థుల భవిష్యత్ కు బలమైన పునాదులు ఎస్ఆర్ లోనే సాధ్యం..
- ఎస్ఆర్ అంటే నమ్మకమే కాదు..
- భవిష్యత్ కు భరోసా
- ఎస్ఆర్ విద్యాసంస్థల చైర్మన్ ఎనగందుల వరదారెడ్డి స్పష్టం..

రంగారెడ్డి జిల్లా, శేరిలింగంపల్లి నియోజకవర్గం, అక్టోబర్ 16, ( తెలంగాణ పత్రిక )

ఒకటి కాదు. రెండు కాదు. పది కాదు. ఇరవై కాదు. ఏకంగా హైదరాబాద్ క్యాంపస్‌ల నుంచి 68 మంది విద్యార్థులు నీట్‌లో సత్తా చాటారు. 2023-2025వ ఏడాదిలో రెగ్యూలర్ విద్యార్థులు 68 మంది ఎంబీబీఎస్ సీట్లను సాధించారు. నీట్ 2025 లో



ఉత్తమ ర్యాంకులు సాధించి రాష్ట్రంలోనే ప్రతిష్టాత్మకమైన మెడికల్ కళాశాలలో సీట్లు సాధించిన హైదరాబాద్ విద్యార్థులను బుధవారం ఎస్ఆర్ కళాశాల ప్రతినిధులు ఘనంగా సన్మానిం చారు. హైదరాబాద్ మల్లంపేట్ లోని ఎస్ఆర్ క్యాంపస్ నందు నిర్వహించిన కార్యక్రమంలో 2023-25 విద్యా సంవత్సరంలో హైదరాబాద్ ఎస్ఆర్ కళాశాలల విభాగంలో రెగ్యులర్ ఇంటర్ తో పాటుగా నీట్ కోచింగ్ తీసుకున్న విద్యార్థులలో 68 మంది ఎం.బి.బి.యస్ సీట్లు సాధించడంపై యాజ మాన్యం హర్షం వ్యక్తం చేసింది. వీరిని ప్రత్యేకంగా ఎస్ఆర్ విద్యాసంస్థల చైర్మన్ ఎనగందుల వరదారెడ్డి, డైరెక్టర్స్ మధుకర్ రెడ్డి, సంతోష్ రెడ్డి, సీఈవో సురేందర్ రెడ్డి, నీట్ కోఆర్డినేటర్ సుధాకర్, డి.జీ.యంలు భగవాన్ రెడ్డి, వాసుదేవరెడ్డి, కోర్డీన్ శ్రీనివాస్ అభినంది ంచారు. ఎస్ఆర్ విద్యాసంస్థల చైర్మన్ ఎనగందుల వరదారెడ్డి ఈ సందర్భంగా మాట్లాడుతూ ఎస్ఆర్ విద్యాసంస్థలు విద్యార్థులకు ఉన్నతమైన మార్గదర్శకం చూపించడంలో అగ్రస్థా నంలో నిలిచిందన్నారు. విద్యార్థుల బంగారు భవిష్యత్‌కు బలమైన పునాదుల ను వేసిన చరిత్ర ఎస్ఆర్ విద్యాసంస్థలదని చెప్పారు. ఎస్ఆర్ అంటే ఓ నమ్మకమే కాదు భవిష్యత్‌కు భరోసా అని ఎంబీబీఎస్ సీట్లు సాధించిన విధ్యార్థులు మరోసారి నిరూపించారని కొనియాడారు. నీట్‌లో ఉన్నతమైన కోచింగ్‌తో పాటు, సీనియర్ అధ్యాపకుల వివరణాత్మక బోధన, వారాంతపు పరీక్షలు, స్టడీ అవర్స్, విద్యార్థులకు సందేహాలు నివృత్తి చేయడం వంటి కార్యక్రమాలు నిర్వహించడం వల్లే మంచి ర్యాంకులు సాధించామన్నారు. ఈ కార్యక్రమంలో జోనల్స్, డీన్స్, ప్రిన్సిపాల్స్ మరియు అధ్యాపకులతో పాటు తదితరులు పాల్గొన్నారు..

## పీఏసీ చైర్మన్ 'అరికెపూడి'కి శుభాకాంక్షలు తెలిపిన యువజన నాయకులు డి.నిఖిల్

కూకట్‌పల్లి అక్టోబర్ 16 (తెలంగాణ పత్రిక)



హ్యాట్రిక్ ఎమ్మెల్యే, పీఏసీ చైర్మన్ అరికేపూడి గాంధీని క్యాంపు కార్యాలయంలో హైదర్ నగర్ 123 డివిజన్ యువజన నాయకులు డి.నిఖిల్ మర్యాద పూర్వకంగా కలిసి గాంధీని శాలువాతో సత్కరించి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు.అనంతరం నిఖిల్ మాట్లాడుతూ, శేరిలింగంపల్లి ప్రజల ఆదరాభిమా నాలతో వరుసగా మూడుసార్లు ఎమ్మెల్యేగా విజయం సాధించి హ్యాట్రిక్ కొట్టిన అరికపూడి గాంధీ ఎల్లవేళల ప్రజలకు అందుబాటులో ఉంటూ నియోజక వర్గాన్ని అన్నిరంగాల్లో గణనీయంగా అభివృద్ధి చేస్తూ రాష్ట్రంలోనే అగ్రగామిగా నిలిపారని చెప్పారు. నిత్యం ప్రజలకు విశేషంగా సేవలు అందిస్తున్న గాంధీ ఆయురారోగ్యాలు, అష్టైశ్వర్యాలతో ఇలాంటి పుట్టినరోజు వేడుకలు మరెన్నో జరుపుకోవాలని మనస్ఫూర్తిగా కోరుకుంటున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమం లో హైదర్ నగర్ డివిజన్ కార్పొరేటర్ నార్నె శ్రీనివాసరావు, పలువురు పార్టీ నాయకులు, ప్రముఖులు, యువకులు, ఎమ్మెల్యే గాంధీ అభిమానులు పాల్గొన్నారు.ఐ

# రామప్ప ఖ్యాతిని ప్రపంచానికి చాటి చెప్పాలి

- వరల్డ్ హెరిటేజ్ వాలంటీర్ క్యాంప్‌ను సందర్శించిన మంత్రి సీతక్క.

ఏటూరునాగారం(ములుగు) అక్టోబర్ 16 తెలంగాణ పత్రిక ములుగు జిల్లా స్టాపర్

రామప్ప ఖ్యాతిని ప్రపంచానికి చాటి చెప్పాలనీ రాష్ట్ర పంచాయతీ రాజ్, గ్రామీణ అభివృద్ధి, గ్రామీణ నీటి సరఫరా, మహిళా, శిశు సంక్షేమ శాఖ మంత్రి ధనసరి అనసూయ సీతక్క అన్నారు. గురువారం వెంకటాపూర్ మండలం పాలంపేట లోని హరిత కాటేజ్ లో వరల్డ్ హెరిటేజ్ వాలంటీర్ క్యాంప్ శిక్షణలో భాగంగా గత తొమ్మిది రోజులుగా కాకతీయ హెరిటేజ్ ట్రస్ట్, తెలంగాణ టూరిజం తెలంగాణ ప్రభుత్వం సహకారంతో నడుస్తున్న ఈ శిక్షణా శిబిరాన్ని మంత్రి సీతక్క సందర్శించారు. ఈ సందర్భంగా కార్యక్రమాన్ని మంత్రి సీతక్క సందర్శించి శిక్షణ తీసుకుంటున్న వాలంటీర్స్ తో ముఖాముఖి మాట్లాడి వారి వివరాలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా మంత్రి సీతక్క కాకతీయుల చరిత్ర గురించి నిర్వహిస్తున్న ఈ కార్యక్రమానికి రాష్ట్రం, విదేశాల నుండి వచ్చిన విద్యార్థిని, విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడుతూ తన జీవితం లో ఏ విధంగా ఈ స్థితికి వచ్చాను ఇక్కడున్న ప్రాంత ప్రాముఖ్యత గురించి తెలుసుకోవడానికి వచ్చిన మీ అందరికీ అభినందనలు, మీరు ఇక్కడ నేర్చుకున్న ప్రతి అంశం





మీరు ఇక్కడి నుంచి వెళ్ళాక మీ ప్రదేశాల్లో కాకతీయుల గురించి వివరించాలని అన్నారు. ఈ సందర్భంగా ప్రొఫెసర్ పాండురంగారావు మాట్లాడుతూ వరుసగా ఇది నాలుగవసారి వరల్డ్ హెరిటేజ్ క్యాంప్ రామప్పలో నిర్వహిస్తున్నామని ప్రతి సంవత్సరం వివిధ ప్రదేశాల నుండి వివిధ దేశాల నుండి వచ్చిన విద్యార్థిని విద్యార్థులకు కాకతీయుల కళా సంపద వారసత్వం వాటిని ఎలా కాపాడు కోవడం అనే అంశాల మీద మరియు వాటి ప్రాముఖ్యతను వివరించారు. ఈ సందర్భంగా అసిస్టెంట్ టూరిజం ప్రమోషన్ ఆఫీసర్ డాక్టర్ కుసుమ సూర్య కిరణ్ మాట్లాడుతూ మంత్రి గారు పర్యాటక రంగానికి మరియు మేడారంకి ఏ విధంగా అభివృద్ధి చెందడానికి ప్రయత్నిస్తున్నారో, టూరిజం తెలంగాణ లో ఏ విధంగా అభివృద్ధి చెందుతుందో, ముఖ్యంగా యూత్‌కి ప్రజలకు పర్యాటకం ఏ విధంగా దోహద పడుతుందనే అంశాల గురించి వివరించారు. ఈ రోజు శిక్షణలో భాగంగా ప్రొఫెసర్ వెంకట్ రెడ్డి ఎన్ఐటి నుండి వచ్చి జాగ్రాఫికల్ ఇన్ఫర్మేషన్ సిస్టం మీద మరియు సమ్మక్క సారక్క ట్రైబల్ యూనివర్సిటీ వైస్ ఛాన్సలర్ వైఎల్ శ్రీనివాస్ క్యాంపుకు వచ్చి వాలంటీర్స్‌కి ముఖ్యమైన సలహాలు సూచనలు టూరిజం కల్చర్ హెరిటేజ్ గురించి వివరించారు. డాక్టర్ జి మహేష్ హెరిటేజ్ ఆఫ్ తెలంగాణ మీద ప్రసంగించారు. ఆ తర్వాత డాక్టర్ కుసుమ సూర్య కిరణ్ అసిస్టెంట్ టూరిజం ప్రమోషన్ ఆఫీసర్ తెలంగాణ టూరిజం ప్రొడక్ట్స్ తెలంగాణ టూరిజం ఏ విధంగా అభివృద్ధి చెందుతుంది తెలంగాణ టూరిజం యొక్క విశిష్టత గురించి వివరించారు. ఈ కార్యక్రమంలో కాకతీయ హెరిటేజ్ ట్రస్ట్ ట్రస్ట్ ప్రొఫెసర్ పాండురంగారావు, డాక్టర్ కుసుమ సూర్య కిరణ్, అసిస్టెంట్ టూరిజం ప్రమోషన్ ఆఫీసర్, వాలంటీర్స్, తదితరులు పాల్గొన్నారు.

## మంచుకొండ ప్రభుత్వ పాఠశాలను సందర్శించిన మైనార్టీ వెల్ఫేర్ ఆఫీసర్ మహమ్మద్ ముజాహిద్



అక్టోబర్ 16 రఘునాధపాలెం (తెలంగాణ పత్రిక)

రఘునాధపాలెం మండలం మంచుకొండ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఖమ్మం జిల్లా మైనారిటీ వెల్ఫేర్ ఆఫీసర్, స్పెషల్ ఆఫీసర్ రఘునాధపాలెం మహమ్మద్ ముజాహిద్ మధ్యాహ్నం పాఠశాలను సందర్శించి మధ్యాహ్న భోజనం పరిశీలించారు ఈ కార్యక్రమంలో స్పెషల్ ఆఫీసర్ విద్యార్థులతో కలిసి మధ్యాహ్న భోజనం చేశారు ఈ సందర్భంగా మాట్లాడుతూ మధ్యాహ్న భోజనంపై సంతృప్తి వ్యక్తం చేశారు పాఠశాలలో మధ్యాహ్న భోజనం బియ్యం మరియు ఇతర వివరాలను అడిగి తెలుసుకున్నారు ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు శ్రీమతి ఆర్. కరుణ కుమారి, ఉపాధ్యాయులు రేపాల శ్రీనివాసరావు, ఎస్కే రంజాన్ అలీ, కల్వకుంట్ల రామారావు పాఠశాల సిబ్బంది పాల్గొనడం జరిగింది.

## అంత్యక్రియలకు ఆర్థిక సహాయం

- బిఆర్ఎస్ నాయకుడు తెల్ల రవికుమార్.



కోటగిరి తెలంగాణ పత్రిక అక్టోబర్ 16.

కోటగిరి మండల కేంద్రంలో ఎస్సీ కాలనీకి చెందిన ఇందూర్ లింగమ్మ అనారోగ్యంతో మరణించడం జరిగింది. ఆమె పేద కుటుంబానికి చెందిన మహిళా కావడంతో కాలనీవాసులు రవికుమార్‌కు సమాచారం అందించడం తో వారి కుటుంబ సభ్యులకు పరామర్శించి ప్రగాఢ సానుభూతిని తెలుపుతూ బి ఆర్ ఎస్ యువ నాయకులు తెల్ల రవికుమార్ అంత్యక్రియలు కోసం ఆర్థిక సహాయాన్ని వారి కుటుంబ సభ్యులకు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఆయన వెంట కుల పెద్దలు బ్యాగరి రాములు పాల గంగారం ఇందూర్ నాగేందర్ మారుతి కాలనీ వాసులు తదితరులు ఉన్నారు.

# 18న బీసీ బంద్‌ను జయప్రదం చేయండి

- 42 శాతం రిజర్వేషన్ అమలయ్యేదాకా పోరాటం ఆపేది లేదు
- రాష్ట్ర ప్రభుత్వ నిర్లక్ష్యం, కేంద్ర ప్రభుత్వ కుట్ర వల్లే రాజ్యాధికారానికి దూరంగా బీసి లు
- భద్రాద్రి జిల్లా బీసీ జేఏసీ నాయకులు

భద్రాద్రి కొత్తగూడెం క్రైమ్ అక్టోబర్ 16 ( తెలంగాణ పత్రిక)

తెలంగాణ రాష్ట్ర బీసీ సంక్షేమ సంఘం భద్రాద్రి జిల్లా సెక్రటరీ కూడిక్యల సమ్మయ్య అధ్యక్షతన జరిగిన సమావేశంలో భద్రాద్రి జిల్లా బీసీ జేఏసీ (బీసీ జాక్) కన్వీనర్ గా కొదుమూరి సత్యనారాయణ, కో-కన్వీనర్‌గా కవుడాగాని శ్రీనివాస్ యాదవ్‌లను ఏకగ్రీవం గా ఎన్నుకున్నారు. స్టీరింగ్ కమిటీ సభ్యులు గా అంకినీడు ప్రసాద్, కూడిక్యల సమ్మయ్య, గుమలాపురం సత్యనారాయణ, కురిమెళ్ళ శంకర్, బండి రాజు గౌడ్, కుదురుపాక మీనాక్షి, భూపతి శ్రీనివాస్, తూముల శ్రీనివాస్, మహంకాళి బిక్షపతి, మాదా శ్రీరాములు కొప్పెల్లి మునిల, తాండ్ర వెంకటేశ్వర్లు లను ఎన్నుకున్నారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతు 42శాతం వాటా దక్కెవరకు తాము పోరాడ తామని, రేపటి బంద్ కు అన్నీ రాజకీయ పార్టీలతో పాటుగా, విద్యా, యువజన, వర్తక సంఘాల నుండి



మద్దతు తెలిపి ఉదయం 10 గంటలకు లక్ష్మీదేవిపల్లి మార్కెట్ యార్డ్ నుండి ప్రారంభమై పోస్ట్ ఆఫీస్ అంబేద్కర్ విగ్రహం వరకు చేపట్టిన భారీ ర్యాలీలో పాల్గొనాలని పిలుపునిచ్చారు. బిసి రిజర్వేషన్ల సాధనకు తెలంగాణ ఉద్యమ తరహాలోనే ఒక సామాజిక ఉద్యమంగా ముందుకు సాగాలని సూచించారు. బిసి బిల్లులను ఆమోదించి, రిజర్వేషన్లను అమలు చేయాల్సిన బాధ్యత కేంద్ర ప్రభుత్వంపైన ఉందని స్పష్టం చేశారు. బీసీలకు 42 శాతం రిజర్వేషన్ల అమలు జీవోతో పాటు, స్థానిక సంస్థల ఎన్నికల నిర్వహణ మీద నిన్న హైకోర్టు స్టే విధించడంతో, రిజర్వేషన్ల అమలు, స్థానిక సంస్థల ఎన్నికలు నిలిచిపోయాయి. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల వల్ల బీసిలు నష్టపోతున్నారని, గవర్నర్ దగ్గర బిల్లు ఆగిపోవడం వల్లే నేడు ఈ పరిస్థితి నెలకొందన్నారు. ఇప్పటికైనా రాష్ట్రం నుండి ప్రాతినిధ్యం వహిస్తున్న బీజేపీ ఎంపీలు, కేంద్ర మంత్రులు నైతిక బాధ్యత వహించి రాష్ట్ర ప్రభుత్వం కులగణన, సర్వే నిర్వహించి కేంద్రానికి పంపించిన బీసీలకు 42 శాతం రిజర్వేషన్ల బిల్లును అమలయ్యేలా చూడాల న్నారు. బీసీల పట్ల బీజేపీ కి చిత్తశుద్ధి ఉంటే తొమ్మి దివ షెడ్యూలులో చేర్చేందుకు రాజ్యాంగ సవరణ ద్వారా అవసరమైతే కేంద్ర ప్రభుత్వం తక్షణమే పార్లమెంటును సమావేశపరిచి, ఆ ప్రక్రియను పూర్తి చేయాలన్నారు. రిజర్వేషన్లు 50 శాతం పరిమితి పేరుతో ఏళ్ళ తరబడి బిసిల రిజర్వేషన్ పెంపు అంశాన్ని నాన్చడం ఏ మాత్రం తగదన్నారు. ఆర్థికంగా వెనుకబడిన వర్గాల(ఈడబ్ల్యూ ఎస్) రిజర్వేషన్ వర్తింపులో ఈ పరిమితిని ఇప్పటికే దాటి పోయిన విషయాన్ని పరిగణలోకి తీసుకోవాలన్నారు. గవర్నర్ వద్ద పెండింగ్ ఉన్న బిల్లులు నిర్ణీత కాలపరమితి లోగా ఆమోదం లభించకపోతే, నోటిఫై చేయవచ్చని తమిళనాడు కేసులో సుప్రీం కోర్టు ఇచ్చిన తీర్పును పరిశీలించాలన్నారు. రాష్ట్రం నుండి ప్రాతినిధ్యం వహిస్తున్న బీజేపీ కేంద్ర మంత్రులు, ఎంపీలు కేంద్రంపై ఒత్తిడి తేవడానికి ఎటువంటి ప్రయత్నమూ చేయలేదని ఆగ్రహం వ్యక్తం చేశారు.

## 18న బీసీ రిజర్వేషన్ బంద్‌కు పూర్తి మద్దతుగా బిఎస్ఎఫ్ఐ

- బి ఎస్ ఎఫ్ ఐ రాష్ట్ర ఉపాధ్యక్షులు కర్ల ప్రేమానంద్

కోదాడ : అక్టోబర్ 16 ( తెలంగాణ పత్రిక )



కోదాడ బిఎస్ఎఫ్ఐ బహుజన స్టూడెంట్స్ ఫెడరేషన్ ఆఫ్ ఇండియా ఆధ్వర్యం లో ఏర్పాటు చేసినటువంటి మీడియా సమావేశంలో స్థానిక సంస్థల ఎన్నికల నేపథ్యంలో బిసి రిజర్వేషన్‌లకు సంబంధించి 18న బంద్‌కు బిఎస్ఎఫ్ఐ బహుజన స్టూడెంట్స్ ఫెడరేషన్ ఆఫ్ ఇండియా పూర్తి మద్దతు ఇస్తున్నట్లు రాష్ట్ర ఉపాధ్యక్షులు కర్ల ప్రేమానంద్ తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ. బీసీలకు స్థానిక సంస్థల ఎన్నికల్లో 42 శాతం రిజర్వేషన్‌లు కల్పించాలని, ఎవరి జనాభా ఎంత ఉన్నారో వారికి అంతే వాట ఇవ్వాలంటూ కాన్షీరామ్ చెప్పిన విధంగా బీసీలకు రాజకీయ రిజర్వేషన్లు ఇవ్వాలని బిఎస్ఎఫ్ఐ డిమాండ్ చేస్తుందని ఈ సందర్భంగా తెలిపారు. ఈ కార్యక్రమం లో బిఎస్ఎఫ్ఐ జిల్లా నాయకులు నల్ల అఖిల్, కోదాడ నియోజకవర్గ నాయకులు హేమంత్, ప్రణీత్, శివ, సృజన్,కార్తీక్ తదితరులు ఈ మీడియా సమావేశంలో పాల్గొన్నారు.

# కాంగ్రెస్ వైఫల్యాలను ఎండగట్టిన బిజెపి నాయకులు బంగ్లా లక్ష్మి కాంత్ రెడ్డి

వనపర్తి జిల్లా ఆత్మకూర్ తెలంగాణ పత్రిక అక్టోబర్ 15



ఆత్మకూర్ మున్సిపాలిటీ కేంద్రంలో రాష్ట్ర బిజెపి కార్యవర్గ సభ్యులు బంగ్లా లక్ష్మి కాంత్ రెడ్డి విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం సంక్షేమ పథకాలను నెరవేసి అధికారంలోకి వచ్చిందని ఆయన మండిపడ్డారు రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రజలకు సంక్షేమ పథకాలను చూయించి అధికారంలోకి రాగానే వాటిని మరిచిపోయారని వారన్నారు రైతు భరోసా మహిళా సోదరులకు మహాలక్ష్మి పథక కింద 2,500 రైతన్నలకు వరి ధాన్యంపై బోనస్ ఇస్తానని కళ్యాణ్ లక్ష్మి స్కీములో తులం బంగారం వాటితో పాటు ఆరు గ్యారెంటీలను ఉట్టికెక్కించారని ఇలాంటి ప్రభుత్వాన్ని గద్దె దింపాలని అందులో భాగంగానే బిజెపి ప్రభుత్వం ప్రజల్లోకి వెళ్లి కేంద్రం నుండి వచ్చే ప్రజా సంక్షేమ పథకాలను ప్రజలందరికీ వివరించాలని వారన్నారు ప్రతి ఒక్కరు కార్యకర్త సైనికుడిలా పనిచేయాలని వారు అనంతరం నందిమల్ల గ్రామంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు దామోదర్ రెడ్డి అధ్యక్షతన 22 మంది కాంగ్రెస్ కార్యకర్తలు బిజెపి పార్టీలోకి బిజెపి కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు వారితోపాటు బిజెపి నాయకులు మంగ లావణ్య అంజి కామ భాస్కర్ వెంకటేశ్వర రెడ్డి భీమిరెడ్డి నల్లారెడ్డి ఆనందు ఎం వెంకటేశ్వర్లు రెడ్డి మస్తీపురము మణి వర్ధన్ రెడ్డి తో పాటు తదితరులు పాల్గొన్నారు.

# ముమ్మరంగా పారిశుద్ధ్య పనులు



ముధోల్:16 అక్టోబర్ (తెలంగాణ పత్రిక)

మండల కేంద్రమైన ముధోల్‌లోని ఆయా వార్డుల్లో గ్రామపం చాయతీ ఈవో ఆన్వర్‌అలీ ఆ ధ్వర్యంలో పారిశుద్ధ్య పనులను గురువారం ముమ్మరంగా చేపట్టారు. మురికి కాలువలను శుభ్రం చేసి చెత్త చెదా రాన్ని తొలగించి మట్టిని డంపింగ్ యార్డ్‌కు తరలిస్తున్నారు. ఇంటింటా వచ్చే ట్రాక్టర్ లో తడి పొడి చెత్తను వేయాలన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజలు తమ వంతు బాధ్యతగా గ్రామపం చాయతీ సిబ్బందికి సహకరిం చాలని కోరారు. చెత్తను మురుగు కాలువల్లో వేయకుండా చెత్త బండి లోనే వేయాలని సూ చించారు. ప్రజల సహకారంతో పారి శుద్ధ్య పనులను యు ద్ధ ప్రాతి పదికన పూర్తి చేయ డానికి తమ వంతుగా కృషి చేస్తామ న్నారు. ఇప్పటికే వార్డుల వారీగా మురుగు కాలువలను శుభ్రం చేసే పనులు చేపట్టడం జరిగిందని వెల్ల డించారు. ప్రజలకు ఇబ్బందులు కలగకుండా గ్రామ పంచాయతీ ఆధ్వర్యంలో పారిశుద్ధ్య పనులు చేపట్టడం జరుగుతుందన్నారు.

# చెప్యాల గ్రామ అంగన్వాడి కేంద్రంలో అన్నప్రాసన కార్యక్రమం





కొడిమ్యాల, అక్టోబర్ 15: తెలంగాణ పత్రిక.

జగిత్యాల జిల్లా కొడిమ్యాల మండలంలోని చెప్యాల గ్రామంలో ఉన్న అంగన్వాడీ కేంద్రంలో సోమవారం అన్నప్రాసన కార్యక్రమం ఘనంగా నిర్వహించబడింది. పోషణ మాసాన్ని పురస్కరించుకొని ఐసిడిఎస్ సూపర్వైజర్ సుధారాణి సూచనల మేరకు ఈ కార్యక్రమాన్ని అంగన్వాడి టీచర్ అంజలి ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా అంగన్వాడి టీచర్ అంజలి, గర్భిణీలకు ప్రోటీన్లతో కూడిన ఆహారాన్ని తీసుకోవడం ఎంత ముఖ్యమో వివరించారు. గర్భస్థ శిశువు ఆరోగ్యకరమైన ఎదుగుదలకు అవసరమైన పోషకాహార పదార్థాల పై అవగాహన కలిగించారు. కార్యక్రమంలో ఏఎన్ఎం రాజమణి, ఆశా కార్యకర్త వనిత, తల్లులు, పిల్లలు. గ్రామస్థులు పాల్గొన్నారు. అన్నప్రాసన కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహించిన ఐసిడిఎస్ ప్రాజెక్ట్ కు తల్లిదండ్రులు కృతజ్ఞతలు తెలిపారు.

# వేకువజామున వేగంగా దూసుకెళ్తున్న ఇసుక ట్రాక్టర్లు

- నిద్రపోతున్న నిఘా వ్యవస్థ అక్రమ ఇసుక రవాణాను అరికట్టేది ఎన్నడు

వీణవంక ప్రతినిధి, అక్టోబర్ 16 ( తెలంగాణ పత్రిక).



వీణవంక మండలంలోని పలు గ్రామాలలో అక్రమ ఇసుక రవాణా యేచ్చెద గా సాగుతుంది. మానేరు తీరాలైన చల్లూరు, కోర్కల్, కొండ పాక,పోతిరెడ్డిపల్లి గ్రామాలలో అక్రమ ఇసుక రవాణా మూడు పూలు, ఆరు కాయలుగా అక్రమ ఇసుక వ్యాపారం కొనసాగిస్తున్నారు. కోర్కల్ గ్రామం నుండి వరుసగా 8 ట్రాక్టర్లు గురువారం ఉదయం వేకువ జామున రయ్యమంటూ, అక్రమంగా ఇసుక ట్రాక్టర్లు వీణవంక మండల కేంద్రం నుండి కల్వల వైపు అధిక స్పీడ్ తో వెళ్లడంతో, ఉదయం పూట పొలాల కాడికి వెళ్లే రైతు సోదరులను భయభ్రాంతులకు గురి చేస్తూ వెళ్లడం చర్చనీయంగా మారింది. ఇసుక అక్రమ రవాణా దారులు హుజురాబాద్, కేశపట్నం, హనుమకొండ వరకు ఇసుక అక్రమరవాణాను కొనసాగిస్తూ, అనంతమైన ఆర్థిక లాభాలను ఆర్జిస్తున్నారు. అధికారుల నిర్లక్ష్యం కారణంగా అక్రమంగా ఇసుక రవాణా తీరలేపారు. గురువారం మిట్ట మధ్యాహ్నం సైతం రెండు ట్రాక్టర్లలో అక్రమ ఇసుక రవాణా దారులు యేచ్ఛేదగా ఇసుక రవాణాను పట్ట పగలు కొనసాగించడం కోసం మెరుపు. రెడ్డిపల్లి గ్రామ శివారులో చెక్ పోస్ట్ ఉన్నలేనట్టే అవుతుందని, మండల ప్రజలుఆరోపిస్తున్నారు. ఇప్పటికైనా అధికారులు మేల్కొని, అక్రమ ఇసుక రవాణాను అరికట్టి, ప్రకృతి వనరులను కాపాడాలని మండల ప్రజలు కోరుతున్నారు.

# పేదల జీవితాల్లో వెలుగులు నింపేలా ఇంటి కలను సాకారం చేస్తాం మంత్రి సీతక్క

ఏటూరునాగారం(ములుగు) అక్టోబర్16 తెలంగాణ పత్రిక ములుగు జిల్లా స్టాపర్:

పేదల కలల్ని సాకారం చేసేందుకు ప్రజా ప్రభుత్వం కృషి చేస్తోందని రాష్ట్ర పంచాయతీ రాజ్, గ్రామీణ అభివృద్ధి, గ్రామీణ నీటి సరఫరా, మహిళా, శిశు సంక్షేమ శాఖ మంత్రి ధనసరి అనసూయ సీతక్క అన్నారు. గురువారం ములుగు జిల్లా వెంకటాపూర్ మండల కేంద్రంలోని బీసీ కాలనీకి చెందిన ఇందిర మ్మ ఇంటి లబ్ధిదారులు బయ్యా ప్రమీల ఇందిరమ్మ ఇల్లును రాష్ట్ర పంచాయతీ రాజ్, గ్రామీణ అభివృద్ధి, గ్రామీణ నీటి సరఫరా, మహిళా, శిశు సంక్షేమ శాఖ మంత్రి ధనసరి అనసూయ సీతక్క, జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ బానోత్ రవి చందర్, మార్కెట్ కమిటీ చైర్మన్ రేగ కళ్యాణిలతో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా మంత్రి సీతక్క మాట్లాడుతూ ఇందిరమ్మ ఇళ్ల పథకం పేదల జీవనోపాధికి చిహ్నంగా నిలిచిందని మంత్రి సీతక్క అన్నారు. పేదల బాగోగుల పట్ల శ్రద్ధచూపడం అందులో భాగమని పేర్కొన్నారు. ఇందిరమ్మ ఇళ్లు అంటేనే ప్రజా ప్రభుత్వం గుర్తుకు వస్తోందని, పేద ప్రజల కలల ఇళ్ల రూపంలో



ప్రతిబింబించడానికి ఈ పథకం దోహదపడిందని మంత్రి వివరించారు. ప్రజా ప్రభుత్వమే నిజమైన రైతు–కూలీలకు అండగా నిలుస్తోందని అన్నారు. రైతును “రాజు”గా చూడాలనే సంకల్పంతోనే సన్నవరి వడ్లకు క్వింటాల్‌కు రూ.500 బోనస్ ఇస్తున్నామని తెలిపారు. తొమ్మిది నెలల వ్యవధిలోనే రూ.21 వేల కోట్లతో రెండు లక్షల లోపు ఉన్న రైతుల రుణమాఫీ చేయడం, రూ.22,500 కోట్లతో 4.5 లక్షల ఇందిరమ్మ ఇండ్లను మంజూరు చేయడం, మూడు విడతల్లో అర్హులైన ప్రతి పేద కుటుంబానికి ఇండ్లు కట్టించేందుకు చర్యలు చేపట్టామని పేర్కొన్నారు. అలాగే, 7 లక్షల కొత్త రేషన్ కార్డులు జారీ చేయడం, 17 లక్షల పాత రేషన్ కార్డుల్లో కొత్త సభ్యుల పేర్ల



నమోదు చేయడం వంటి సంక్షేమ కార్యక్రమాలు ప్రజా ప్రభుత్వమే విజయ వంతంగా అమలు చేసింద ని మంత్రి అన్నారు. రాష్ట్రంలో అభివృద్ధి, సంక్షేమం రెండూ జోడెద్దుల్లా సమపాళ్లలో ముందుకు వెళు ‌న్నాయని స్పష్టం చేశారు. గత ప్రభుత్వం ప్రజా సంక్షేమాన్ని విస్మరించి కేవలం కమిషన్‌ల కోసం కాళేశ్వరం ప్రాజెక్టుపైనే దృష్టి పెట్టిందని తీవ్రస్థాయి లో విమర్శించారు. పేదల గౌరవప్రదమైన జీవనానికి ప్రతీకగా నిలిచే ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణాన్ని పూర్తిగా విస్మరించారని ఆరోపించారు. ఈ కార్యక్రమంలో ప్రజా ప్రతినిధులు, సంబంధిత అధికారులు, గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# రేపాకలో ఉచిత నేత్ర వైద్య శిబిరం

ఇల్లంతకుంట, అక్టోబర్ 16 తెలంగాణ పత్రిక

లయన్స్ క్లబ్ ఆఫ్ కరీంనగర్ స్మార్ట్ సిటీ ఆధ్వర్యంలో ఇల్లంతకుంట మండలం రేపాక గ్రామంలో ఉచిత నేత్ర వైద్య శిబిరం నిర్వహించారు. గురువారం స్థానిక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో జరిగిన ఈ శిబిరంలో రేపాక, సోమారంపేట, కిష్టాపూర్, ఆరె పల్లె, గుండారం, తాళ్లల్లపల్లె, కల్లెపెల్లి గ్రామాల నుంచి వచ్చిన సుమారు 130 మందికి నేత్ర వైద్యులు ఉచిత కంటి పరీక్షలు నిర్వహించారు. అందులో 30 మందిని కంటి ఆపరేషన్‌కు ఎంపిక చేయగా, వారిలో 14 మందిని అదే రోజు ఉచిత వాహనంలో రేకుర్తి నేత్ర ఆసుపత్రికి తరలించారు. ఈ సందర్భంగా




లయన్స్ క్లబ్ సభ్యులు మాట్లాడుతూ “సమాజ సేవే మా లక్ష్యం. పేదలకు ఆహారం, బట్టలు, వృద్ధులకు చేతికర్రలు అందించడం, కంటి చూపు కోల్పోయిన వారికి తిరిగి చూపు అందించాలనే ఉద్దేశ్యంతో ఉచిత నేత్ర శిబిరాలు నిర్వహిస్తున్నాం” అన్నారు. “మానవ సేవే మాధవ సేవ” అనే నినాదంతో ఈ సేవా కార్యక్రమాలు నిస్వార్థంగా, పారదర్శకంగా కొనసాగి స్తున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో లయన్స్ క్లబ్ ఆఫ్ కరీంనగర్ స్మార్ట్ సిటీ ఎఫ్‌డబ్ల్యూసీ బి. సరళ, ఆర్‌సి సంపత్ కుమారి, అధ్యక్షులు పాత కిరణ్ కుమార్ రెడ్డి, ఉపాధ్యక్షులు మారం ప్రశాంత్, కార్యదర్శి రొండ్ల ప్రభాకర్ రెడ్డి, కోశాధికారి టి. నాగశేషు, సభ్యులు మంద విష్ణువర్ధన్ రెడ్డి, ఒంటెల సత్యలక్ష్మి, ఒంటెల రాఘవేందర్ రెడ్డి, కామిరెడ్డి సదా శివ రెడ్డి, గన్ను రాజిరెడ్డి, ఉమ్మెంతల శ్రీనివాస్ రెడ్డి, రేకుర్తి నేత్ర వైద్యశాల వైద్య నిపుణులు చింతల ప్రభాకర్ తదితరులు పాల్గొన్నారు.

# పెబ్బేరు మండలంలో బాలల పరిరక్షణ కమిటీ ఏర్పాటు

- రూరల్ డెవలప్మెంట్ సొసైటీ ఆధ్వర్యంలో కార్యక్రమం

తెలంగాణ పత్రిక వనపర్తి జిల్లా అక్టోబర్ 16:

సుప్రీంకోర్టు తీర్పు ప్రకారం బాల బాలికలను రక్షించడంలో భాగంగా వనపర్తి జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి ఆదేశాల మేరకు రూరల్ డెవలప్మెంట్ సొసైటీ వారి ఆధ్వర్యంలో పెబ్బేరు మండల కేంద్రంలోని ఎంపీడీఓ కార్యాలయంలో మండల స్థాయి బాలల పరిరక్షణ కమిటీ వెయ్యడం జరిగింది. ఈ సందర్భం గా ఎంపీడీఓ మాట్లాడుతూ, సమాజంలో బాలల హక్కులు కాపాడటం ప్రతి ఒక్కరి బాధ్యత అని, బాల కార్మికత్వం, బాల వివాహాలు, బాలల పై హింస వంటి సమస్యలను నిర్మూలించేందుకు కమిటీ చురు కుగా పనిచేయాలని సూచించారు. రూరల్ డెవల



ప్మెంట్ సొసైటీ ప్రతినిధులు మాట్లాడుతూ, ఈ కమిటీ ద్వారా గ్రామ స్థాయిలో అవగాహన కార్యక్రమాలు నిర్వహించి, ప్రతి బాలుడు సురక్షితమైన వాతావరణం లో చదువుకుంటూ ఎదగేలా చర్యలు తీసుకుంటామని తెలిపారు. పెబ్బేరు మండలోని అన్ని గ్రామాలలో గ్రామ బాలల పరిరక్షణ కమిటీలు వేయాలి అన్ని సూచించారు. ఎక్కడైనా అనాథగా బాలబాలికలు ఉన్నట్లు గుర్తించిన బాల్యవివాహాలు చేస్తున్నట్లు ప్రోత్సహించనా వారి పై కఠినంగా చర్యలు ఉంటాయని, ఎవరరైనా చిన్నారుల పట్ల చట్టవ్యతి రేకమైన పనులు చేయిస్తున్నట్లు భావిస్తే వెంటనే చైల్డ్ హెల్ప్ లైన్ నెంబర్ 1098, లేదా పోలీస్ -100 లేదా సంబంధించిన అధికారులకు తేలియచేయాలని ఆర్డిఎస్ సోషల్ మోబిలిజర్ ముబీన్ తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల ఎంపీడీఓ ఆర్.రోజా, ఎంఈ ఓ జయరాములు, ఎస్సై దివ్య, ఐసీడీఎస్ సూపర్ వైసర్ లక్ష్మీ నారాయనమ్మ, మెడికల్ ఆఫీసర్ ప్రవళిక ,వివిధ గ్రామాల పంచాయతీ కార్యదర్శులు, పాల్గొన్నారు.

# 18న జరిగే బీసీ బందుకు బి.ఆర్.ఎస్ పార్టీ సంపూర్ణ మద్దతు

- మాజీ ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్ రెడ్డి ..
- బీసీలను మరోసారి మోసం చేసిన కాంగ్రెస్ పార్టీ..
- రేవంత్ సర్కార్ ఇచ్చిన జీవో 9 ను కొట్టేసిన సుప్రీంకోర్టు ..
- కాంగ్రెస్ పార్టీకి బీసీలపైన ఉన్నది కపట ప్రేమ మాత్రమే.
- బి ఆర్ ఎస్ పార్టీ రాష్ట్ర సీనియర్ నేత మాజీ శాసనసభ్యులు పెద్ది సుదర్శన్ రెడ్డి.

నర్సంపేట అక్టోబర్ 16 తెలంగాణ పత్రిక

కాంగ్రెస్ పార్టీకి బీసీల పైన ఉన్నది కపట ప్రేమ మాత్రమే పెద్ది సుదర్శన్ రెడ్డి, బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర సీనియర్ నేత ,మాజీ శాసనసభ్యులు..ఈ సందర్భంగా మాట్లాడుతూ....అసెంబ్లీ ఎన్నికలకు ముందు కామారెడ్డి డిక్లరేషన్ పేరుతో బీసీలకు 42 శాతం రిజర్వేషన్లను అమలు చేస్తామని మేనిఫెస్టోలో హామీ ఇచ్చిన కాంగ్రెస్ పార్టీ నేడు ఆ హామీని నిలబెట్టుకోలేక బీసీలను మోసం చేస్తుంది. బీసీ లకు రాజకీయ, విద్య, ఉద్యోగ అవకాశాలలో 42 శాతం రిజర్వేషన్ అమలుపైన కాంగ్రెస్ పార్టీకి చిత్తశుద్ధి లేదు..రేవంత్ సర్కార్ కపట



ప్రేమను బీసీల పైన చూపిస్తూ 42 శాతం రిజర్వేషన్ అందకుండా రాజ్యాంగ విరుద్ధంగా జీవోలను ,ఆర్డినెన్స్ లను, చట్టాలను చేస్తూ బీసీలను నయవంచనకు గురిచేస్తుంది, హైకోర్టులో రాష్ట్ర ప్రభుత్వం ఇచ్చిన జీవో 9 పైన స్టే విధించినది, ఈ జీవో సుప్రీంకోర్టులో చెల్లదని తెలిసి కూడా సుప్రీంకోర్టును ఆశ్రయించడం కాంగ్రెస్ పార్టీ బీసీలను మోసం చేయడమే. బీహార్ రాష్ట్రంలో జరిగే ఎన్నికల కోసం హైకోర్టు,సుప్రీం కోర్టులలో చేల్లని జీవోలను తీసుకువచ్చి రాజకీయ లబ్ధి కోసం ప్రయత్నం చేస్తున్న కాంగ్రెస్ పార్టీ నిజస్వరూపాన్ని తెలంగాణ బీసీ సమాజం గమనిస్తున్నది..దేశంలో ప్రధాన ప్రతిపక్ష నేత హెూదాలో ఉన్న రాహుల్ గాంధీ ,కాంగ్రెస్ పార్టీ పార్లమెంటులో బిసి రిజర్వేషన్ చట్టం తీసుకురావాలని కేంద్ర ప్రభుత్వాన్ని గట్టిగా నిలదీయడం లేదు, ఒక్క రోజుకూడా పార్లమెంటును స్తంభింప చేయలేదు..రాష్ట్రంలో మాత్రం స్థానిక సంస్థల ఎన్నికలలో బీసీలకు 42 శాతం రిజర్వేషన్ల కోసం హడావుడి చేస్తున్నట్టు నటిస్తున్నా కాంగ్రెస్. రాష్ట్రంలో, కేంద్రంలో అధికారంలో ఉన్న రెండు జాతీయ పార్టీలు కాంగ్రెస్ బీజేపీ కుట్రల వలనే నేడు బీసీలకు రిజర్వేషన్ ఫలాలు అందడం లేదు..కాంగ్రెస్ పార్టీ బీసీలకు చేస్తున్న మోసాన్ని ఎండగడుతూ ఈనెల 18న బీసీ సంఘాల ప్రతినిధులు ఇచ్చిన బంద్‌కు బిఆర్ఎస్ పార్టీ మద్దతు తెలియజేస్తున్నది. నియోజకవర్గంలోని బిఆర్ఎస్ పార్టీ శ్రేణులు ఈ బంద్ కార్యక్రమంలో ప్రత్యక్షంగా పాల్గొని 42 శాతం బీసీ రిజర్వేషన్ల అమలుకు కాంగ్రెస్ పార్టీ పైన పోరాటం చేయాలని పిలుపునిచ్చారు.

Editor, Printer, publisher and owned by B. VENKATESHAM, printed at RAMANI WEB OFFSET PRINTERS, H. NO. 8-82/11/1,Auto Nagar, village Bommakal, Mdl and District :Karimnagar -500001. Telangana state, published at H. NO. 9-10/7A Krishna nagar, Bommakal village Mdl and district Karimnagar 505001,Telangana state, Editor :B. VENKATESHAM Cell :8341110143

# భూ పంచాయతీలో పోలీసుల జోక్యం

- కేసు పెట్టడానికి వెళ్లిన బాధిత వృద్ధుడినే "నిందితుడివి" అంటూ ముద్ర.!
- నాపై నా భార్యపై ఎస్సీ ఎస్టీ కేసు ఎలా పెడతారు.?
- డీజీపీ మాటలకు విరుద్ధంగా చిన్నగూడూరు ఎస్సై దుస్సాహసం

డోర్నకల్, అక్టోబర్ 16 (తెలంగాణ పత్రిక)



"పోలీసులు ప్రజలకు రక్షణకవచం కావాలి, భూవివాదాల్లో జోక్యం చేసుకోవద్దు" అంటూ రాష్ట్ర డీజీపీ, మహబూబాబాద్ ఎస్పీ అనేకసార్లు హెచ్చరిస్తూ వచ్చారు. అయితే ఆ ఆదేశాలు చిన్నగూడూరు పోలీస్ స్టేషన్ గేటు దాటకుండానే ఆగిపోయినట్లు అనిపిస్తోంది. ప్రజల న్యాయం కోసం ఉండాల్సిన పోలీస్ స్టేషన్ ఇప్పుడు భూదందా కేంద్రంగా మారిందని స్థానికులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. లంచం ఇచ్చి కేసు రైతుపై రౌడీ పాలసీ! భూ వివాదంలో న్యాయం కోసం పోలీస్ స్టేషన్‌ను ఆశ్రయించిన రైతు నీలం శంకరయ్య (67) ం కేసులు పెట్టించబడిన బాధితుడిగా, అవమానానికి గురైన వృద్ధుడిగా మారిపోయారు. చిన్న గూడూరు మండల కేంద్రంలో 3,4 సర్వే నెంబర్లు మొత్తం 33 గుంటల భూమిలో నేనే పని చేస్తే నా భూమి మీద కొంతమంది బినామీ హక్కుదారులు స్థానిక ఎస్సై వారి నుంచి లంచం తీసుకొని నా మీదే ఎస్సీ, ఎస్టీ కేసు పెట్టించారు. నేను పిటిషన్ ఇచ్చి 'రిటర్న్ పిటిషన్ ఇవ్వండి' అంటే ఎస్సై ప్రవీణ్ కుమార్ 'ఇవ్వను, ఏం చేసుకుంటావో చేసుకో' అంటూ దురుసుగా మాట్లాడారు," అని శంకరయ్య ఆవేదన వ్యక్తం చేశారు. దరఖాస్తు ఇచ్చి సుమారు ఆరు నెలలు గడిచినా ఇప్పటివరకు ఎలాంటి చర్య తీసుకోలేదని, పైగా "రిసీవ్డ్" ఇవ్వమంటే కూడా ఇవ్వలేదని ఆయన తెలిపారు. "న్యాయం కోసం వెళ్లినా, న్యాయం అడిగిన నన్నే నిందితుడిని చేశారు," అంటూ ఆవేదన వ్యక్తం చేశారు. న్యాయం కోరిన వృద్ధుడికి పోలీస్ స్టేషన్‌లో అవమానం! "పోలీస్ స్టేషన్‌లో 'నువ్వు నిందితుడివి, కూర్చోవడానికి అర్హుడు కాదు' అంటూ ఫ్రెండ్లీ పోలీసింగ్ విధానానికి మచ్చ తెస్తూ 67 ఏళ్ల వృద్ధుణ్ణి నిలబెట్టి అమర్యాదగా ప్రవర్తించారు. నా వయసు,స్థితి పరిగణనలోకి తీసుకోకుండా ఎస్సై ప్రవీణ్ కుమార్ దురుసుగా ప్రవర్తించారు.అని ఈ వ్యవహారాన్ని చిత్రీకరిద్దామని నా ఫోన్ తీయగా గుంజి కొట్టడానికి కూడా ప్రయత్నించారు," అని బాధితుడు తీవ్ర ఆవేదనకు లోనయ్యాడు. నా పై నా భార్యపై ఎస్సీ ఎస్టీ కేసు ఎలా పెడతారు.? "నా భూమిలో చట్టబద్ధంగా ఇంటిని నిర్మాణం చేస్తుంటే కొందరు బినామీలు పిల్లర్లను కూలగొట్టారు. నేను ఇచ్చిన ఫిర్యాదుపై పోలీసులు ఎలాంటి చర్యలు తీసుకోలేదు. చివరికి న్యాయం కోసం కోర్టు ద్వారా ప్రైవేట్ కేసు వేయాల్సి వచ్చింది," అని కన్నీరు పెట్టుకున్నారు శంకరయ్య. తన మాటలు వినకపోవడానికి కారణం కూడా స్పష్టమేనన్నారు. "తనకి పడని వారు అంటే కొందరు బినామీ హక్కుదారులే పోలీసుల వద్ద మద్దతు పొందుతున్నారు. నేను వారితో వాదన చేసినా, ఎస్ఐ మాత్రం వారివైపు నిలబడ్డాడు," అని ఆరోపించారు. అయితే ఇంతకీ ఆగకుండా, అదే కేసులో తన మీద, తన భార్య మీద కూడా ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ కేసు పెట్టారని ఆయన తెలిపారు. "ఎస్సై ప్రవీణ్ కుమార్ రెడ్డి కూడా అక్రమార్కులతో చేతులు కలిపాడు. నా భూమిని లాక్కోవడమే అసలు లక్ష్యం," అని ఆయన వేదన వ్యక్తం చేశారు. భార్య ఆసుపత్రిలో ఉన్నా కేసు..! ఆలస్యంగా వెలుగులోకి వచ్చిన ఘటన! "గొడవ జరిగిన రోజున నా భార్య కంటి సమస్యతో ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నారు. అది నిర్ధారించే హాస్పిటల్ డాక్యుమెంట్లు కూడా నా వద్ద ఉన్నాయి. అయినా మాపైనే కేసు పెట్టారు," అని శంకరయ్య వేదనతో మీడియాకు చూపించారు. ఈ ఘటన నెలల క్రితమే చోటుచేసుకున్నప్పటికీ, భయంతో, బాధతో బయటకు చెప్పలేకపోయానని తెలిపారు. ఇప్పుడే ఈ ఘటన ఆలస్యంగా వెలుగులోకి వచ్చింది, అని ఆయన వివరించారు. పోలీసులే రక్షకులా..? లేక నిందితుల కవచమా..? న్యాయం కోసం పోలీస్ స్టేషన్ చుట్టూ తిరిగిన వృద్ధ రైతుని నిందితుడిగా మార్చడంపై ప్రజల్లో తీవ్ర ఆగ్రహం వ్యక్తమవుతోంది. "న్యాయం కోసం వెళ్లినవాడే నిందితుడవుతాడా..? దాడి చేసినవారు మాత్రం స్వేచ్ఛగా తిరగాలా..?" అని స్థానికులు ప్రశ్నిస్తున్నారు. నిందితుడు తప్పు చేశానని పోలీస్ స్టేషన్లో ఒప్పుకున్న నో కేస్! "తన



ఇంటి పిల్లర్లను కూల్చిన నిందితుడు రణా కు వచ్చి అమీన్ సాబ్ ముందే నేనే పిల్లర్లు ను జెసిబి తో కూల్చిన ఏం చేస్తావో చేసుకో అని అన్నా అతనిపై ఎలాంటి కేసు లేదు. పైగా అతని కారు ఎక్కించి ఇంటికి సగనంపాడు ఎస్సై ప్రవీణ్ కుమార్ రెడ్డి. అని బాధితుడు తీవ్ర విమర్శలు చేశారు. నిందితుడు బయట తిరుగుతున్నారు, న్యాయం కోరినవారిపైనే కేసులు!' అని రైతు శంకరయ్య ప్రశ్నిస్తున్నారు." 'నా పేరు ఎస్పీకి చెప్పావు కదా' ఎస్సై శంకరయ్యను బెదిరింపులు! " నిన్ను అన్న మాటలన్నీ ఎస్పీకి చెప్పావు కదా? ఎస్పీకి ఇచ్చిన దరఖాస్తులో అన్నీ రాశావు కదా? నువ్వు ఇచ్చిన దానిమీద నేను కేసు చేయను ం నువ్వేం చేసుకుంటావో చేసుకో! నా మీదనే నువ్వు దరఖాస్తు ఇస్తావా?" అంటూ ఎస్సై ప్రవీణ్ కుమార్ పోలీస్ స్టేషన్‌లోనే దురుసుగా మాట్లాడారని శంకరయ్య ఆవేదన వ్యక్తం చేశారు. ఫిర్యాదులు.. స్పందన లేదు! నీలం శంకరయ్య పలు మార్గాల్లో అధికారులకు ఫిర్యాదులు చేసినప్పటికీ ఇంతవరకు ఎటువంటి స్పందన రాలేదని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. "పోలీసులే నిందితులను కవచంగా నిలిస్తే, రైతు న్యాయం ఎక్కడ పొందాలి..?" అని ప్రశ్నించారు. స్థానిక రైతు సంఘాలు, ప్రజా సంఘాలు ఎస్సై ప్రవీణ్ కుమార్‌పై దర్యాప్తు జరిపించి, కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తున్నాయి. "డీజీపీ ఆదేశాలను తుంగలో తొక్కుతూ వ్యవహరిస్తున్న ఇలాంటి అధికారులపై చర్యలు తీసుకోకపోతే ప్రజల్లో పోలీస్ వ్యవస్థపై నమ్మకం పూర్తిగా చెదిరిపోతుంది," అని మండిపడుతున్నారు.

## ఉచిత గాలికుంటు నివారణ టీకాల కార్యక్రమాన్ని ఆకస్మికంగా తనిఖీనిర్వహించిన జిల్లా పశుసంవర్ధక శాఖ అధికారి డాక్టర్ రామారావు రాథోడ్

బోథ్ నియోజకవర్గ ప్రతినిధి-తెలంగాణ పత్రిక-అక్టోబర్ 16 :-

ఉచిత గాలికుంటు నివారణ టీకాల కార్యక్రమంలో భాగంగా ఇచ్చోడ మండలంలోని గుబ్బ గ్రామాన్ని ఆకస్మికంగా తనిఖీ చేసి కార్యక్రమ వివరాలను మండల పశువైద్యాధికారిని అడిగి తెలుసుకోవడం జరిగింది అదేవిధంగా గ్రామంలో గల పశువులన్నిం టికీ కూడా తప్పనిసరిగా గాలికుంటు నివారణ టీకాలతో పాటు ప్రతి పశువుకు కూడా తప్పనిసరిగా ఆధార్ చెవిపోగును కూడా వేయించు కోవాలని



రైతులందరికీ తగు సూచనలు చేయడం జరిగింది. అదే విధంగా గ్రామంలో దండారీ కార్యక్రమం కూడా ఉండడం వల్ల గ్రామస్తుల ఆహ్వానం మేరకు దండారీ కార్యక్రమంలో కూడా పాల్గొని వారికి కూడా శుభాకాంక్షలు తెలుపుతూ పాడి పంటలతో ఈ సంవత్సరం కూడా రైతులందరూ కూడా సంతోషంగా, ఆనందంగా మరియు సుభిక్షంగా ఉండాలని మరియు ఇట్టి కార్యక్రమంలో మండల పశువైద్యాధికారి డాక్టర్ గోవింద్ నాయక్, పశు సహాయకురాలు సంధ్యతో పాటు పశువైద్య సిబ్బంది రమేష్, శేఖర్, గంగయ్యతో పాటు రైతు సోదరులందరూ కూడా పాల్గొన్నారు.

## గర్భిణులు పోషకాలు ఉన్న ఆహారాన్ని తీసుకోవాలి సిడిపిఓ

మఠంపల్లి అక్టోబర్ 16(తెలంగాణ పత్రిక)

గర్భిణీ స్త్రీలు ఎక్కువ పోషకాలు ఉన్న ఆహార పదార్థాలను తీసుకోవాలని హుజుర్ నగర్ సిడిపిఓ వెంకట లక్ష్మీ కోరారు. సూర్యాపేట జిల్లా మఠంపల్లి మండలంలోని బక్కమంతుల గూడెం సెక్టార్ పరిధిలో ఉన్న కొత్త దొనబండ తండా అంగన్వాడి కేంద్రంలో అంగన్వాడీ టీచర్ సంతోషి కుమారి ఆధ్వర్యంలో పోషణ మాసం కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా సిడిపిఓ మాట్లాడుతూ అన్ని పోషక విలువలతో కూడిన తక్కువ ఖర్చుతో ఎక్కువ పోషకాలున్న ఆహార పదార్థాలు అయిన పండ్లు, పాలు, గుడ్లు, మొలకెత్తిన గింజలు, జొన్న రొట్టెలు,



ఆకు కూరలు,కూరగాయలు ప్రతి నిత్యము మనం తీసుకునే ఆహారంలో ఉండేలా చూసుకో వాలని అన్నారు. ప్రతినిత్యం ఎదుగుతున్న పిల్లలు,గర్భిణీ స్త్రీలు కడుపులో ఉన్న బిడ్డకు,తనకు ఎక్కువ మోతాదు లో పోషకాలున్న ఆహారాన్ని తీసుకోవాలని సూచించారు. ప్లాస్టిక్ వాడకాన్ని తగ్గించాలని, ప్లాస్టిక్ వలన కూడా చాలా అనారోగ్యా నికి గురవు తున్నామని పోషణ ఆరోగ్యం మీద అవగాహన కల్పించి,పోషణ మాసం పైన ప్రతిజ్ఞ చేయించారు. ఈ కార్యక్రమంలో ఏసిడిపిఓ శ్రీలిఖిత, ఐసిడిఎస్ సూపర్ వైజర్ నిర్మల, మాజీ సర్పంచ్ విజయబాల నాయక్,కార్యదర్శి నరేష్, ప్రాథమిక పాఠశాల ఉపాధ్యాయులు, బక్కమంతుల గూడెం సెక్టార్ పరిధిలో అంగన్వాడీ టీచర్లు, ఎఎన్ఎమ్‌లు, ఆశా కార్యకర్తలు, గర్భిణీ స్త్రీలు, మహిళలు తదితరులు పాల్గొన్నారు.

## మృతురాలి కుటుంబానికి 50 కేజీల బియ్యం అందజేత

- గూడూరు మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు బొల్లికొండ మధు గౌడ్

పెద్ద గూడూరు/ కొత్తగూడ/ గంగారం:- అక్టోబర్ 16. (తెలంగాణ పత్రిక ప్రతినిధి)



మహబూబాబాద్ జిల్లా, గూడూరు మండల కేంద్రం పరిధిలోని పొనుగోడు గ్రామానికి చెందిన, సొల్లేటి వెంకటేశ్వర్లు భార్య సొల్లేటి కళమ్మ, ఇటీవల అనారోగ్యం తో మృతి చెందగా, వారి కుటుంబాన్ని పరామర్శించి తన ప్రగాఢ సానుభూతి తెలిపి, వారి చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించి, తన వంతుగా 50 కేజీల బియ్యం అందించిన, గూడూరు మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు బొల్లికొండ మధు గౌడ్. తనతో పాటుగా గూడూరు మండల ఎస్సీ సెల్ అధ్యక్షుడు ముత్యం లక్ష్మీ నారాయణ, మేడి ప్రవీణ్, శ్రీరాముల కొండయ్య, నలమాస శ్రీను, పోతరాజు బాలకట్టయ్య, మంగ కట్టయ్య, కుండె బీరయ్య, ముదురు పురుషోత్తం, ఇందిరమ్మ కమిటీ సభ్యులు కాలే శ్రీశైలం, పబ్బ సూర్య ప్రకాష్, మంగ దేవేందర్, బుర్ర సుధీర్, దాసరి లింగమూర్తి, షాబోద్దీన్, నన్నెసాబ్, పోతరాజు రాజు, బుర్ర వంశీ, పాషా, తదితరులు పాల్గొన్నారు.

## బీసీలకు 42శాతం రిజర్వేషన్ అమలుకై పార్లమెంటులో చట్టం అమలు చెయ్యాలి

- కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు తుమ్మల శ్రీనివాస్.

తెలంగాణ పత్రిక వలిగొండ మండలం అక్టోబర్ 16.



యాదాద్రి భువనగిరి జిల్లా వలిగొండ మండల పరిధిలోని నర్సాయిగూడెం గ్రామంలో తుమ్మల శ్రీనివాస్ మీడియాతో మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం దేశ అత్యున్నత న్యాయస్థానం సుప్రీంకోర్టులో లీవ్ పిటిషన్ వేయగా సుప్రీంకోర్టు ధర్మాసనం లీవ్ పిటిషన్ కొట్టివేయడం బీసీల హక్కులను కాలరా యడమేనని కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు తుమ్మల శ్రీనివాస్ తుమ్మల శ్రీనివాస్ ఆవేదన వ్యక్తం చేశారు. బీసీలు దేశ జనాభాలో ఎంత శాతం వారికి అంత శాతం హక్కులు రావాల్సి ఉందని, బిజెపి ప్రభుత్వం కావాలనే ద్వంద నీతితో బీసీలకు 42 శాతం రిజర్వేషన్ అమలు కాకుండా కుట్రలు పన్నుతుందని ఆయన విమర్శించారు. బీసీల రిజర్వేషన్ అమలు పై స్టే విధించడం బీసీల మనో భావాలను దెబ్బతీయట మేనని ఆయన అన్నారు. భేషరతుగా బీసీలకు 42 శాతం రిజర్వేషన్ అమలుకై పార్లమెంట్‌లో చట్టం తీసుకువచ్చి శాశ్వతంగా అమలు చేయాలని మీడియాతో మాట్లాడినారు.

## ప్రైవేట్ స్కూల్‌లో ఎల్కేజీ విద్యార్థిపై టీచర్ దాడి పేరెంట్స్ ఆగ్రహం



తెలంగాణ పత్రిక వనపర్తి జిల్లా అక్టోబర్ 16:

పెబ్బేర్ పట్టణ కేంద్రంలో ఒక ప్రైవేట్ స్కూల్‌లో షాకింగ్ ఘటన చోటు చేసుకుంది. అదే స్కూల్‌లో ఎల్కేజీ చదువుతున్న చిన్నారి దేవాన్ష్‌పై టీచర్ మమత విచక్షణా రహితంగా దాడి చేసినట్టు బాలుడి తల్లిదండ్రులు ఆరోపించారు. చిన్నారిని నిర్దయగా కొట్టడం చూసి ఇతర విద్యార్థులు కూడా భయాందోళనకు గురయ్యారని సమాచారం. పసిపిల్లల పై ఇలాంటి హింస ఎలా చేస్తారు? అంటూ బాధిత తల్లిదండ్రులు తీవ్రంగా ఆగ్రహం వ్యక్తం చేశారు. వెంటనే ఈ ఘటనపై జిల్లా విద్యాశాఖ అధికారులు దృష్టి సారించి, టీచర్ మమతతో పాటు స్కూల్ నిర్వహణపై కఠిన చర్యలు తీసుకోవాలని వారు డిమాండ్ చేశారు. స్థానికులూ ఈ ఘటనపై తీవ్రంగా స్పందిస్తూ, పిల్లల భద్రతకు ప్రైవేట్ స్కూల్‌లలో తగిన చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు.

## ప్రభుత్వం వేసిన లీవ్ పిటిషన్ సుప్రీంకోర్టు కొట్టివేయడం బీసీలు హక్కులను కోల్పోవడమే.

- కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు మాజీ ఎంపీటీసీ రేకుల ప్రభాకర్ గౌడ్

తెలంగాణ పత్రిక వలిగొండ మండలం అక్టోబర్ 16.



యాదాద్రి భువనగిరిజిల్లా వలిగొండ మండల పరిధిలోని టేకుల సోమవారం గ్రామంలో మీడియాతో మాట్లాడుతూ బీసీలకు 42శాతం రిజర్వేషన్ అమలుకై హైకోర్టులో స్టే విధించగా రాష్ట్ర ప్రభుత్వం దేశ అత్యున్నత న్యాయస్థానం సుప్రీంకోర్టులో లీవ్ పిటిషన్ వేయగా సుప్రీంకోర్టు ధర్మాసనం లీవ్ పిటిషన్ కొట్టివేయడం బీసీల హక్కులను కాలరాయడమేనని కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు రేఖల ప్రభాకర్ ఆవేదన వ్యక్తం చేశారు. బీసీలు దేశ జనాభాలో ఎంత శాతం వారికి అంత శాతం హక్కులు రావాల్సి ఉందని, బిజెపి ప్రభుత్వం కావాలనే ద్వంద నీతితో బీసీలకు 42 శాతం రిజర్వేషన్ అమలు కాకుండా కుట్రలు పన్నుతుందని ఆయన విమర్శించారు. బీసీల రిజర్వేషన్ అమలు పై స్టే విధించడం బీసీల మనోభావాలను దెబ్బతీయటమేనని ఆయన అన్నారు. భేషరతుగా బీసీలకు 42 శాతం రిజర్వేషన్ అమలుకై పార్లమెంట్ లో చట్టం తీసుకువచ్చి శాశ్వతంగా అమలు చేయాలని మీడియాతో మాట్లాడి నారు.

## మాజీ పాక్స్ CO భోజన్న ఆరోగ్య పరిస్థితి అడిగి తెలుసుకున్నా బోథ్ ఎమ్మెల్యే అనిల్ జాదవ్



బోథ్ నియోజకవర్గ ప్రతినిధి-తెలంగాణ పత్రిక-అక్టోబర్ 16 :-

ఆదిలాబాద్ జిల్లా బోథ్ నియోజకవర్గం ఇచ్చోడ మండలంలోని బోరిగామా గ్రామానికి చెందిన మాజీ పాక్స్ సి ఓ భోజన్న అదిలాబాద్ జిల్లా కేంద్రంలోని గజనంద్ హాసుపత్రిలో ఓపెన్ స్టార్ శాస్త్ర చికిత్స చేసుకోగా ఆసుపత్రిని సందర్శించి బోజన్న ఆరోగ్య పరిస్థితి డాక్టర్ కి అడిగి తెలుసుకున్న బోథ్ ఎమ్మెల్యే అనిల్ జాదవ్ వీరితో పాటు వివిధ మండలాల నాయకులు కార్య కర్తలు అభిమానులు తదితరులు ఉన్నారు.

తెలంగాణ పత్రిక
TELANGANA PATRIKA TELUGU DAILY
తెలుగు దిన పత్రిక

## ఘనంగా క్రెడాయ్ జగిత్యాల అధ్యక్షుడు అడువాల లక్ష్మణ్ జన్మదిన వేడుకలు



**జగిత్యాల టౌన్, అక్టోబర్ 16, (తెలంగాణ పత్రిక):**

జగిత్యాల తాజా మాజీ మున్సిపల్ చైర్ పర్సన్ ఆడవాల జ్యోతి ఆధ్వర్యంలో క్రెడాయ్ జగిత్యాల అధ్యక్షుడు అడువాల లక్ష్మణ్ జన్మదిన వేడుకలు గురు వారం ఘనంగా నిర్వహించారు. తన నివాసంలో కేక్ కట్ చేశారు. ఈ సందర్భంగా మాజీ చైర్ పర్సన్ అడవాల జ్యోతి కేక్ తినిపించి శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం జగిత్యాల మండల రాజకీయ నాయకులు, శ్రేయోభి లాషులు, పద్మశాలి కుల బాంధవులు, 36 వార్డు స్థానికులు, ప్రజలు శు భాకాంక్షలు తెలియజేశారు. అధ్యక్షుడు లక్ష్మణ్ మాట్లాడుతూ అమ్మవారి దయతోని జగిత్యాల ప్రజల ఆశీస్సులతోని పద్మశాలి కుల బాంధవుల అండదండలతో నా వంతు ప్రజలకు కృషి చేస్తానని అన్నారు. జన్మదిన శు భాకాంక్షలు తెలిపిన ప్రజలకు, మిత్రులకు ధన్యవాదాలు తెలిపారు. స్థానికులు మాట్లాడుతూ రాజకీయంగా మరింత ఉన్నత శిఖరాలకు చేరుకుని జగిత్యాల ప్రాంత ప్రజానీకానికి విశేష సేవలు అందించాలని కోరారు.

## వడ్ల తరలింపు కోసం ట్రాక్టర్లను అనుమతించాలి

- తాహసిల్దార్ మార్కెట్ కమిటీ చైర్మన్ లకు వినతి పత్రం అందజేత
- శ్రీరామ టాక్టర్ యూనియన్ అధ్యక్షులు గంట శ్రీనివాస్ ఆధ్వర్యంలో





**గంభీరావుపేట తెలంగాణ పత్రిక అక్టోబర్ 16**

రాజన్న సిరిసిల్ల జిల్లా గంభీరావుపేట మండల కేంద్రంలోని శ్రీరామ ట్రాక్టర్ యూనియన్ అధ్యక్షులు గంట శ్రీనివాస్ ఆధ్వర్యంలో తన సభ్యులతొ కలసి తహసిల్దార్ మారుతి రెడ్డికి వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ కోమిరిశెట్టి విజయ తిరుపతి ఐకెపి సెంటర్ ఇంచార్జ్‌లకు గతంలో మాదిరిగా యధా విధిగా ట్రాక్టర్లను నడపడం కోసం వినతి పత్రం అందించారు అనంతరం వారు మాట్లాడుతూ టాక్టర్ యూనియన్ లో సభ్యులు అందరూ కూడా రైతు కుటుంబానికి చెందిన వారే ఉన్నారు వడ్ల తరలింపును మా యూనియన్ వారికె అవకాశం కల్పించాలని మా యూనియన్ ప్రభుత్వాన్ని అధికారులను కోరుచున్నాము.

## ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణంలో జాప్యం వద్దు



**సదాశివనగర్, అక్టోబర్16(తెలంగాణ పత్రిక):**

ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణ పనులను వేగంగా పూర్తి చేయాలని సదాశివనగర్ ఎంపీడీవో సంతోష్ కుమార్ అధికారులను ఆదేశించారు. ఇళ్ల నిర్మాణ పనుల పురోగతి పై గురువారం మండల పరిషత్ కార్యాలయంలో సంబంధిత అధికారులతో, ఇందిరమ్మ కమిటీ సభ్యులతో సమీక్ష సమావేశం నిర్వహిం చారు. ఈ సందర్బంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన ఇందిరమ్మ ఇళ్ల పథకానికి అర్హులైన లబ్ధిదారులు పిల్ల నిర్మాణం త్వరగా పూర్తి చేయాలని సూచించారు.నిర్మాణంలో ఉన్న ఇళ్లకు నిధులు అవసరం ఉంటే ఐకెపి ద్వారా మంజూరు చేయడం జరుగుతుందని అన్నారు. ఇసుక సమస్యల కొరకు తహసిల్దార్ అనుమతి తీసుకోవాలని కోరారు.ఇళ్ల నిర్మాణాలు గ్రామ స్థాయి లో అధికారులు ఇందిరమ్మ ఇళ్ల కమిటీ సభ్యులతో సమన్వయంతో పని చేయాలన్నారు. గ్రామాల్లో ఇప్పటివరకు చేపట్టిన నిర్మాణాలు త్వరగా పూర్తి చేయని యెడల దరఖాస్తు చేసుకున్న ఇతర లబ్ధిదారులకు కేటాయించడం జరుగుతుందని సూచించారు. ఈ కార్యక్రమంలో తహసిల్దార్ సత్య నారాయణ, ఎంపీఓ సురేందర్ రెడ్డి, ఐకేపీ సీసీ అంజయ్య, పంచాయతీ కార్య దర్శులు, ఇందిరమ్మ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

## బీసీల 42 శాతం రిజర్వేషన్ల పై హైకోర్టు ఇచ్చిన స్టే కు 18ను నిరసనగా రాష్ట్ర బంద్

- బీసీ రిజర్వేషన్లు సాధించుకొని తీరుతాం..
- అన్ని సంస్థలు రాష్ట్ర బంద్ కు సహకరించాలి.

**సిరిసిల్ల ప్రతినిధి, అక్టోబర్ 16, తెలంగాణ పత్రిక**

బీసీలకు 42 శాతం రిజర్వేషన్లపై హైకోర్టు ఇచ్చిన స్టేకు నిరసనగా ఈ నెల 18న రాష్ట్ర బంద్ నిర్వహిస్తున్నట్లు బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర అధికార ప్రతినిధి పర్ష హన్మాండ్లు తెలిపారు. ఈ బంద్ను జయప్రదం చేయాలని ఆయన ప్రజలను, సంస్థలను కోరారు. గురువారం రోజున సిరిసిల్ల ప్రెస్ క్లబ్లో పర్ష హన్మాండ్లు ఆధ్వర్యంలో బీసీ, ఎస్సీ, ఎస్టీ, మైనార్టీ సంఘాలతో అఖిలపక్ష సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో ఈనెల 18న జరిగే రాష్ట్ర బంద్కు అన్ని ప్రజా సంఘాలు మద్దతు తెలియజేశాయి. ఈ సందర్భంగా బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర అధికార ప్రతినిధి పర్ష హన్మాండ్లు మాట్లాడుతూ రాష్ట్రవ్యాప్తం గా 18న జరిగే రాష్ట్ర బంద్ కు బీజేపీ, బీఆర్ఎస్, టీజేఎస్, సీపీఐ, సీపీఎం, సీపీఐ (ఎంఎల్ న్యూడెమో క్రసీ), ఎంఆర్పీఎస్ సంఘాలు సంపూర్ణ మద్దతు



ప్రకటించాయని తెలిపారు. అందులో భాగంగా రాజన్న సిరిసిల్ల జిల్లా కేంద్రంతో పాటు జిల్లా వ్యాప్తంగా ఈ బంద్కు అంబేద్కర్ సంఘాలు, అన్ని బీసీ కుల సంఘాలు, ఎమ్మార్పీఎస్, అన్ని రాజకీయ పార్టీలు మద్దతు తెలిపాయని ఆయన వెల్లడించారు. శనివారం రోజు జరిగే బంద్కు రాజన్న సిరిసిల్ల జిల్లా కేంద్రంతోపాటు జిల్లా వ్యాప్తంగా అన్ని మండలాలలో ప్రైవేటు, ప్రభుత్వ పాఠశాలలు, కళాశాలలు, మిగతా విద్యాసంస్థలు, ఆర్టీసీ, హెూటల్స్, అన్ని వ్యాపార సంస్థలు మూసివేసి సహకరించాలని అఖిలపక్ష ప్రతినిధులు పిలుపు నిచ్చారు. అగ్రవర్ణాలకు తాము వ్యతిరేకం కాదని, ఒకరిద్దరు అగ్రవర్ణ వ్యక్తులు కేసు వేయడం వలన బీసీల నోటికాడి ముద్దను ఎత్తుకుపోయే ప్రమాదం ఏర్పడిందన్నారు. అటువంటి వ్యక్తుల వలన సమాజం లో కులాల మధ్య విద్వేషాలు ఏర్పడతాయన్నారు. అటువంటి వ్యక్తులను ఆ కుల సమాజం నియంత్రించాలని ప్రతినిధులు పిలుపునిచ్చారు. హైకోర్టు, సుప్రీంకోర్టులో వేసిన కేసులను వెంటనే ఆ వ్యక్తులు ఉపసంహరించు కోవాలని డిమాండ్ చేశారు. రిజర్వేష న్లు సాధించు కునే వరకు జేఏసీగా ఏర్పడి పోరాటం చేయాలని, ఉద్యమ బాట పట్టాలని ఈ సమావేశంలో తీర్మానిం చారు. ఈ సమావేశంలో జేఏసీ ప్రతినిధులు కత్తెర దేవదాస్, బొజ్జ కనకయ్య, బొప్పు దేవయ్య, చొక్కాల రామ్, బిక్షపతి, మల్లేశం, అంజయ్య లతో పాటు నాయకులు తడుక కమలాకర్, కందుకూరి రామా గౌడ్, బండారి బాల్ రెడ్డి, బోయిన శ్రీనివాస్, తోట్ల మల్లేశం యాదవ్, కంచర్ల రాజు, చొక్కి కైలాసం, ఇల్లంతకుంట తిరుపతి, కుసుమ ప్రభాకర్, బూర ఆంజనేయులు తదితరులు పాల్గొన్నారు.

## తెలంగాణ గ్రామపంచాయతీ యూనియన్ 5వ రాష్ట్ర మహాసభల పోస్టర్ విడుదల

**తెలంగాణ పత్రిక, మంచిర్యాల అర్సీ, అక్టోబర్ 16:**

జన్నారం మండలం, పొనకల్ గ్రామపంచాయతీ ఆవరణలో తెలంగాణ గ్రామపంచాయతీ ఎంప్లాయిస్ అండ్ వర్కర్స్ యూనియన్ (CITU) రాష్ట్ర ఐదవ మహాసభల పోస్టర్‌ను CITU ఆధ్వర్యంలో విడుదల చేశారు. ఈ మహాసభలు 2025 అక్టోబర్ 24, 25 తేదీలలో మహబూబ్ నగర్ జిల్లా కేంద్రంలో నిర్వహిం చబడతాయి. ప్రధాన డిమాండ్లు మరియు విమర్శలు యూనియన్ ఈ క్రింది డిమాండ్లు మరియు విమర్శల ను ప్రధానంగా లేవనెత్తింది కనీస వేతనం: కార్మికుల కు కనీస వేతనం రూ. 26 వేలు చెల్లించాలని యూనియన్ డిమాండ్ చేసింది. ప్రభుత్వ వైఫల్యం: గ్రామపంచాయతీ కార్మికుల సమస్యలను పరిష్కరిం



చటంలో ప్రభుత్వాలు విఫలమయ్యాయని విమర్శిం చింది. ఐక్య పోరాటం:కార్మికుల సమస్యల పరిష్కారం కోసం ఐక్య పోరాటాలతో తగిన బుద్ధి చెప్పుదాం అని పిలుపునిచ్చింది. మహా సభల ఉద్దేశ్యం మరియు పిలుపు CITU మండల కన్వీనర్ కామ్రేడ్ అంబటి లక్ష్మణ్ మాట్లాడుతూ,మహాసభల్లో కార్మికుల సమస్యల న్నీ చర్చించి భవిష్యత్తు కార్యచరణ రూపొందించు కోవడం జరుగుతుందని తెలిపారు. ఈ సభను విజయవంతం చేయడానికి కార్మికులందరూ హాజరు కావాలని ఆయన విజ్ఞప్తి చేశారు. కార్యక్రమంలో పాల్గొన్నవారు పోస్టర్ విడుదల కార్యక్రమంలో గ్రామ పంచాయతీ ఎంప్లాయిస్ అండ్ వర్కర్స్ యూనియన్ కార్మిక నాయకులు పాల్గొన్నారు. వారిలో కామ్రేడ్ ధూమాల రవి (మండల కార్యదర్శి), డి సుధాకర్ (మండల అధ్యక్షులు), డి. కాంతయ్య (సలహా దారులు), మరియు జె.పోసిలింగు, కే సురేష్, బి రత్నయ్య, ఓ శ్రీనివాస్, డి దాస్,కే లచ్చన్న, నరసయ్య తదితరులు ఉన్నారు.

## ఫ్లాగ్ డే వారోత్సవాలు ఘనంగా నిర్వహించాలి

- ప్రజాసేవలో అమరులైన జిల్లా పోలీసుల జ్ఞాపకార్థం పలు కార్యక్రమాలు
- ఫ్లాగ్ డే (పోలీసు అమరవీరుల సంస్మరణ దినోత్సవం) సందర్భంగా పలు ప్రజాహిత కార్యక్రమాల వివరాల విడుదల.
- ప్రతి సంవత్సరం జిల్లా వ్యాప్తంగా అక్టోబర్ 21న ఫ్లాగ్ డే ను ఘనంగా నిర్వహించడం ఆనవాయితీ.
- జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్ .

**అక్టోబర్ 16, (తెలంగాణ పత్రిక)**

ఆదిలాబాద్ జిల్లా వ్యాప్తంగా సంఘవిద్రోహ శక్తులతో పోరాడి అమరులైన పోలీసుల జ్ఞాపకార్థం ప్రతి సంవత్సరం నిర్వహించే ఫ్లాగ్ డే (పోలీసు అమరవీరుల దినోత్సవం) ను ఈ సంవత్సరం ఘనంగా నిర్వహించుకోవాలని జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్ ఐపిఎస్ పిలుపునిచ్చారు. జిల్లావ్యాప్తంగా ఉన్న పోలీసు కార్యాలయాలలో మరియు ప్రజల సమక్షంలో ఫ్లాగ్ డే (అమరవీరుల) వారోత్సవాలను ఘనంగా నిర్వహించాలని తెలిపారు. ఈ సందర్భంగా పలు ప్రజాహిత కార్యక్రమాల కు సంబంధించి వివరాలను విడుదల చేయడం జరిగింది. ఈ ప్రజాహిత కార్యక్రమాలలో ప్రజలు విద్యార్థులు పెద్ద ఎత్తున పాల్గొని ఫ్లాగ్ డే ను విజయవంతం చేయాలని తెలిపారు.

**అక్టోబర్ 21, ఫ్లాగ్ డే (పోలీసు అమరవీరుల దినోత్సవం).**

అక్టోబర్ 21న స్థానిక పోలీసు హెడ్ క్వార్టర్స్ నందు అమరవీరుల స్థూపం వద్ద జిల్లా ప్రభుత్వ యంత్రాంగం ప్రజాప్రతి నిధులు స్థానిక ప్రజలు కలిసి ఘనంగా నివాళులర్పించే కార్యక్రమం, ఈ కార్యక్రమానికి జిల్లా కలెక్టర్ మరియు జిల్లా ఎస్పీ, ఇతర శాఖల ఉన్నతాధికారులు, ప్రజా ప్రతినిధులు పాల్గొని అమరవీరుల స్థూపం వద్ద నివాళులర్పిస్తారు. ముఖ్య అతిథులుగా పాల్గొంటున్న అమరవీరుల కుటుంబ సభ్యులకు అత్యంత గౌరవంతో ఆహ్వానించి, బహుమతుల ప్రధానం చేయడం జరుగుతుంది.

**మెగా రక్తదాన కార్యక్రమం.**

జిల్లా పోలీసులు మరియు ప్రజల సహకారంతో ఈనెల 22వ తారీకున స్థానిక పోలీసు హెడ్ క్వార్టర్స్ పరేడ్ మైదానం నందు భారీ ఎత్తున మెగా రక్తదాన కార్యక్రమాన్ని ఏర్పాటు చేయనున్నట్లు, ప్రజలు, యువకులు పెద్ద ఎత్తున పాల్గొని విజయవంతం చేయాలని కోరారు.

**ఓపెన్ హౌస్ కార్యక్రమం.**

ఈనెల 23వ తారీఖున ఉదయం పోలీస్ హెడ్ క్వార్టర్స్ నందు ఓపెన్ హౌస్ కార్యక్రమం నిర్వహించబడును.

జిల్లా వ్యాప్తంగా ఉన్న ప్రభుత్వ ప్రైవేటు, పాఠశాలల, కళాశాలల విద్యార్థులకు పోలీసులు వినియోగించే ఆయుధాలు, చేయు విధులు, అత్యవసర పరిస్థితుల్లో చేయవలసిన అంశాలపై, పోలీసులు చేసిన ప్రతిభ, తదితర అంశాలపై విద్యార్థులకు అవగాహన కల్పించడం. ప్రతి పోలీస్ స్టేషన్లో మండలల వారీగా విద్యార్థులను పోలీస్ స్టేషన్కు ఆహ్వానించి పోలీస్ స్టేషన్ నిర్వహణపై అవగాహనను కల్పించడం జరుగుతుంది.

**సైకిల్ ర్యాలీ**

అమరవీరులను స్మరించుకుంటూ జిల్లా పోలీసులు ఈనెల 23వ తారీఖున సాయంత్రం ఆదిలాబాద్ పట్టణంలో భారీ ఎత్తున సైకిల్ ర్యాలీ నిర్వహించడం జరుగుతుందని, ప్రజలు, విద్యార్థులు, యువకులు పెద్ద ఎత్తున పాల్గొని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు.

పట్టణంలోని ప్రధాన కూడళ్ల వద్ద అమరవీరుల చిత్రపటాల ఏర్పాటు.

వారోత్సవాలు మొదలు నుండి పూర్తి అయ్యేవరకు ఆదిలాబాద్ జిల్లాలోని ప్రధాన కూడళ్ల వద్ద అమరవీరుల చిత్రపటాలను ఏర్పాటుచేసి జిల్లా ప్రజలకు వారి



ప్రాణత్యాగాలను స్మరించుకోవడం జరుగుతుందని తెలిపారు.

**షార్ట్ ఫిలిం, ఫోటోగ్రఫీ పోటీలు.**

జిల్లాలోని విద్యార్థిని విద్యార్థులు యువత ఔత్సాహిక ఫోటోగ్రాఫర్లకు, మరియు వీడియో గ్రాఫర్లకు, చిన్న డైరెక్టర్లకు, ప్రజలందరికీ పోలీసులు చేసిన సేవలకు సంబంధించిన ఫోటోలు లేదా, రోడ్డు ప్రమాదాలు సైబర్ నేరాలు కమ్యూనిటీ పోలీసింగ్ మూఢనమ్మకాలు ఇతర సామాజిక రుగ్మతలు అత్యవసర పరిస్థితుల్లో పోలీసుల స్పందన ప్రకృతి వైపరీత్యాలలో పోలీసులు చేసే సేవ, ఇతర పోలీసు కీర్తి ప్రతిష్టలను పెంపొందించే అంశాలపై మూడు నిమిషాలకు తగ్గకుండా షార్ట్ ఫిలిం వీడియోలను రూపొందించాలని, ఉత్తమ మొదటి మూడు ఫోటోలను మరియు వీడియోలను జిల్లా స్థాయిలో బహుమతిని ప్రధానం చేస్తూ రాష్ట్రస్థాయికి ఎంపిక చేసి రాష్ట్రస్థాయి పోటీల్లో పాల్గొనే విధంగా అర్హత లభిస్తుందని తెలియజేశారు. ఈ ఫోటోలను మరియు వీడియోలను ఈనెల 23 తారీకు లోగా వివరాలతో సహా జిల్లా పోలీసు కార్యాలయంలో ఎన్ఐబి మరియు ఐటి కోర్ కార్యాలయంలో అందించాలని సూచించారు.

**విద్యార్థులకు వ్యాసరచన పోటీలు**

పాఠశాల విద్యార్థిని విద్యార్థులకు 3 భాషలలో తెలుగు, ఇంగ్లీష్, ఉర్దూలలో

అంశం డ్రగ్స్ నిర్వహణ : నివారణలో పోలీసుల పాత్ర మరియు విద్యార్థులు డ్రగ్స్ నుండి ఎలా దూరంగా ఉండగలరు.

డ్రగ్స్ మేనన్స్: రోల్ అఫ్ పోలిస్ ఇన్ ప్రెవేంటింగ్ అండ్ హౌ స్టూడెంట్స్ కెన్ స్టే అవే ఫ్రొం డ్రగ్స్

1.కింద ఇవ్వబడిన లింక్‌పై క్లిక్ చేసి పాల్గొనండి.
2.మీ పేరు, విద్యార్హత మరియు ఇతర వివరాలు నమోదు చేయండి.
3.వ్యాసాన్ని పేపర్‌పై రాసి, దానిని చిత్రం (ఇమేజ్) లేదా పిడిఎఫ్ ఫార్మాట్‌లో (500 పదాలు మించకూడదు) అప్‌లోడ్ చేసి సబ్మిట్ చేయండి.

అనే అంశంపై మూడు భాషలలో మొదటి మూడు బహుమతులను విడివిడిగా అందజేయడం జరుగుతుందని అదేవిధంగా రాష్ట్ర స్థాయికి ఎంపిక చేయడం జరుగుతుందని తెలిపారు.

**5కే రన్ పరుగు కార్యక్రమం**

24 వ తారీఖున ఉదయం ఆదిలాబాద్ పట్టణంలో దాదాపు 2000 మంది విద్యార్థులతో భారీ ఎత్తున 5కే రన్ (పరుగు) కార్యక్రమం నిర్వహించబడును దీనికి ప్రజలు విద్యార్థిని విద్యార్థులు పెద్ద ఎత్తున పాల్గొని విజయవంతం చేయాలని జిల్లా ఎస్పీ పిలుపునిచ్చారు.

# కమ్యూనిస్టుల పోరాట ఫలితమే శ్రీరామ్ సాగర్ రెండవ దశ నిర్మాణం

- శ్రీరామ్ సాగర్ రెండవ దశకు మాజీ పార్లమెంటు సభ్యులు కమ్యూనిస్టు నేత భీమిరెడ్డి నరసింహారెడ్డి పేరు పెట్టాలి.
- రామ్ రెడ్డి దామోదర్ రెడ్డి పేరు పెడతామని ముఖ్యమంత్రి ప్రకటించిన ప్రకటనను వెంటనే వెనక్కి తీసుకోవాలి.
- సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు మట్టిపల్లి సైదులు డిమాండ్

మోతె అక్టోబర్ 16 తెలంగాణ పత్రిక



శ్రీరామ్ సాగర్ రెండో దశ నిర్మాణం చేపట్టాలని కమ్యూనిస్టు పార్టీ ఆధ్వర్యంలో అనేక ప్రజా పోరాటాలు జరిగాయని, ఆ పోరాటంలో మిర్యాల గూడ మాజీ పార్లమెంటు సభ్యుడిగా కమ్యూనిస్టు నాయకుడుగా ఉన్న భీమ్ రెడ్డి నరసింహారెడ్డి విశేష కృషి చేశారని శ్రీరామ్ సాగర్ రెండవ దశ కు భీమ్ రెడ్డి నరసింహారెడ్డి పేరు పెట్టాలని సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు మట్టిపల్లి సైదులు ఆదివారం ఒక ప్రకటనలో డిమాండ్ చేశారు. అధికారం ఉన్నదని నెపంతో కమ్యూనిస్టుల పోరాటాన్ని భీమ్ రెడ్డి నరసింహారెడ్డి త్యాగాన్ని విస్మరించిన రాష్ట్ర ముఖ్య మంత్రి రేవంత్ రెడ్డి ఆ ప్రాజెక్టు కోసం ఎలాంటి పోరాటం చేయని రామ్ రెడ్డి దామోదర్ రెడ్డి పేరు పెట్టడంలో అర్థం లేదన్నారు. కమ్యూనిస్టు పార్టీల ఆధ్వర్యంలో దశాబ్దాలుగా పోరాటం చేయడం మూలంగా అప్పటి ముఖ్యమంత్రి వైయస్ రాజశేఖర్ రెడ్డి ఎస్ ఆర్ ఎస్ పి ప్రాజెక్టు ద్వారా తుంగతుర్తి సూర్యాపేట ప్రాంతాలకు సాగు తాగు నీరు అందిస్తే ఈ ప్రాంతం సస్యశ్యామలమై రైతులు సంతోషంతో వ్యవసాయాన్ని కొనసాగిస్తారని అన్నారు. స్వర్గీయ భీమిరెడ్డి నరసింహారెడ్డి తాను ఎంపీగా ఉన్న సందర్భంలో అనేకసార్లు పార్లమెంటులో తన గొంతు ని వినిపించడం జరిగిందన్నారు. పార్లమెంటులో, ప్రజా క్షేత్రంలో అనేక పోరాటాలు సిపిఎం పార్టీ నిర్వహించిందన్నారు. ఈ ప్రాజెక్టు కోసం వామపక్షాలు ముఖ్యంగా సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో అనేకసార్లు శ్రీరాంసాగర్ రెండవ దశ నిర్మాణాన్ని పూర్తి చేయాలని రాష్ట్రవ్యాప్తంగా ధర్నాలు రాస్తా రోకో లు చేయడం జరిగిందన్నారు. అందుకే శ్రీరామ్ సాగర్ రెండో దశ నిర్మాణం చేపట్టడంలో కమ్యూనిస్టుల పాత్ర మరువలేనిదని దానికి నాయకత్వం వహించిన భీమిరెడ్డి నరసింహారెడ్డి పేరును నామకరణం చేయాలని కోరారు. గత టిఆర్ఎస్ ప్రభుత్వం భీమ్ రెడ్డి నరసింహా రెడ్డి పేరు పెడతామని చెప్పి మోసం చేసిందన్నారు. ఈరోజు తుంగతుర్తి లో జరిగిన రామ్ రెడ్డి దామోదర్ రెడ్డి సంతాప సభకు విచ్చేసిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చే కాంగ్రెస్ పార్టీకి చెందిన మాజీ మంత్రి దామోదర్ రెడ్డి పేరు పెట్టాలనడం దురదృష్టకరమని విమర్శించారు.

# ఘనంగా సంఘతన్ శ్రీజన్ అభియాన్ కార్యక్రమం

తెలంగాణ పత్రిక, కుత్బుల్లాపూర్, అక్టోబర్ 16:



ఏఐసీసీ ఆదేశాల మేరకు తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా జరుగుతున్న శ్రీజన్ అభియాన్ కార్యక్రమంలో భాగం గా మేడ్చల్-మల్కాజిగిరి జిల్లా, కుత్బుల్లాపూర్ నియోజకవర్గం బహదూర్‌పల్లిలో కాంగ్రెస్ కార్యకర్తల సమావేశాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు సింగిరెడ్డి హరివర్ధన్ రెడ్డి నియోజకవర్గ ఇంచార్జ్ కోలన్ హనుమంత్ రెడ్డి అధ్వర్యంలో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఏఐసీసీ అబ్సర్వర్ డా.అంజలి నింబాల్కర్, టీపీసీసీ అబ్సర్వర్ సింగాపురం ఇందిరా హాజరయ్యారు. ఈ సందర్భంగా కార్యకర్తలను ఉద్దేశించి కోలన్ హనుమంత్ రెడ్డి మాట్లాడుతూ "ఏఐసీసీ అధ్యక్షులు మల్లికార్జున ఖర్గే, కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ ఆదేశాల మేరకు సీనియర్ నాయకుల, కార్యకర్తల మనోభావాలను పరిగణనలోకి తీసుకొని జిల్లా అధ్యక్షుల ఎంపిక జరుగుతున్నదంటే అది కాంగ్రెస్ పార్టీకి గర్వకారణం" అని పేర్కొన్నారు. "కార్యకర్తలు అందరూ సమిష్టిగా పని చేస్తూ రాబోయే రోజుల్లో పార్టీని మరింత బలోపేతం చేయాలి" అని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో మాజీ టీపీసీసీ ప్రధాన కార్యదర్శి నర్సారెడ్డి భూపతిరెడ్డి, మాజీ శాసన సభ్యులు కూన శ్రీశైలం గౌడ్, జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ బొంగునూరి శ్రీనివాస్ రెడ్డి, బి బ్లాక్ అధ్యక్షులు బండి శ్రీనివాస్ గౌడ్, మాజీ జిల్లా పరిషత్ వైస్ చైర్మన్ బొంగునూరి ప్రభాకర్ రెడ్డి, జిల్లా మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు లక్ష్మి, సీనియర్ నాయకులు సొంటిరెడ్డి పున్నారెడ్డి, బొంగునూరి కిషోర్ రెడ్డి, కందడి శివా రెడ్డి, అవిజే జేమ్స్, దమ్మని శ్రవణ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# హుజూరాబాద్‌లో అంబేద్కర్‌కు వినతి పత్రం

- బీసీలకు 42శాతం రిజర్వేషన్ అంశంపై హుజురాబాద్ లో అంబేద్కర్ విగ్రహానికి వినతి.
- హుజురాబాద్ నియోజకవర్గ అధ్యక్షులు పంజాల తిరుపతి గౌడ్.

హుజురాబాద్ అక్టోబర్ 16 (తెలంగాణ పత్రిక)



హుజురాబాద్ చౌరస్తాలో గల అంబేద్కర్ విగ్రహానికి వినతి పత్రం అందజేసి వినూత్న నిరసన తెలియ జేశారు.

బీసీలకు 42శాతం రిజర్వేషన్ అంశం పై హుజురాబాద్ లో అంబేద్కర్ విగ్రహానికి వినతి పత్రం అందజేసి నిరసన తెలియజేసిన బీసీ ఆజాది ఫెడరేషన్ కరీంనగర్ జిల్లా అధ్యక్షులు శ్రీనివాస్ చిలుక మారి, రాష్ట్ర అధికార ప్రతినిధి ఇప్పకాయల సాగర్, బీసీ సిటిజన్ ఫోరం రాష్ట్ర అధ్యక్షులు చందుపట్ల జనార్ధన్ మాట్లాడుతూ.. బీసీలకు 42 శాతం రిజర్వేషన్ అంశం పై బీసీ ఆజాద్ ఫెడరేషన్ జిల్లా అధ్యక్షులు చిలుకమారి శ్రీనివాస్ ఆధ్వర్యంలో హుజురాబాద్ చౌరస్తాలో గల అంబేద్కర్ విగ్రహానికి వినతి పత్రం అందజేసి వినూత్న నిరసన తెలియ జేశారు. అలాగే వారు మాట్లాడుతూ.. రిజర్వేషన్లు ఎవరు ఇచ్చే భిక్ష కాదు. ఇది మా హక్కు తెలంగాణ రాష్ట్రంలో 42శాతం బీసీ రిజర్వేషన్ రక్షించుకోటమే కోసం ఈ నెల18న పల్లె పల్లె కదులుతూ, గ్రామాలు కదులుతూ, బిసి జేఏసీ ఇచ్చిన బందును విజయవంతం చేస్తూ కుల సంఘాలు పూర్తి మద్దతు ఇచ్చి బీసీ రిజర్వేషన్ ఆపడం ఎవరి తరం కాదు అని నిరూపించాలి అన్నారు. బీసీలను కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు నేటికీ మోసం చేస్తూనే ఉన్నాయ న్నారు. బీసీల పై ఎన్నికల సమయంలో మాత్రమే కపట ప్రేమలు చూపించి బీసీల ఓట్లు దండుకుంటాయని తప్ప బీసీలకు రాజ్యాంగపరంగా దక్కాల్సినటువంటి రిజర్వేషన్లు వచ్చికానే స్థానిక సంస్థల ఎలక్షన్లు నిర్వహించాలని అన్నారు. బీసీ సిటిజన్స్ ఫోరం రాష్ట్ర అధ్యక్షులు చందుపట్ల జనార్ధన్, ప్రధాన కార్యదర్శి సందెల వెంకన్న, ఉప్పు శీనన్న, మార్త రవీందర్, బీసీ ఆజాద్ ఫెడరేషన్ నియోజకవర్గ అధ్యక్షులు పంజాల తిరుపతి గౌడ్, చిట్టంపల్లి నాగరాజు, కందుకూరి భాస్కర్, జూపాక శివమణి, గోస్కుల మధుకర్, చంద్రావు, తదితరులు పాల్గొన్నారు.

# పెండింగ్ ఓటర్ దరఖాస్తులను సత్వరమే పరిష్కరించాలి






- రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి సుదర్శన్ రెడ్డి.
- ఓటరు జాబితా సంబంధించి పలు అంశాలపై జిల్లా కలెక్టర్లతో వీడియో సమావేశం ద్వారా సమీక్షించిన సీఈఓ.

ఏటూరునాగారం(ములుగు) అక్టోబర్16 తెలంగాణ పత్రిక ములుగు జిల్లా స్టాపర్:

పెండింగ్ ఓటర్ దరఖాస్తులను సత్వరమే పరిష్కరిం చాలని రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి సి.సుదర్శన్ రెడ్డి అన్నారు. జిల్లా కలెక్టర్లతో గురువారం రాష్ట్ర సీఈఓ సుదర్శన్ రెడ్డి, ఓటర్ జాబితా సంబంధించి పలు అంశాల పై వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్షించారు. కలెక్టరేట్ వీడియో కాన్ఫరెన్స్ హాలు నుంచి జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్. ఆర్డీఓ వెంకటేష్‌తో కలిసి ఈ వీడియో కాన్ఫరెన్స్‌లో పాల్గొన్నారు. బూత్ స్థాయి అధికారుల నియామకం, నూతన ఓటర్లకు ఓటర్ కార్డుల పంపిణీ వంటి పలు అంశాలపై కలెక్టర్‌లకు సీఈఓ పలు సూచనలు చేశారు. ఈ సందర్భంగా రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి సి. సుదర్శన్ రెడ్డి మాట్లాడుతూ ఓటర్ జాబితా సంబంధించి పెండింగ్ దరఖాస్తులు ఎక్కడైనా ఉంటే కలెక్టర్లు ప్రత్యేక శ్రద్ధ పెట్టి వెంటనే పరిష్కరించాలని అన్నారు. ఎన్నికల కమీషన్ జారీ చేసిన మార్గదర్శకాల ప్రకారం పెండింగ్ ఫారం 6, 7, 8 దరఖాస్తులకు సంబంధించి, నోటీస్ పీరియడ్ జారీ చేసిన 7 రోజుల లోగా పరిష్కరించాలని అన్నారు. జిల్లాలో ప్రతి పోలింగ్ బూత్ కు బూత్ స్థాయి అధికారి (బి.ఎల్.ఓ.) నియామకం పూర్తి కావాలని, బిఎల్ఓ లకు ఐడి కార్డులు జారీ చేయాల ని అన్నారు. నూతన ఓటర్లకు ఓటర్ ఐడి కార్డుల పంపిణీ ప్రక్రియ త్వరితగతిన పూర్తి చేయాలని అన్నారు. వీసీ అనంతరం జిల్లా కలెక్టర్ అధికారుల తో మాట్లాడుతూ స్పెషల్ ఇంటెన్సీవ్ రివిజన్ 2002 లో పేరు నమోదు కాకుండా మిస్ అయిన ఓటర్లు జిల్లాలో ఎంతమంది ఉంటారో పరిశీలించి నివేదిక తయారు చేయాలని అన్నారు. స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ క్యాటగిరి బి, సి, డి ఫీల్డ్ లెవల్ పరిశీలించి రికన్సైల్ చేసుకోవాలని అన్నారు. ఈ సమావేశంలో కలెక్టరేట్ ఎన్నికల విభాగం అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## అంగన్వాడి మరిపెడ ప్రాజెక్ట్ నూతన కమిటీ ఎన్నిక



డోర్నకల్ అక్టోబర్ 16 (తెలంగాణ పత్రిక)

మహబూబాబాద్ జిల్లా మరిపెడ ప్రాజెక్టు అంగన్వాడీ యూనియన్ కమిటీ ఏకగ్రీవంగా ఎన్నికైంది. బుధవారం మరిపెడ మండల కేంద్రంలోని ఆడిటోరియంలో 4 మండలాలకు సంబంధించి అంగన్వాడీ టీచర్స్ అండ్ హెల్పర్ యూనియన్ మరిపెడ ప్రాజెక్టు అధ్యక్షురాలిగా లలిత, కార్యదర్శిగా జ్యోతి, కోశాధికారిగా మూల జ్యోతి, ఉపాధ్యక్షురాలుగా ఉమా, సహాయ కార్యదర్శి గా మంజుల, గౌరవ అధ్యక్షురాలుగా లీలాబాయి, సలహాదారుగా కలమ్మ ,పుష్ప, సోషల్ మీడియా కన్వీనర్గా కవిత, ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు.

## విఎస్‌టి స్నేహపురి కాలనీలలో జ రోడ్డు నిర్మాణ పనులను పరిశీలించిన కార్పొరేటర్ శాంతి సాయి జన్ శేఖర్



మేడ్చల్ జిల్లా ప్రతినిధి ఉప్పల్ అక్టోబర్ 16 తెలంగాణ పత్రిక

సుమారు 20లక్షల రూపాయల వ్యయంతో వి ఎస్ టి కాలనీ స్నేహపూర్ కాలనీలలో జరుగుతున్న రోడ్డు నిర్మాణ పనులను కార్పోరేటర్ శాంతి సాయి జెన్ శేఖర్ పర్యవేక్షించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఏ ఈ వినీత్ వర్క్ ఇన్స్పెక్టర్ విజయకుమార్ బి ఆర్ ఎస్ నాయకులు సాయి చంద్ర శేఖర్ సువర్ణ సుగుణాకర్ రావు వాసు రోహిత్ బాబర్ సంతోష్ తదితరులు పాల్గొన్నారు.

## జూబ్లీహిల్స్ ఉప ఎన్నికలు శ్రీనగర్ కాలనీలో ఉప్పల్ బిఆర్ఎస్ సీనియర్ నాయకులు పిల్లి నాగరాజు ప్రచారం



మేడ్చల్ జిల్లా ప్రతినిధి / ఉప్పల్ అక్టోబర్ 16 తెలంగాణ పత్రిక

జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల ప్రచారంలో భాగంగా శ్రీనగర్ కాలనీ ఎన్నికల ఇన్చార్జ్ ఉప్పల్ శాసనసభ్యులు బండారి లక్ష్మారెడ్డి ఆదేశాల మేరకు బీఆర్ఎస్ పార్టీ బలపరిచిన అభ్యర్థి మాగంటి సునీత గోపీనాథ్ గెలుపు కోసం శ్రీనగర్ కాలనీలో మల్లాపూర్ కార్పొరేటర్ పన్నాల దేవేందర్ రెడ్డి అలాగే హౌసింగ్ బోర్డ్ కార్పోరేటర్ జెరిపోతుల ప్రభుదాస్ ఉప్పల్ బిఆర్ఎస్ సీనియర్ నాయకులు పిల్లి నాగరాజ్ ముదిరాజ్ శ్రీనగర్ కాలనీలో బీఆర్ఎస్ పార్టీ కారు గుర్తుకి ఓటు వేసి భారి మెజారిటీతో గెలిపించాలని ఇంటింటా ప్రచారం చేసి ఓటు అభ్యర్థించడం జరిగినది.

## న్యూ భరత్ నగర్ నూతన సంక్షేమ సంఘంను సన్మానించిన ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి



మేడ్చల్ జిల్లా ప్రతినిధి / ఉప్పల్ అక్టోబర్ 16 తెలంగాణ పత్రిక

న్యూ భరత్ నగర్ కాలనీ గత ఆదివారం జరిగిన ఎన్నికలలో విజయం సాధించిన జాజుల నగేష్ గౌడ్ వారి బృందం ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డిని ఉదయము ఎమ్మెల్యే నివాసం సైనిక్పురిలో బిఆర్ఎస్ సీనియర్ నాయకులు అన్య బాలకృష్ణతో కలిసి ఎమ్మెల్యేను కలవడం జరిగింది ఈ సందర్భంగా ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి మాట్లాడుతూ కాలనీ అభివృద్ధికి సహకరిస్తారని కాలనీలలో అందరిని కలుపుకొని ముందడుగు వేయాలని జాజుల నాగేష్ గౌడ్ శాలువాతో సన్మానం చేసి వారి కమిటీని కూడా అందరికీ సన్మానం చేసి శుభాకాంక్షలు తెలియజేశారు.

# బాధిత కుటుంబాలకు పరామర్శ

– మాజీ సర్పంచ్, ఎంపీపీ నూనావత్ రమేష్ నాయక్



ఇంత గూడూరు/ కొత్తగూడ/ గంగారం అక్టోబర్ 16. (తెలంగాణ పత్రిక ప్రతినిధి)

మహబూబాబాద్ జిల్లా, గూడూరు గ్రామపంచాయతీ పరిధిలోని బద్రుతండ కేశవతండలో యాక్సిడెంట్ అయికాళ్లు చేయి విరిగిన బాధపడుతున్న వాంకుడోత్ వాలియా, యాక్సిడెంట్ అయి పక్కటెముకలు, కాళ్లు విరిగి బాధపడుతున్న ధారావత్ జగన్ ను, అదేవిధంగా కాళ్లు విరిగి బాధపడుతున్న ధారావత్ అంతమ్మను, అనారోగ్యానికి గురి అయిన చంద్రుడు ఆనికి చెందిన కోయడ సారంగంలను పరామర్శించినా,గూడూరు మాజీ ఎంపీపీ, సర్పంచ్ నూనావత్ రమేష్ నాయక్. వారితోపాటు మండల సీనియర్ నాయకులు కన్నబోయిన వెంకన్న, మాజీ వార్డు సభ్యుడు హెచ్ శివ, ఎస్టీ సెల్ మండల నాయకులు వాంగులు నీల దేవేందర్, వాంకుడోత్ బాలు నాయక్, వాంకుడోత్ చందు, వాంకుడోత్ వెంకన్న, దారావతు శంకర్, ఎండి. రహీం, గొడుగు మునిష్, తదితరులు పాల్గొన్నారు.

# బాధిత కుటుంబానికి బియ్యం అందజేత

– భూంపల్లి బహుజన మిత్రులు.




దుబ్బాక, అక్టోబర్ 16 (తెలంగాణ పత్రిక):

అక్బర్‌పేట భూంపల్లి మండలం భూంపల్లి గ్రామానికి చెందిన దాసరి పెండ్యాల లక్ష్మణ్ మూడు రోజుల క్రితం అనారోగ్యంతో మరణించాడు. ఈ విషయం తెలుసుకున్న గ్రామానికి చెందిన బహుజన మిత్రులు గురువారం బాధిత కుటుంబాన్ని పరామర్శించి, 50 కేజీల బియ్యం అందజేశారు. ఈ కార్యక్రమంలో దాసరి సంక్షేమ సంఘం సభ్యులు, బహుజన మిత్రులు తదితరులు పాల్గొన్నారు.

# తెలంగాణ తొలి సభాపతి మధుసూదనా చారికి జన్మదిన శుభాకాంక్షలు

– బి ఆర్ ఎస్ సీనియర్ రాష్ట్ర నాయకులు బన్నాల ప్రవీణ్ ముదిరాజ్



మేడ్చల్ జిల్లా ప్రతినిధి / ఉప్పల్ అక్టోబర్ 16 తెలంగాణ పత్రిక

తెలంగాణ తొలి సభాపతి, ప్రతిపక్ష నేత, ఎమ్మెల్సీ మధుసూదనా చారి జన్మదినాన్ని పురస్కరించుకొని వారికి బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు బన్నాల ప్రవీణ్ ముదిరాజ్ శాలువాతో సత్కరించి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. చిల్కానగర్ డివిజన్లో ఒక ప్రైవేట్ కార్యక్రమానికి వచ్చిన వారిని కలిసి తెలంగాణ రాష్ట్ర అభివృద్ధి కోసం అహర్నిశలు కృషి చేస్తున్న వారికి ఆ భగవంతుడు ఆయురారోగ్యాలు ప్రసాదించాలని కోరుతూ వారికి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు.

# జూబ్లీ హిల్స్ లో బీజేపీ విజయం పై ధీమా వ్యక్తం చేసిన ఏనుగు సుదర్శన్ రెడ్డి



మేడ్చల్ జిల్లా ప్రతినిధి / ఉప్పల్ అక్టోబర్ 16 తెలంగాణ పత్రిక

తెలంగాణ ఉప ఎన్నికల్లో అధికార పార్టీలను మట్టి కరిపించడంలో ఘనమైన చరిత్ర కలిగిన బీజేపీ పార్టీ ఆ రికార్డును కొనసాగిస్తూ జూబ్లీ హిల్స్ ఉప ఎన్నికల్లో కూడా విజయం సాధించబోతుందని ధీమా వ్యక్తం చేసిన బీజేపీ మేడ్చల్ నియోజకవర్గ కాంటెస్టేడ్ ఎమ్మెల్యే అభ్యర్థి ఏనుగు సుదర్శన్ రెడ్డి. గురువారం జూబ్లీ హిల్స్ నియోజకవర్గం పరిధిలోని యూసఫ్ గూడ డివిజన్ లో సీనియర్ నాయకులతో సమీక్ష నిర్వహించి,రాబోయే రోజుల్లో నిర్వహించాల్సిన ప్రచారానికి సంబంధించిన అంశాలను చర్చించడం జరిగింది.

# "బంద్ ఫర్ జస్టిస్" జయప్రదం చేయండి సాయిని యాదగిరి

తెలంగాణ పత్రిక వలిగొండ మండలం అక్టోబర్ 16.

యాదాద్రి భువనగిరి జిల్లా వలిగొండ వలిగొండ మండల కేంద్రంలో స్వర్ణకారుల భవనంలో బీసీ సంఘం జిల్లా నాయకులు సాయిని యాదగిరి అధ్యక్షతన జరిగిన అఖిలపక్ష పార్టీలు ,వివిధ కుల సంఘాల ఆధ్వర్యంలో జరిగిన సమావేశం ఈ సమావేశం అధ్యక్షులు సాయిని యాదగిరి మాట్లాడుతూ "బంద్ ఫర్ జస్టిస్ అనే పిలుపుతో రేపు 18న జరగబోయే బందుకు వ్యాపార వాణిజ్య సంస్థలు ,విద్యాసంస్థలు సమస్త ప్రజలు స్వచ్ఛందంగా బంద్ పిలుపులో పాల్గొనాలని పిలుపునిచ్చారు బీసీలకు 42% రిజర్వేషన్ అమలు చేసే వరకు కేంద్ర ప్రభుత్వం పైన ఒత్తిడి తీసుకురావాలన్నారు. రానున్న కాలంలో పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమాలు నిర్వహించి బీసీలకు న్యాయమైన డిమాండ్ 42 శాతం రాజకీయ, ఉద్యోగ భద్రతకు రిజర్వేషన్ల



అమలుకై పోరాటం కొనసాగిస్తామని ఈ సందర్భంగా అన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు పాశం సత్తిరెడ్డి, సిపిఐ మండల కార్యదర్శి సరిగంజి వీరస్వామి, సిపిఎం మండల కార్యదర్శి సిర్పాంగి స్వామి, బిఎస్పి మండల అధ్యక్షులు సుక్క శ్రీకాంత్, ఉద్యమకారుల ఫోరం ఉమ్మడి జిల్లా అధ్యక్షులు శీలం స్వామి, ఎమ్మార్పీఎస్ జిల్లా నాయకులు దుబ్బ దానయ్య, ఏఐవై ఎఫ్ జిల్లా అధ్యక్షులు ఎల్లంకి మహేష్, ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షులు పల్లెర్ల రామచంద్ర, మాల మహానాడు జిల్లా నాయకులు రాపోలు పవన్ కుమార్, స్వర్ణకారుల జిల్లా అధ్యక్షులు బాలా చారి, బీసీ విద్యార్థి సంఘం అధ్యక్షులు బత్తిని బిక్షపతి, కెవిపిఎస్ జిల్లా నాయకులు దుబ్బ లింగం, కాంగ్రెస్ పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి వేల్పుల యాద మల్లయ్య యాదవ్, కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు చిలుకూరి సత్తిరెడ్డి, శేర్క్ శివయ్య, బోళ్ళ శ్రీనివాస్, కొండూరు భాస్కర్, కాసుల వెంకన్న, తస్మా జిల్లా అధ్యక్షులు పాలకూర్ల వెంకటేష్, సిపిఎం మండల నాయకులు గర్దాస్ నరసింహ, కొండూరు సత్తయ్య, సిపిఐ నాయకులు బోడిగె సుదర్శన్, సుద్దాల సాయికుమార్, మేర సంఘం అధ్యక్షులు సోమేష్, బిఎస్పి చేకూరి అజయ్, జువ్వ గోని శంకరయ్య, మస్కె నరసింహ, తదితరులు పాల్గొన్నారు.

# ఉపాధ్యాయులకు మధ్యాహ్నం భోజన బాధ్యతలు వద్దు

నంగునూరు, అక్టోబర్ 16(తెలంగాణ పత్రిక):

మధ్యాహ్న భోజన బాధ్యతల నుంచి ఉపాధ్యాయులను తప్పించాలని డెమోక్రటిక్ టీచర్స్ ఫెడరేషన్ (డీటీఎఫ్) సిద్దిపేట జిల్లా అధ్యక్షుడు దేవుల పల్లి కిష్టయ్య డిమాండ్ చేశారు. సిద్ధిపేటజిల్లా నంగునూరు మండలంలోని వివిధ పాఠశాలల్లో గురువారం పర్యటించి విద్యారంగ సమస్యలను తెలుసు కున్నారు. ఈ సందర్భంగా డీటీఎఫ్ సభ్యత్వ నమోదు కార్యక్రమం చేపట్టారు. డీటీఎఫ్ జిల్లా కార్యదర్శులు ఎనగందుల మనీష్ కుమార్, దేవర మల్లయ్య, సీనియర్ నాయకుడు జి.సత్తయ్య, సభ్యులు శ్రావణ్ తదితరులతో కలిసి నంగునూరులో మీడియా తో



మాట్లాడుతూ పాఠశాలల్లో పారిశుద్ధ్య కార్మికులు, వంట కార్మికులకు కనీస వేతనాలు ఇవ్వకుండా వారిని ఇబ్బంది పెట్టడం సరికాదన్నారు. వంట కార్మికులకు మధ్యాహ్న భోజనం బిల్లులను సకాలంలో చెల్లించకుండా మెనూ ప్రకారం భోజనం పెట్టలేదని ప్రధానోపాధ్యాయుల పై చర్యలు తీసుకోవడం తగదన్నారు. బద్దిపడగ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో మధ్యాహ్న భోజనం విషయంలో హెచ్.ఎం. పద్మను సస్పెండ్ చేయడాన్ని డీటీఎఫ్ సిద్దిపేట జిల్లా కమిటీ తీవ్రంగా ఖండిస్తోందన్నారు. వంట వాళ్ల ఆర్థిక పరిస్థితిని దృష్టిలో పెట్టుకొని వాళ్లకు భరోసా కల్పించకుండా వంట బాగా లేదంటూ, మెనూ ప్రకారం పెట్టలేదంటూ అక్కడి ప్రధానోపాధ్యాయురాలిని బాధ్యులు చేస్తూ సస్పెండ్ చేయడం అన్యాయమన్నారు. వెంటనే ఆ పాఠశాల హెచ్.ఎం. సస్పెన్షన్‌ను రద్దు చేసి తిరిగి విధుల్లోకి తీసుకోవాలని కోరారు.

# రామంతపూర్ డివిజన్ శేఖర్ బస్తీలో డ్రైనేజీ సమస్యలకు పరిష్కారం





– కార్పొరేటర్ బండారు శ్రీవారి వెంకట్రావు

మేడ్చల్ జిల్లా ప్రతినిధి / ఉప్పల్ అక్టోబర్ 16 తెలంగాణ పత్రిక

రామంతపూర్ డివిజన్ ఇంద్రనగర్ పరిధిలోని శేఖర్ బస్తీలో గత ఎన్నో సంవత్సరాలుగా కొనసాగుతున్న భూగర్భ డ్రైనేజీ సమస్యకు పరిష్కారం లభించింది. ఈ సమస్య వలన ప్రతి వారం లేదా పది రోజులకు ఒకసారి డ్రైనేజీ పైపులు ఓవర్‌ఫ్లో కావడం వల్ల స్థానిక ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ప్రజల దీర్ఘకాలిక సమస్యను గుర్తించిన కార్పొరేటర్ బండారు శ్రీవాణి వెంకటరావు స్వయంగా ముందుకు వచ్చి సంబంధిత అధికారులతో చర్చించి సమస్య పరిష్కారం దిశగా చర్యలు చేపట్టారు శేఖర్ బస్తీ నేతాజీ నగర్ కాలనీ వాసుల సమన్వయం, కార్పొరేటర్ కృషి, అధికారుల సహకారంతో భూగర్భ డ్రైనేజీ సమస్యకు శాశ్వత పరిష్కారం లభించిందని కార్పొరేటర్ తెలిపారు. ఈ కార్యక్రమంలో మేనేజర్ రవీందర్, సూపర్వైజర్ కిషన్, అలాగే స్థానిక బస్తి వాసులు పాల్గొన్నారు.

# ఇళ్ల నిర్మాణాలు వేగవంతం చేయాలి ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి

కరీంనగర్ తెలంగాణ పత్రిక అక్టోబర్ 16:

ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణాలు వేగవంతం చేయాలని మానకొండూర్ ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి సత్య నారాయణ అన్నారు. గురువారం మానకొండూర్ మండలం నిజాయితీగూడెం గ్రామంలో నిర్మాణంలో ఉన్న ఇందిరమ్మ ఇళ్లను ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి సత్య నారాయణ మాట్లాడుతూ ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణంలో జాప్యం జరగకూడదన్నారు. నిర్ణీత గడువులోగా ఇళ్ల నిర్మాణాలు పూర్తి చేసుకోవాల న్నారు. ఇళ్ల నిర్మాణాలు చేపట్టని వారి ఇళ్లను రద్దు చేసిన అర్హులైన ఇతరులకు ఇస్తామని ఆయన స్పష్టం చేశారు.బిల్లుల చెల్లింపుల్లో ఎలాంటి జాప్యానికి తావులేదని, ఈ విషయంలో ఎవరూ ఆందోళన చెందవద్దన్నారు.

పరామర్శ

ఇటీవల రోడ్డు ప్రమాదంలో దుర్మరణం చెందిన నిజాయితీగూడెం గ్రామానికి చెందిన సామంతుల



శ్రీనివాస్ కుటుంబాన్ని గురువారం ఆయన పరామర్శించారు. ఈ సందర్భంగా శ్రీనివాస్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ప్రమాదానికి గల కారణాలను అడిగి తెలుసు కున్నారు. శ్రీనివాస్ కరీంనగర్ నుంచి స్వగ్రామం నిజాయతీ గూడానికి బైక్ పై వస్తుండగా, చెంజర్ల వద్ద ఫ్లైవర్ పై ఎదురుగా వస్తున్న కారు ఢీకొనడంతో ఫ్లైఓవర్ పై నుంచి ఎగిరి కింద పడటంతో అక్కడిక క్కడే మరణించారని తెలు



సుకున్న ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి చలించిపోయారు. ధైర్యంగా ఉండాలని, అన్ని విధాలుగా తోడుంటామని ఎమ్మెల్యే వారికి భరోసానిస్తూ ఓదార్చారు. ఎమ్మెల్యే వెంట మాన కొండూర్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు నందగిరి రవీంద్రచారి, కాంగ్రెస్ పార్టీ గ్రామశాఖ అధ్యక్షుడు కుంబం చిరంజీవి, గ్రామ తాజా మాజీ సర్పంచ్ బోళ్ల మురళీధర్, పార్టీ నాయకులు తదితరులు ఉన్నారు.

# 42 శాతం బిసి రిజర్వేషన్ కోసం ఈ నెల 18న జరిగే రాష్ట్ర బంద్‌కు సిపిఐ (ఎంఎల్ ) న్యూ డెమోక్రసీ పార్టీ ప్రజాసంఘాల మద్దతు

– సిపిఐ ఎంఎల్ న్యూ డెమోక్రసీ కూసుమంచిసబ్ డివిజన్ కార్యదర్శి ఐ వెంకన్న.

(తెలంగాణ పత్రిక)అక్టోబర్ 16 కూసుమంచి

బిసిలకు 42 శాతం రిజర్వేషన్లు అమలు చేయాలని డిమాండ్ చేస్తూ బీసీ సంఘాల ఐక్యకారచరణ సమితి (జేఏసీ) ఇచ్చిన తెలంగాణ రాష్ట్ర బంద్‌కు సిపిఐ(ఎం-ఎల్) న్యూడెమోక్రసీ,మరియు ప్రజా సంఘాల మద్దతు ప్రకటిస్తున్నాము బిసిలకు 42 శాతం రిజర్వేషన్లు కేటాయిస్తూ జారీ చేసిన జీవో నెంబర్ 9ని హైకోర్టు కొట్టివేసింది. ఈ నేపథ్యంలో రాష్ట్రంలోని బిసి జేఏసీ రాజ్యాంగంలోని తొమ్మిదవ షెడ్యూల్లో ఈ రిజర్వేషన్లను చేర్చడం ద్వారా దీన్ని సహకారం చేయాలనే డిమాండ్ తో ఈనెల 18న రాష్ట్ర బంద్ కు పిలుపునిచ్చింది. న్యాయసమ్మతమైనఈ బంద్ పిలుపుకు రాష్ట్రంలోని రాజకీయ పార్టీలు ప్రజా సంఘాలు కుల సంఘాలు అన్నింటికన్ని పాల్గొని బందును విజయవంతం చేయాలని మా పార్టీ ప్రజా సంఘాలు కోరుతున్నాయి కేంద్ర ప్రభుత్వం ఈ న్యాయపరమైన డిమాండ్‌ని రాజ్యాంగంలో 9వ షెడ్యూల్‌లో చేర్చి రాష్ట్రంలో బీసీలకు 42% రిజర్వేషన్లు కల్పించాలని మేము డిమాండ్ చేస్తున్నాం. రాష్ట్రంలోని అన్ని రాజకీయ పార్టీలు శాసన సభలో ఏకగ్రీవంగా ఆమోదం తెలిపిన ఇటు రాష్ట్ర గవర్నర్ కానీ, అటు కేంద్ర ప్రభుత్వం గానీ పట్టించు కోకపోవడం వల్ల నోటికాడి ముద్దను లాగేసుకున్నట్లుగా బీసీ ప్రజానీకం నేడు భావిస్తున్నారు. రాజకీయాలకు అతీతంగా అన్ని పార్టీలు సంస్థలు బీసీలకు 42% రిజర్వేషన్ల కోసం సాగే రాష్ట్ర బంద్‌లో పాల్గొని సంపూర్ణంగా మద్దతు ఇవ్వాలని మా పార్టీ సిపిఐ (ఎంఎల్) న్యూడెమోక్రసీ, ప్రజా సంఘాలు కోరుతున్నవి.

# జర్నలిస్టుల హెల్త్ కార్డుల కోసం కృషి చేస్తాం

**– టీయూడబ్ల్యూజే (ఐజేయు) జిల్లా అధ్యక్షుడు శంకర్ దయాల్ చారి**
**– ప్రెస్ క్లబ్ ఆధ్వర్యంలో త్వరలో మెగా హెల్త్ క్యాంప్**
**– రాష్ట్ర కార్యవర్గ సభ్యులు డిజి శ్రీనివాస శర్మ**

రామాయంపేట అక్టోబర్ 16 తెలంగాణ పత్రిక



జర్నలిస్టుల కుటుంబాలకు హెల్త్ కార్డులు అందించే విధంగా టీయూడబ్ల్యూజే తరఫున కృషి చేస్తున్నామని టియుడబ్ల్యూజే (ఐజేయు) జిల్లా అధ్యక్షులు శంకర్ దయాల్ చారి అన్నారు. గురువారం స్థానిక ప్రగతి రిసార్ట్‌లో రామాయంపేట ప్రెస్ క్లబ్ ఎన్నికల సమావేశానికి ముఖ్యఅతిథిగా ఆయన హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ప్రజా సమస్యల పరిష్కారానికి కృషి చేసే, జర్నలిస్టులకు కూడా ఎన్నో సమస్యలు ఉన్నాయని ఆయన అన్నారు. జర్నలిస్టుల కుటుంబాలకు హెల్త్ కార్డులు అందించే ఒదుకు రాష్ట్రస్థాయి లో చర్చలు జరుగుతున్నాయని ఆయన గుర్తు చేశారు. జర్నలిస్టులకు ఎక్కడ ఏ సమస్య వచ్చిన టియుడబ్ల్యూజే అండగా ఉంటుందని ఆయన హామీ ఇచ్చారు. రాష్ట్ర కార్యవర్గ సభ్యులు డిజి శ్రీనివాస్ శర్మ మాట్లాడుతూ టియుడబ్ల్యూజే సంఘం రామయంపేట ప్రెస్ క్లబ్ తరఫున మండల పరిధిలో మెగా హెల్త్ క్యాంపులు నిర్వహించడానికి సన్నాహకాలు చేస్తున్నామన్నారు. రామయంపేట జర్నలిస్టుల కు ఏ అవసరం వచ్చిన తాను అందుబాటులో ఉంటానని జర్నలిస్టుల సంక్షేమ సంఘం రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కంది శ్రీనివాసరెడ్డి తెలిపారు. అందరం కలిసి ఒక్కటిగా ముందుకు వెళితే సమస్యల పరిష్కారం సులువు అవుతుందని జిల్లా కోశాధికారి వూడెం దేవరాజు తెలిపారు. ఈ కార్యక్రమంలో రామయంపేట ప్రెస్ క్లబ్ అధ్యక్షుడు బసన్నపల్లి మల్లేశం, ప్రధాన కార్యదర్శి పటేరి రాము, ఉపాధ్యక్షులు బొంతల సత్య నారాయణ, బల్ల యాదగిరి, కోశాధికారి తుజాల శ్రీనివాస్ గౌడ్, సంయుక్త కార్యదర్శి కర్రే నరేందర్, కార్యవర్గ సభ్యులు తుడుం పెంటయ్య, సార్గు నర్సింలు, రామచంద్ర రెడ్డి, సర్దార్‌లు పాల్గొన్నారు.

# శ్రీ మత్స్యగిరి గుట్ట దేవస్థానం హుండీ లెక్కింపు నిర్వహించినారు

**– చైర్మన్ శ్రీ కొమ్మారెడ్డి నరేష్ కుమార్ రెడ్డి ఆధ్వర్యంలో.**

తెలంగాణ పత్రిక వలిగొండ మండలం అక్టోబర్ 16.



యాదాద్రి భువనగిరి జిల్లా వలిగొండ మండలం పరిధిలో ఉన్న పుణ్యక్షేత్రము శ్రీ మత్స్యగిరి గుట్ట లక్ష్మీనరసింహస్వామి దేవస్థానం చైర్మన్ శ్రీ కొమ్మారెడ్డి నరేష్ కుమార్ రెడ్డి, ఈవో ఎస్ మోహన్ బాబు ఆధ్వర్యంలోఉండి లెక్కింపు నిర్వహించినారు. సహాయ కమిషనర్ దేవాదాయ ధర్మాదాయ శాఖ నల్గొండ భాస్కర్ పర్యవేక్షణలో ఉండి లెక్కింపు జరిగింది. చైర్మన్ మీడియాతో మాట్లాడుతూ 114 రోజుల్లోకు గాను 11లక్షల 89వేల 195 రూపాయలు మరియు నిత్యాన్న ప్రసాదం 4236 ఆదాయము వచ్చినట్లు దేవస్థానం చైర్మన్ నరేష్ రెడ్డి తెలిపినారు. ఈ హుండీ లెక్కింపు కార్యక్రమంలో దేవస్థానం ధర్మకర్తలు ఈతాప రాములు, బండి రవి, అంబాల ఉషయ్య, కందుల శ్రీను, అర్చకులు మరియు సిబ్బంది మరియు రాజరాజేశ్వరి సేవా సమితి సభ్యులు వరంగల్‌వారు పాల్గొన్నారు.

# చిగురుమామిడి ఎంపీడీవోగా బాధ్యతలు స్వీకరించిన విజయ్ కుమార్

**– ఘన స్వాగతం పలికిన మండల పరిషత్ ఉద్యోగులు..**

చిగురుమామిడి, అక్టోబర్ 16 (తెలంగాణ పత్రిక):



కరీంనగర్ జిల్లా చిగురుమామిడి ఎంపీడీవోగా తూపట్ల విజయ్ కుమార్ గురువారం బాధ్యతలు చేపట్టారు. ఇక్కడ పనిచేసిన ఎంపీడీవో మధుసూదన్ ను జిల్లా కలెక్టర్ సస్పెండ్ చేయగా ఆ స్థానంలో విజయ్ కుమార్ బాధ్యతలు తీసుకున్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తిమ్మాపూర్ నుండి డిప్యూటేషన్ పై జమ్మికుంటలో విధులు నిర్వహిస్తూ చిగురుమామిడికి వచ్చినట్టు చెప్పారు. మండల ప్రజలకు అందుబాటులో ఉంటూ ప్రజా సమస్యలను పరిష్కరిస్తానని మండల ప్రజలు సహకరించాలని ఎంపీడీఓ కోరారు. గ్రామాల్లో ఏమైనా సమస్యలు ఉంటే తన దృష్టికి తీసుకురావాలని వాటి పరిష్కారానికి కృషి చేస్తానన్నారు. చిగురుమామిడి ఎంపీఓగా కిరణ్ కుమార్ బాధ్యతలు తీసుకున్నారు. కిరణ్ కుమార్ గతంలో చిగురుమామిడి మండలంలోని పలు గ్రామాల్లో కార్యదర్శిగా పనిచేసే పలు గ్రామాలు అభివృద్ధికి కృషి చేశారు. బాధ్యతలు చేపట్టిన ఎంపీడీవో ను మండల పరిషత్ ఉద్యోగులు, కారోబార్ లు కలసి శుభాకాంక్షలు తెలిపారు.

# పటాన్ చెరు వీరశైవ లింగాయత్ సమాజం కొత్త అధ్యక్షులను ఎంపిక

పటాన్ చెరు నియోజకవర్గం అక్టోబర్ 16 తెలంగాణ పత్రిక



పటాన్ చెరు నియోజకవర్గ వీరశైవ లింగాయత్ సమాజం గురువారం ఉమామహేశ్వర ఆలయంలో నిర్వహించిన సమావేశంలో కొత్త నాయకత్వాన్ని నిర్ణయించింది. సమాజం సభ్యుల ఏకగ్రీవ నిర్ణయ ప్రకారం, జగదీశ్వర్ ను అధ్యక్షులుగా, పోచారం అశోక్ ను గౌరవ అధ్యక్షులుగా ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా అధ్యక్షుడు జగదీశ్వర్ మాట్లాడుతూ, “మాపై నమ్మకంతో ఈ బాధ్యతను అర్పించినందుకు సమాజ పెద్దలు, సభ్యులకు కృతజ్ఞతలు. సభ్యుల సహకారంతో సమాజ అభివృద్ధికి కృషి చేస్తాం. ఎల్లవేళలా సమాజానికి అందుబాటులో ఉంటూ వారికీ అండగా నిలుస్తాము” అని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి కొంక రాజేశ్వర్, కోశాధికారి పోలీస్ సంతోష్ పాటిల్, ఉపాధ్యక్షులు అవంచ సుధాకర్, జాయింట్ సెక్రెటరీ నాగరాజు, జిల్లా సలహాదారు చెలిమిడ్ రాములు, కార్యదర్శి నీలకంఠం గంతల బసవరాజు, పటాన్ చెరు గౌరవ అధ్యక్షులు ఆకుల శంకరప్ప, బీరంగూడ అధ్యక్షులు బసవరాజు, జిల్లా యువజన ప్రధాన కార్యదర్శి నవీన్ రామోజీ, నియోజకవర్గ ప్రధాన కార్యదర్శి కోనాపురం శివకుమార్, సదాశివాపేట మండల అధ్యక్షులు నాగేశ్వర్, చాట్ల రామకృష్ణ, సుభాష్, సుధాకర్, చంద్రమౌళి, నాగసంగప్ప తదితరులు పాల్గొన్నారు.

# మృతుని కుటుంబానికి పరామర్శ

**–మహబూబాబాద్ జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యదర్శి వాంకుడోత్ కొమ్మాలు నాయక్**

పెద్ద గూడూరు/ కొత్తగూడ/ గంగారం:- అక్టోబర్ 16. (తెలంగాణ పత్రిక ప్రతినిధి):-





మహబూబాబాద్ జిల్లా, గూడూరు గ్రామపంచాయతీ పరిధిలోని చంద్రు గూడెం నివాసి తవ్వల పాపయ్య మృతి చెందగా, వారి ఇంటికి వెళ్లి పార్థివదేహానికి పూలమాలవేసి, నివాళులు అర్పించి వారి కుటుంబానికి ప్రగడ సానుభూతి తెలియజేసిన, మహబూబాబాద్ జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యదర్శి వాంకుడోత్ కొమ్మలు నాయక్. వారితో పాటుగా జిల్లా మహేందర్ రెడ్డి, మైనార్టీ సెల్ కార్యదర్శి ఎండి. రసూల్, మండల నాయకులు గోనే శోభన్, బెజ్జం వెంకటేష్, బత్తుల మహేష్, గుండమాల ప్రవీణ్, దోమ ఉపేందర్, పథం ఉపేందర్, పథం వెంకన్న, కురివిందా కళ్యాణ్, నాగయ్య, బెజ్జం మధుకర్, తదితరులు పాల్గొన్నారు.

# ధర్మారం ఆదర్శ పాఠశాల లో ఘనంగా ప్రపంచ ఆహార దినోత్సవ వేడుకలు

తెలంగాణ పత్రిక అక్టోబర్ 16 ధర్మారం





స్థానిక ధర్మారం ఆదర్శ పాఠశాల లో ప్రపంచ ఆహార దినోత్సవం సందర్భంగా పాఠశాల విద్యార్థులు వివిధ ఆహార పదార్థాలను ప్రదర్శించి ఆహారపు ప్రాముఖ్యతను వివరించారు ఈ కార్యక్రమంలో ప్రిన్సిపల్ రాజ్ కుమార్ గారు మాట్లాడుతూ పాఠశాల 6వ తరగతి నుండి 9వ తరగతి చదువుతున్న విద్యార్థులందరూ ప్రపంచ ఆహార దినోత్సవం సందర్భంగా తమ ఇంటి దగ్గర తయారుచేసిన ప్రత్యేకంగా తెలంగాణ ఆహారపు వంటకాలను ఫుడ్ ఫెస్టివల్ లో భాగంగా అట్టహాసంగా పాఠశాలలో నిర్వహించటం జరిగింది అని, ఇందులో భాగంగా విద్యార్థుల వంటకాలు మక్కగడ్క, జొన్నఅంబలి, గారెలు, సత్తు పిండి పదార్థాలు, గుడాలు, రాగి జావా, మిల్లెట్స్ మొదలగు తెలంగాణ ఆహారపు వంటకాలు మరియు వాటి వల్ల మనకు జరుగు ప్రయోజనాలను వివరించటం తద్వారా విద్యార్థి దశ నుండే పౌష్టిక ఆహారపు విలువలను తెలుసుకుని విద్యార్థులందరూ ఆరోగ్యంగా ఉండటానికి అవకాశం ఉంటుంది అని వివరించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## పిల్లల్లో సేంద్రియ వ్యవసాయం అవగాహన



పటాన్చెరు నియోజకవర్గం అక్టోబర్ 16 తెలంగాణ పత్రిక

ప్రపంచ ఆరోగ్య దినోత్సవం సందర్భంలో పటాన్‌చెరు పట్టణంలోని ఢిల్లీ పబ్లిక్ స్కూల్ విద్యార్థుల కోసం ప్రత్యేక ఫీల్డ్ ట్రిప్‌ను మాదిరి ప్రిథ్వీరాజ్ నిర్వహించారు. ఈ కార్యక్రమం జె.పి ఫార్మ్‌లో జరిగింది. MDR ఫౌండేషన్ ఆధ్వర్యంలో, ప్రిథ్వీరాజ్ సమక్షంలో విద్యార్థులకు సేంద్రియ వ్యవసాయం, ఎరువుల వినియోగం, పంటల పెంపకం విధానాలపై వివరణ ఇచ్చారు. విద్యార్థులు వరి, కూరగాయ, కొబ్బరి, టేకు, జామ, మామిడి, ఉసిరికాయ, నిమ్మ, మునక్కాయ, పాలకూర, తమలపాకు వంటి సేంద్రియ పంటలను ప్రత్యక్షంగా పరిశీలించి, పంటల పెంపకం పద్ధతులను నేర్చుకున్నారు. ప్రిథ్వీ రాజ్ గారు, ఇలాంటి ఫీల్డ్ ట్రిప్స్ విద్యార్థుల్లో ప్రకృతి పట్ల ప్రేమను పెంపొందించడమే కాక, సుస్థిర వ్యవసాయం వైపు కొత్త తరం దృష్టిని మలుస్తాయని తెలిపారు.

## బిసి బంద్‌ను విజయవంతం కొరకు ముందుకు రండి

**– పద్మశాలి మండల కార్యదర్శి అంకం భూమయ్య**

గొల్లపల్లి అక్టోబర్ 16 తెలంగాణ పత్రిక



బీసీలకు 42శాతం రిజర్వేషన్ల సాధన కొరకు ఈనెల 18వ తేదీన రాష్ట్రవ్యాప్త బంద్ ను విజయవంతం చేయాలని గొల్లపల్లి మండల పద్మశాలి కార్యదర్శి అంకం భూమయ్య పిలుపునిచ్చారు. రాష్ట్ర బీసీ జేఏసీ నాయకులు ఆర్ కృష్ణయ్య పిలుపుమేరకు ఈనెల 18వ తేదీన రాష్ట్రవ్యాప్త బంద్ కు మద్దతుగా మండలంలోని బీసీ కుల బంధువులు వివిధ పార్టీలు బీసీ జనాభాకు అనుగుణంగా 42 శాతం రిజర్వేషన్లను సాధించుకునేందుకు మండలంలోని బీసీ కుల బంధువులు రాజకీయ పార్టీల కు అతీతంగా బంద్‌లో పాల్గొని విజయవంతం చేయాలని కోరారు. 42% రిజర్వేషన్లు రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించిన నేపథ్యంలో కొందరు రిజర్వేషన్ల వ్యతిరేకులు హైకోర్టులో మరియు సుప్రీంకోర్టులో కేసులు వేసి బీసీలకు జనాభా ప్రతిపదికను రావలసిన రిజర్వేషన్ల హక్కులను అడ్డుకుంటున్నారు అలాగే బీసీలకు జనాభా ప్రకారంగా 65 శాతం ఉన్నవారికి 65% రిజర్వేషన్లు ఇవ్వాలని బీసీల తరఫున డిమాండ్ చేస్తున్నా అని అన్నారు. మండల కేంద్రంతో పాటు మండలంలోని వ్యాపార సముదాయాలు, పాఠశాలలు, వివిధ రంగాలవారు బందుకు మద్దతుగా స్వచ్ఛందంగా వ్యాపార సంస్థలు మూసివేయాలని కోరారు.

## టపాసుల అమ్మకానికి అనుమతి తప్పనిసరి తీసుకోవాలి

**–పరిమితికి మించి వాహనాలలో ప్రయాణికులు చేరవేయరాదు**
**–మంగపేట ఎస్సై టీవీఆర్ సూరి**

మంగపేట, అక్టోబర్16( తెలంగాణ పత్రిక):




మంగపేట మండల కేంద్రంలో రానున్న దీపావళిపండుగకు సంబంధించి ఎవరైనా టపాసులు అమ్మదలుచుకుంటే అనుమతులు తప్పనిసరిగా తీసుకోవాలని మండల ఎస్సై టీవీఆర్ సూరి మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వాహనాల్లో పరిమితికి మించి ప్రయాణికులను ఎక్కించరాదు అని అలాగే ఎవరు ప్రయాణించరాదు అని అన్నారు. మండల ప్రజలకు దీపావళి పండుగ సందర్భంగా టపాకాయలు అమ్మదలుచుకుంటే సంబంధిత అధికారుల నుండి అనుమతి పొంది టపాకాయలను అమ్ముకోవాలని ఆయన సూచించారు. అలా కాకుండా అనుమతులు లేకుండా టపాకాయలను అక్రమంగా అమ్మిన యెడల అట్టివారిపై శాఖ పరమైన చర్యలు తీసుకోబడతాయని హెచ్చరించారు.

## తెలంగాణ భవన్లో సీనియర్ టిఆర్ఎస్ నాయకులు

**–జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల సందర్భంగా కలిసిన బి ఆర్ ఎస్ నాయకులు**



మేడ్చల్ జిల్లా ప్రతినిధి ఉప్పల్ అక్టోబర్ 16 తెలంగాణ పత్రిక

తెలంగాణ భవన్ లో మాజీ మంత్రులు కల్వకుంట్ల తారక రామారావు, తన్నీరు హరీష్ రావు తో జరిగిన జూబ్లీ హిల్స్ ఉప ఎన్నికల ప్రచార సరళి మీద జరిగిన సమావేశంలో పాల్గొన్న శ్రీ నగర్ కాలనీ ఇంఛార్జి ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి

తెలంగాణ పత్రిక
TELANGANA PATRIKA TELUGU DAILY తెలుగు దిన పత్రిక



## అబ్బోజు వారి ఓణీల పంచె కట్టు వేడుకలో పాల్గొన్న నలబోలు ప్రవీణ్ కుమార్ రెడ్డి కరాటే వే



(తెలంగాణ పత్రిక అక్టోబర్ 16 ఉమ్మడి ఖమ్మం జిల్లా బ్యూరో)

ఖమ్మం జిల్లా, ఖమ్మం రూరల్ మండలం, రెడ్డిపల్లి గ్రామం మారెమ్మ గుడి సమీపంలోని అమ్మ ఫంక్షన్ హాల్‌లో గన్నోజు గోవిందమ్మ, బ్రహ్మం కూతురు అల్లుడు అబ్బోజు నరేష్ – వర్షితల కూతురు భావనప్రియ ఓనీల అలంకరణ మరియు కుమారుడు ఉదయ్ తరుణ్ పంచకట్టు వేడుక ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమానికి ప్రధాన అతిథిగా విచ్చేసిన నలబోలు ప్రవీణ్ కుమార్ రెడ్డి మరియు కరాటే వేణు యోనా సందీప్ ధనమ్మ గోవిందమ్మ పాల్గొని చిరంజీవులను ఆశీర్వదించి, వారికి బహుమతులను అందజేశారు. ఈ సందర్భంగా తెలంగాణ పత్రిక సిబ్బంది, పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి క్యాంప్ కార్యాలయానికి చెందిన ముఖ్య నాయకులు మరియు పలువురు ప్రముఖులు హాజరై వేడుకను మరింత విశిష్టంగా తీర్చిదిద్దారు. సాంప్రదాయ వాతావరణంలో సాగిన ఈ వేడుకలో కుటుంబ సభ్యులు, బంధుమిత్రులు, శ్రేయోభిలాషులు పెద్ద సంఖ్యలో పాల్గొని ఆనందాన్ని పంచుకున్నారు.

## జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల ప్రచారంలో ఉప్పల్ కార్పొరేటర్లు పాదయాత్ర



మేడ్చల్ జిల్లా ప్రతినిధి / ఉప్పల్ అక్టోబర్ 16 తెలంగాణ పత్రిక

జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల్లో భాగంగా శ్రీనగర్ కాలనీ అంబేద్కర్ నగరంలో స్థానిక బారాసా నాయకులతో కలిసి ఉప్పల్ నియోజకవర్గానికి చెందిన కార్పొరేటర్లు పన్నాల దేవేందర్ రెడ్డి మరియు ప్రభుదాస్ ఇంటింటికీ తిరుతూ విస్తృతంగా పాదయాత్ర నిర్వహించారు ఈ సందర్భంగా వారు ప్రజలకు కాంగ్రెస్ ప్రభుత్వం గతంలో ఇచ్చిన మోసపూరిత హామీలను వివరించారు. అలాగే, కాంగ్రెస్ బాకీ కార్డులను కూడా ప్రజలకు పంపిణీ చేశారు ఈ కార్యక్రమంలో బారాస రాష్ట్ర నాయకులు సాయిజెన్ శేఖర్, మాజీ కార్పొరేటర్ శ్రీనివాసరెడ్డి, కాసం మైపాల్ రెడ్డి, ఇంద్రయ్య, రహీము, కుమారస్వామి, భూపాల్ రెడ్డి, పిల్లి నాగరాజు, ప్రీతి రెడ్డి, భాస్కర్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## 18న రాష్ట్ర బందుకు కదలిరండి సర్దార్ సర్వాయి పాపన్న సంఘం

మేడ్చల్ జిల్లా ప్రతినిధి / ఉప్పల్ అక్టోబర్ 16తెలంగాణ పత్రిక



అక్టోబరు 18న రాష్ట్ర బంద్ కు బీసీ సమాజం, మేధావులు, యువత,మహిళలు, కార్మికులు, వృత్తిదారులు, కార్పొరేట్ ఉద్యోగులు ఐక్యంగా మద్దతు తెలుపాలని సర్దార్ సర్వాయి పాపన్న సంఘం వ్యవస్థాపక అధ్యక్షుడు పంజాల శ్రవణ్ కుమార్ గౌడ్ పిలుపునిచ్చారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ స్థానిక సంస్థలో బీసీలకు 42% రిజర్వేషన్లు కల్పిస్తూ ప్రభుత్వం జారీ చేసిన జీవో 9 అమలుపై హైకోర్టు స్టే విధించడం విచారకమన్నారు.

## వైరా ఎస్సై పుష్పాల రామారావు వికలాంగుల సేవలో ఓ అరుదైన మానవతా రత్నం

(తెలంగాణ పత్రిక అక్టోబర్ 16 ఉమ్మడి ఖమ్మం జిల్లా బ్యూరో)



వైరా పోలీస్ స్టేషన్‌కు ఎస్సైగా నియమితులైన పుష్పాల రామారావు వికలాంగుల పట్ల చూపుతున్న సేవా భావం విశేషమైనది. పోలీస్ ఉద్యోగం అంటే సాధారణంగా కఠినమైన విధులు, ఒత్తిడి, కేసులు, ప్రజా సమస్యలతో నిండిన బాధ్యత. అయితే ఈ కఠినమైన పరిస్థితుల్లోనూ పుష్పాల రామారావు గారు మానవతా విలువలను మరువకుండా వికలాంగుల కుటుంబాలకు ఆశాకిరణంగా మారారు. వైరా మండలంలోని పలు గ్రామాల్లోని దివ్యాంగులకు ఆయన స్వయంగా కృత్రిమ కాళు ,, చేతులు అందజేయడం మాత్రమే కాకుండా, వారి కుటుంబ పోషణకు ఉపకరించే విధంగా ఆర్థిక సహాయం, ప్రోత్సాహం అందిస్తున్నారు. ఈ సేవా కార్యక్రమాల వల్ల వికలాంగులు కొత్త జీవితాన్ని ప్రారంభించే ధైర్యాన్ని పొందుతున్నారు. సమాజంలో ప్రతి ఒక్కరికీ పోలీస్ అంటే భయం కాదు, భరోసా అన్న నమ్మకాన్ని పుష్పాల రామారావు తమ కృషితో నిరూపించారు. సేవా స్ఫూర్తి, మానవతా దృక్పథం కలిగిన ఈ అరుదైన అధికారి పై వైరా మండల ప్రజలు గర్వపడుతూ, ఆయనకు హృదయపూర్వక అభినందనలు తెలియజేస్తున్నారు.

## హెచ్ఐవి పైన ప్రతి ఒక్కరికి అవగాహన కలిగి ఉండాలి

-వైద్య అధికారి పి.బి ఆచార్య.

నల్లబెల్లి అక్టోబర్ 16 తెలంగాణపత్రిక



ప్రతి ఒక్కరూ హెచ్ఐవి పైన అవగాహన కలిగి ఉండాలని నల్లబెల్లి వైద్య అధికారి పిబి ఆచార్య, వై ఆర్ జి కేర్ లింక్ వర్కర్ స్కీమ్ డిఆర్పి ఎండి ముస్తాక్ అన్నారు. మండల కేంద్రంలో గురువారం లింక్ వర్కర్ స్కీం ఆధ్వర్యంలో నిర్వహించిన హెచ్ఐవి పై అవగాహన ర్యాలీని వైద్య అధికారి ఆచార్య జెండా ఊపి ప్రారంభించి మాట్లాడారు. హెచ్ఐవి నాలుగు మార్గాల ద్వారానే వ్యాప్తి చెందుతుంది అసురక్షిత లైంగిక సంబంధాలు, కలుషితమైన రక్తమార్పిడి, కలుషితమైన సూదులు చిరంజీలు, హెచ్ఐవి ఉన్న తల్లిదండ్రులకు పుట్టే పిల్లలకు వ్యాపిస్తుందని అన్నారు. మరి ఏ పద్ధతుల ద్వారా హెచ్ఐవి వ్యాపించదు. హెచ్ఐవి వారిపట్ల వివక్షత చూపకుండా మనలో ఒకరిగా ఆదరించాలని కోరారు. అనంతరం మండల కేంద్రంలోని మండల సమైక్య కార్యాలయంలో నిర్వహించిన వివో మీటింగులో డిఆర్పి ముస్తాక్ మాట్లాడుతూ హెచ్ఐవి, ఎస్.టి.ఐ వ్యాప్తి, నివారణ మార్గాల గురించి వివరించారు. ఈ కార్యక్రమంలో వై ఆర్ జి కేర్ మిల్క్ వర్కర్ స్కీం ప్రతినిధులు సామల వీరన్న, జరుపుల లింగన్న, మురళి, స్థానిక యువకులు, గ్రామ పెద్దలు, వైద్య సిబ్బంది, అంగన్వాడి టీచర్లు, ఆశ వర్కర్లు తదితరులు పాల్గొన్నారు.

## స్థానిక సంస్థల ఎన్నికలపై గందరగోళం సృష్టించిన కాంగ్రెస్ సర్కార్

-పాత రిజర్వేషన్ పద్ధతిలోనే ఎన్నికలు నిర్వహించుకోవచ్చన్న హైకోర్టు , సుప్రీంకోర్టు తీర్పుతో

-లోకల్ ఎలక్షన్స్ ఉంటాయో.. ఉండవో ననే అయోమయ స్థితి

-కేంద్ర ప్రభుత్వ నిధులతో గ్రామాల్లో అభివృద్ధి పనులు...

-బిజెపి జిల్లా అధికార ప్రతినిధి, సెంట్రల్ ఫిలిం సెన్సార్ బోర్డు సభ్యులు బొంతల కళ్యాణ్ చంద్ర

కరీంనగర్ తెలంగాణ పత్రిక అక్టోబర్ 16:

కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి 22 నెలలు కావస్తున్న గ్రామ పాలనను గాడిలో పెట్టే ఆలోచన చేయకపోవడం దురదృష్టకరమని , రెండేళ్ల కాలంగా గ్రామ పరిపాలన వ్యవస్థ సక్రమంగా లేక నేడు గ్రామాలు అనేక సమస్యలతో కొట్టుమిట్టాడుతున్నాయని బిజెపి జిల్లా అధికార ప్రతినిధి, సెంట్రల్ ఫిలిం సెన్సార్ బోర్డు సభ్యులు బొంతల కళ్యాణ్ చంద్ర అన్నారు. గురువారం కరీంనగర్లో ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ సర్కార్ అధికారంలోకి వచ్చాక గ్రామాల అభివృద్ధి గురించి పట్టించుకున్న పాపాన పోలేదని ఆయన విమర్శించారు. గ్రామాల అభివృద్ధి కోసం ఒక్క రూపాయి కూడా ఖర్చు చేయలేని దుర్భర స్థితిలో రేవంత్ రెడ్డి ప్రభుత్వం ఉందని ఆయన ఘాటుగా వ్యాఖ్యానించారు. నేడు గ్రామాల్లో జరుగుతున్న అనేక అభివృద్ధి పనులు పూర్తిగా కేంద్ర ప్రభుత్వ నిధులు( ఈజీఎస్) తో జరుగుతుంటే కాంగ్రెస్ ప్రభుత్వం ఆ పనుల ఘనత తమదేనని , గ్రామ ప్రజానీకాన్ని మోసం చేస్తూ ఇన్నేళ్లుగా గొప్పలు చెప్పుకుంటూ కాలం వెళ్ళదీసుకొచ్చిందన్నారు.



బీసీలకు 42 శాతం రిజర్వేషన్ లతో స్థానిక సంస్థల ఎన్నికలు వెళతామన్న రేవంత్ రెడ్డి ప్రభుత్వం కు హైకోర్టు , సుప్రీంకోర్టు షాక్ ఇచ్చిందన్నారు. పాత రిజర్వేషన్ పద్ధతిలోనే ఎన్నికలు నిర్వహించుకోవచ్చని కోర్టు తీర్పు ఇవ్వడంతో ఆ ఎన్నికలు ఉంటాయో , ఉండవో నని గందరగోళ, అయోమయ పరిస్థితులను రేవంత్ రెడ్డి ప్రభుత్వం తీసుకువచ్చి, రాజకీయ డ్రామాలు మొదలుపెట్టిందని ఆయన విమర్శించారు. అసలే గ్రామాల్లో పరిపాలన వ్యవస్థ లేక గడ్డుకాల పరిస్థితులు ఉన్నాయని తెలిపారు. ముఖ్యంగా గ్రామాల్లో రాజకీయ అధికారాలను చేపట్టాలని అనుకుంటున్న గ్రామ స్థాయి నాయకులకు అత్యంత గడ్డు పరిస్థితి ఎదురవుతోందన్నారు. గ్రామస్థాయిలోనిలదొక్కుకోవాలనుకుంటున్న నాయకులకు పంచాయతీ, పరిషత్ ఎన్నికలు కీలకమని భావిస్తుంటే, కాంగ్రెస్ ప్రభుత్వం మాత్రం ఈ ఎన్నికలను చాలా వరకూ వివాదాల్లోకి నెట్టేసిందన్నారు. స్థానిక సంస్థల ఎన్నికలను కోర్టు కేసుల్లో పెట్టించి బీసీ రిజర్వేషన్ల అంశంతో కాంగ్రెస్ అనవసర రాజకీయాలు చేస్తుందని ఆయన మండిపడ్డారు.. బీసీల రిజర్వేషన్ అంశం తేలే వరకు స్థానిక సంస్థల ఎన్నికలను నిర్వహించే ఆలోచన కాంగ్రెస్ చేస్తున్న ప్రకటనలతో మొత్తం మీద ప్రభుత్వానికి ఎన్నికలు నిర్వహించాలనే ఆలోచన ఇప్పట్లో లేదని స్పష్టంగా అర్థమవుతుందన్నారు.. బీసీ రిజర్వేషన్లకు హామీ ఇచ్చాం .. జీవోలు ఇచ్చేసి.. ఎన్నికలకు వెళితే కోర్టు కేసుల్లో పడితే ఇబ్బందులు వస్తాయని తెలిసికూడా ఈ వ్యవహారంలో ఇతర పార్టీల మీద బురదచల్లలనే దుర్మార్గపు ఆలోచనతో కాంగ్రెస్ సర్కార్ ఉన్నట్లు స్పష్టంగా కనబడుతుందన్నారు. ముఖ్యంగా రాజ్యాంగాన్ని సవరించుకండా రిజర్వేషన్లు ఇవ్వలేని పరిస్థితులు ఉంటే , ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మోదీని దింపేసి రాహుల్ ను ప్రధానిని చేసి రిజర్వేషన్లు ఇస్తామని ప్రకటనలు చేయడం హాస్యస్పదంగా ఉందన్నారు. రిజర్వేషన్లు అసాధ్యమని తెలిసినప్పుడు ఓ జీవో జారీ చేసి..కోర్టుల ద్వారా ఓకే చేయించుకోగలమని రేవంత్ రెడ్డి ప్రభుత్వం ఎలా అనుకుంది..? రిజర్వేషన్ల వ్యవహారంలో రాష్ట్ర ప్రాసెస్ చెల్లుబాటు కాదని న్యాయనిపుణులు చెబుతున్నారని , హైకోర్టు , సుప్రీంకోర్టు తీర్పు లు కూడా అదే విషయాన్ని స్పష్టం చేశాయని ఆయన ఈ సందర్భంగా గుర్తు చేశారు. 42 శాతం రిజర్వేషన్ల తో నే ఎన్నికలకు వెళ్తామన్న కాంగ్రెస్ వైఖరి చూస్తుంటే , ఇప్పట్లో లోకల్ ఎలక్షన్స్ నిర్వహించాలనే ఆలోచన ప్రభుత్వానికి లేదనేది స్పష్టంగా అర్థమవుతుందన్నారు.

## రాజక్క పేట ఐకేపీ లో అవకతవకలు

-సీసీ,సీఏ లను నిలదీసిన గ్రామ రైతులు.

-పంట సీజన్ లెక్కలు చెప్పకపోతే ద్వాక్రా గ్రూపుల మహిళలతో కలెక్టరేట్ ముట్టడి చేస్తాం.

-గ్రామస్తులు, రైతులు, ద్వాక్రా సంఘం సభ్యుల ఆరోపణలు.!

దుబ్బాక, అక్టోబర్16(తెలంగాణ పత్రిక):

గత పది సంవత్సరాలుగా దుబ్బాక మండలం రాజక్క పేట గ్రామంలో ఉన్న వడ్ల కొనుగోలు కేంద్రాలలో అవకతవకలు జరుగుతున్నాయని గ్రామ రైతులు, ద్వాక్రా మహిళా సంఘాల సభ్యులు, గ్రామ పెద్దలు ఆరోపించారు. ఐకెపిలో అవకతవకాలు జరుగుతున్నాయని ఆరోపిస్తూ గురువారం గ్రామంలోని రైతులు, ద్వాక్రా గ్రూప్ సభ్యులు, గ్రామ పెద్దల సమక్షంలో సమావేశం ఏర్పాటు చేసుకొని గ్రామ సీసీ, సీఏ, వీవోలను నిలదీశారు. ఈ సందర్భంగా గ్రామ రైతులు మాట్లాడుతూ...2014 నుంచి రాజక్కపేట గ్రామంలో ఐకేపీ సెంటర్ ను ప్రారంభించడం జరిగిందన్నారు. 10 సంవత్సరాలుగా గ్రామ ద్వాక్రా మహిళా సమాఖ్య సంఘం ద్వారా గ్రామంలోని రైతులు అందరూ వడ్ల కొనుగోలు కేంద్రాలలో వరి ధాన్యాన్ని విక్రయించడం జరుగుతుందన్నారు. సెంటర్ నిర్వహించిన అప్పటినుంచి వెలుగు సీఏ ను లెక్కలు అడుగగా, సీఏ నిర్లక్ష్యంగా వహిస్తున్నారని. సోమవారం నాడు గ్రామ రైతులు, ద్వాక్రా సంఘం సభ్యులు కలిసి ప్రజావాణిలో



పిర్యాదు చేయడం జరిగిందన్నారు. డీ.అర్.డీ.ఏ కార్యాలయంలో, సమాచారం హక్కు చట్టం ద్వారా పూర్తి వివరాలు కోరడం జరిగిందన్నారు. గ్రామంలో ఏర్పాటుచేసిన గ్రామ పెద్దల సమక్షంలో, ద్వాక్రా గ్రూపు సీసీ, సీఏ, వీవోలను ఐకెపి సెంటర్ మొదలైనప్పటి నుంచి లెక్కలు చెప్పాలని వారిని నిలదీశారు. పంట సీజన్ లెక్కలు చెప్పనియెడల గ్రామంలోని 40 ద్వాక్రా గ్రూపు సంఘాల గ్రూప్ సభ్యులతో పాటు రైతులం కలిసి కలెక్టరేట్ ముట్టడించడం జరుగుతుందన్నారు.

-రికార్డులను పరిశీలించి గ్రామ రైతులకు లెక్కలు వివరిస్తాం.

-డిపిఎమ్ ప్రకాశ్ రెడ్డి.

2014 నుంచి రాజక్క పేట గ్రామంలో ఐకెపి కొనుగోలు సెంటర్ ప్రారంభమైనప్పటి నుంచి అవకతవకలు జరుగుతున్నాయని జిల్లా అధికారులకు సమాచారం రావడంతో గురువారం రోజు రాజక్క పేట గ్రామానికి రావడం జరిగిందని గ్రామ రైతులు ఏర్పాటు చేసిన సమావేశంలో ఐకేపీ లో జరిగిన అవకతవకలపై సిబ్బంది చేస్తున్న పనితీరుపై, ఈ సమస్యలను తమ దృష్టికి తీసుకురావడం జరిగిందని సమస్యను పరిష్కరించేందుకు ప్రతీది క్షుణ్ణంగా పరిశీలించి ద్వాక్రా మహిళా సంఘ సంక్షేమానికి ఎంత కమిషన్ వచ్చింది, ఐకెపి సెంటర్ కు ఎన్ని నిధులు ఖర్చు చేశారు. ఏమైనా నిధులు అవకతావకలు జరిగితే సీఏ, వివోల పై చర్యలు తీసుకోవడం జరుగుతుందని గ్రామస్తులకు హామీ ఇవ్వడం జరిగిందన్నారు. గ్రామంలోని ద్వాక్రా గ్రూపు సంఘాల సభ్యుల మేరకు పాత వివో లను తొలగించి, కొత్తగా వివో లను మహిళ గ్రూపు సంఘాల సభ్యుల సమక్షంలో కొత్త వివో లను ఎన్నుకున్నారని తెలిపారు. అలాగే ద్వాక్రా గ్రూప్ సభ్యులంతా ఇప్పటివరకు ఉన్న సీఏను తొలగించి కొత్త సీఏ ను ఏర్పాటు చేయాలని కోరగా త్వరలోనే ద్వాక్రా గ్రూప్ సభ్యుల కోరిక మేరకు సీఏ ను ఏర్పాటు చేయడం జరుగుతుందన్నారు. రాజక్క పేట గ్రామ రైతులకు, ద్వాక్రా గ్రూప్ సంఘాల సభ్యుల మహిళలకు ఐకెపి సెంట్రల్ లో కానీ, గ్రూప్ లలో గాని ఉన్న సమస్యలను పరిష్కరించడానికి కృషి చేస్తామని హామీ ఇవ్వడం జరిగిందన్నారు. అనంతరం రాజక్కపేట, ఎల్లాపూర్ లో ఉన్న వడ్ల కొనుగోలు కేంద్రాలను ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో అధికారులు, రైతులు తదితరులు పాల్గొన్నారు.

## ఆపడానికి పోయి హత్యకు గురైన స్వరూప

నల్లబెల్లి అక్టోబర్ 16 తెలంగాణపత్రిక



కొండాపురం గ్రామానికి చెందిన మేరగుత్తి రమేష్ సురేష్ ఇద్దరూ అన్నదమ్ములు తేదీ 15. 10. 20 25 రోజున రాత్రి 08 గంటల సమయంలో మేరగుత్తి రమేష్ అతని తల్లి సమ్మక్కతో ఇంటి జాగా పంచిఇవ్వమని తల్లితో గొడవ పడుతుండగా అదే సమయంలో రమేష్ తమ్ముడు అయినా మేరగుత్తి సురేష్ అమ్మతో ఎందుకు గొడవ పడుతున్నావు నేను నీకు ఇచ్చిన 10000 ఇవ్వకుండా ఇబ్బంది పెడుతున్నావు ఇట్టి విషయాన్ని మనసులో పెట్టుకొని నీకెందుకు ఇంటి జాగా పంచుకోవాలంటే అతని అన్నతో గొడవ పడుతు అదే సమయంలో సురేష్ కోపంతో ఉద్దేశపూర్వకంగా ఇంట్లో ఉన్న కత్తితో తన అన్నయ్య రమేష్ పొట్టలో మరియు వీపులో పొడవగా అదే సమయంలో అక్కడున్న భార్య స్వరూప ఆపగ అదే కత్తితో ఛాతీ భాగం లో పొడవగా ఆమెకు తీవ్ర గాయాలు కాగా రమేష్ తో పాటు ఆమెను అతని తల్లి సమ్మక్క 108 అంబులెన్స్ లో నర్సంపేట ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు అదే రోజు రాత్రి సుమారు 10 20 గంటల సమయంలో స్వరూప మరణించింది. రమేష్ ప్రస్తుతం ఎంజీఎం హాస్పిటల్ నందు చికిత్స పొందుతున్నాడు ఈ విషయంలో స్వరూప కొడుకు అయిన శివకుమార్ దరఖాస్తు ఇవ్వగా మేరగుత్తి సురేష్ పై కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించినట్లు ఎస్సై గోవర్ధన్ తెలిపారు.

# బీసీ రిజర్వేషన్ కు చట్టబద్ధత కోసం పోరాటం





**-బీసీ రాజ్యాధికార సమితి బాస రాజేశ్వర్**

విఘ్నేష్, నిజామాబాద్ బ్యూరో, అక్టోబర్ 16, (తెలంగాణ పత్రిక)

బీసీ రిజర్వేషన్ చట్టబద్ధంగా జరగాలని బీసీ రాజ్యాధికార సమితి రాష్ట్ర ఉపాధ్యక్షుడు బాస రాజేశ్వర్ డిమాండ్ చేశారు.. నిజామాబాద్ నగరం సుభాష్ నగర్ లో జరిగిన సదస్సులో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని ప్రసంగించారు.. చిరంజీవులు కృష్ణయ్య ల ఆధ్వర్యంలో బీసీ జాక్ లు ఇచ్చిన రెండు బంద్ లకు తాము సంపూర్ణ మద్దతు ఇస్తున్నట్లు ప్రకటించారు.. రేవంత్ సారథ్యంలోని కాంగ్రెస్ సర్కార్ నామమాత్రపు జీవోలు తీర్మాణాలతో బీసీ రిజర్వేషన్ కు అడ్డంకులు ఏర్పడుతున్నాయని ఆయన ఆరోపించారు.. అలా కాకుండా అన్ని రాజకీయ పార్టీలు బీసీ సంఘాలను ఏక తాటిపైకి తీసుకొచ్చి ఢిల్లీకి తీసుకెళ్ళి కేంద్రంతో సంప్రదింపులు జరపాలని ఆయన డిమాండ్ చేశారు.. తద్వారా పార్లమెంట్ లో చట్టం చేసి రాష్ట్రపతి ఆమోదం లభించేలా చేయాలని డిమాండ్ చేశారు.. స్థానిక సంస్థల్లో 42 శాతం రిజర్వేషన్లతో ఎన్నికలకు వెళ్లి బీసీలకు రాజకీయంగా చైతన్యం కలిగించే విధంగా చర్యలు తీసుకోవాలని కోరారు.. పకడ్బందీ ప్రణాళికతో 9వ షెడ్యూల్ లో చేర్చాలని అంతే తప్ప నామమాత్రపు చర్యలు బీసీ రిజర్వేషన్ ను సాధించలేవని అభిప్రాయపడ్డారు.. రానున్న రోజుల్లో అన్ని బీసీ సంఘాల ఆధ్వర్యంలో చట్టబద్ధత టీ కూడిన బీసీ రిజర్వేషన్ కోసం పోరాటం చేస్తామని చెప్పారు.. ఈ సమావేశంలో బీసీ రాజ్యాధికార సమితి జిల్లా అధ్యక్షులు నాగయ్య, మహిళా అధ్యక్షురాలు గోపిక, జిల్లా ప్రధాన కార్యదర్శి ఎన్. నాగమణి, సలహాదారులు అయ్యవార్ శ్రీనివాస్, గుజరాతీ రాజేశ్వర్, నామాల శంకర్, బీసీ సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షులు కోయెడ్ నర్సింలు, ముదిరాజ్ సంఘం జిల్లా ఉపాధ్యక్షులు రమేష్ కుమార్, బీసీ సంఘం జిల్లా మహిళా అధ్యక్షురాలు విజయలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

# హాస్పిటల్ భాగస్వామ్యంలో ఆర్థిక వివాదం

**-జమ్మికుంట లో సంజీవని హాస్పటల్ డాక్టర్ల మోసం**
**-ముగ్గురు డాక్టర్లు 30౦30౦30౦ వాటా..కిరణ్ కి 10% వాటా..**
**-ఇచ్చిన మాటను తప్పిన డాక్టర్లు..**
**-కిరణ్ వల్ల ఆసుపత్రి అభివృద్ధిలోకి వచ్చాక.. తన్ని తరిమేసిన వైనం..**
**-కుటుంబ సభ్యులతో ఆత్మహత్య చేసుకుంటానన్నా కిరణ్..**
**-50 లక్షల రూపాయలు పెట్టుబడి పెట్టినా.. కిరణ్ పడాల..**
**-హాస్పటల్ పై వేటు పడనుందా.? భాగస్వాముల మధ్య ఆర్థిక వివాదం తీవ్రతరం**

హుజురాబాద్ అక్టోబర్ 16 (తెలంగాణ పత్రిక)






కరీంనగర్ జిల్లా హుజురాబాద్ నియోజకవర్గంలోని జమ్మికుంట పట్టణంలో సంజీవని మల్టీ సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్ వద్ద గురువారం ఉదయం తీవ్ర ఉద్రిక్తత చోటు చేసుకుంది. గత ఇరవై సంవత్సరాలుగా దుర్గా మల్టీ స్పెషాలిటీ హాస్పిటల్‌ను విజయవంతంగా నడుపుతున్న పడాల కిరణ్, కుటుంబ సభ్యులు, బంధువులు, అనుచరులతో కలిసి హాస్పిటల్ ముందు ధర్నాకు దిగారు. కిరణ్ మాట్లాడుతూ .."డాక్టర్ సురేష్, ఉడుగుల సురేష్, కిషోర్ కుమార్ కాంసెట్టి అనే ముగ్గురు డాక్టర్లు నాతో కలిసి హాస్పిటల్ నడపాలని చెప్పి, 30 శాతం వాటా వారికి, 10 శాతం నాకు ఇస్తామని ఒప్పందం కుదిరింది. నమ్మకంతో హాస్పిటల్ ప్రారంభానికి అవసరమైన ఫర్నిచర్, పరికరాలు, ఇంటీరియర్ మొత్తం నా ఖర్చుతో ఏర్పాటు చేశాను. కానీ హాస్పిటల్ ప్రారంభమైన తర్వాత నన్ను పూర్తిగా పక్కన పెట్టేశారు" అని ఆవేదన వ్యక్తం చేశారు. "గత మూడు సంవత్సరాలుగా నా వాటా గాని, నా ఫర్నిచర్ విలువ గాని ఒక్క రూపాయి కూడా ఇవ్వలేదు. పెద్దమనుషుల మధ్య మాట్లాడినా వినలేదు అని, ఇప్పుడు నేను నా వాటా అడిగితే చంపేస్తామని బెదిరిస్తున్నారని, నా సొమ్ము, నా కష్టం ఇలా వృధా కావడం చూడలేకపోతున్నా" అని కిరణ్ కన్నీళ్లతో వివరించారు. హాస్పిటల్ స్థాపన సమయంలో సుమారు యాభై లక్షల రూపాయల వరకు పెట్టుబడి పెట్టానని కిరణ్ తెలిపారు. తగిన న్యాయం జరిగి, తన వాటా అందే వరకు పోరాటం ఆపబోనని స్పష్టం చేశారు. ప్రస్తుతం హాస్పిటల్ ముందు పోలీసులు పరిస్థితిని అదుపులో ఉంచారు. ధర్నా కారణంగా ఆసుపత్రి పరిసర ప్రాంతంలో కొంతసేపు రాకపోకలు అంతరాయం కలిగాయి. స్థానికులు, రోగులు ఆసక్తిగా ఈ పరిణామాన్ని గమనిస్తున్నారు. హాస్పిటల్ యాజమాన్యంపై ఆర్థిక వివాదం మరింత ముదురే అవకాశాలు కనిపిస్తున్నాయి.

## పర్యవేక్షణ బాధ్యతల్లో ప్రాథమిక పాఠశాలల ఉపాధ్యాయులకు అవకాశం కల్పించిన ప్రభుత్వానికి ధన్యవాదాలు

**-పి.ఎస్.హెచ్.ఎం.ఏ రాష్ట్ర నాయకులు నూతి మల్లన్న**

తెలంగాణ పత్రిక సెప్టెంబర్ 16 ధర్మారం

ప్రాథమిక పాఠశాలల ప్రధానోపాధ్యాయుల సంఘం తెలంగాణ రాష్ట్ర శాఖ ప్రాతినిధ్యం మేరకు డైరెక్టర్ ఆఫ్ స్కూల్ ఎడ్యుకేషన్ వారు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ అనుమతితో ప్రొసీడింగ్ నంబర్ 70 తేదీ 10.10.2025 ద్వారా ఇకనుండి ప్రాథమిక పాఠశాలలలో ఎఫ్.ఎల్.ఎన్ పర్యవేక్షణ బాధ్యతలలో నోడల్ ఆఫీసర్లుగా ప్రాథమిక పాఠశాలల ప్రధానోపాధ్యాయులను, మెంబర్లుగా ప్రాథమిక




పాఠశాల ఉపాధ్యాయులకు అవకాశం కలిపిస్తూ ఇచ్చిన ఉత్తర్వులను స్వాగతిస్తూ

పి.ఎస్.హెచ్.ఎం.ఏ సంఘ రాష్ట్ర ఆర్గనైజింగ్ సెక్రెటరీ నూతి మల్లన్న ప్రభుత్వానికి ధన్యవాదములు తెలిపారు. ఈ సందర్భంగా ప్రాథమిక పాఠశాలల ప్రధానోపాధ్యాయుల సంఘం ఆధ్వర్యంలో ధర్మారం మండలంలోని పలు ప్రాథమిక పాఠశాలల్లో ప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలుపుతూ సంఘీభావంగా గ్రీన్ బ్యాడ్జ్ ధరించి ఉపాధ్యాయులు, ప్రధానోపాధ్యాయులు విధుల్లో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో ఆయా పాఠశాలల ఉపాధ్యాయులు, ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయ సంఘ నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

# మల్లారెడ్డిపేటలో అక్రమంగా తరలిస్తున్న ఇసుక ట్రాక్టర్ పట్టివేత

గంభీరావుపేట తెలంగాణ పత్రిక అక్టోబర్ 16



రాజన్న సిరిసిల్ల జిల్లా గంభీరావుపేట మండలం మల్లారెడ్డిపేట గ్రామానికి చెందిన పత్యం చందు తండ్రి నందం,(32) సత్యం నందం తండ్రి మల్లయ్య (60)మల్లారెడ్డిపేట వాగు నుండి ఉదయం 6:30 నిమిషాల సమయంలో ఎలాంటి అనుమతి పత్రాలు లేకుండా దొంగతనంగా తన ట్రాక్టర్ ఇంజన్ నంబర్ ( టిఎస్ 23 ఎఫ్ 2262) ట్రాలీ నంబర్(23 జి 1964) లో ఇసుక నింపుకొని మల్లారెడ్డిపేట గ్రామంలో అధిక ధరలకు అమ్ముటకు రాగా పెట్రోలింగ్ వారు పట్టుకుని పోలీస్ స్టేషన్ కు తీసుకురాగా ట్రాక్టర్ ను సీజ్ చేసి కేసు నమోదు చేసి నేరస్తులైన ట్రాక్టర్ డ్రైవర్ ఓనర్ లు అయినా పత్యం చందు నందం లను రిమాండ్ కు తరలించామని గంభీరావుపేట ఎస్సై పి అనిల్ కుమార్ పత్రిక ప్రకటన ద్వారా తెలిపారు.

# ఫాంహౌస్ లో పబ్ కల్చర్..

**తెలంగాణ పత్రిక అక్టోబర్ 16:** ఫాంహౌస్ లో పబ్ కల్చర్ కొనసాగుతోంది. మద్యం సేవించి, యువతి, యువకులు అశ్లీల నృత్యాలు చేస్తున్న ఘటనలు వెలుగు చూస్తున్నాయి. ఇలాంటి ఘటననే ఇబ్రహీంపట్నం పరిసరాల్లోని ఫాంహౌస్ లో వెలుగు చూసింది. రేవ్ పార్టీలో బుధవారం అర్ధరాత్రి నుంచి హల్చల్ చేస్తున్న 25మందిని పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. ఆ ఫాంహౌస్ పై మంచాల పోలీసులు దాడులు నిర్వహించారు 25 మందిని అదుపులోకి తీసుకున్నారు వీరిలో 8 మంది యువతులు ఉన్నట్లు సమాచారం. అందుకు సంబంధించి స్థానికుల కథనం మేరకు వివరాలు ఈ విధంగా ఉన్నాయి. రంగారెడ్డి జిల్లా, మంచాల మండలం, లింగంపల్లి గ్రామ సమీపంలోని సప్తగిరి ఫాంహౌస్ లో బుధవారం రాత్రి కిట్టి పార్టీ పేరుతో గుట్టుచప్పుడు కాకుండా రేవ్ పార్టీని నిర్వహిస్తున్నారు. కిట్టి పార్టీ పేరుతో నిర్వహిస్తున్న పార్టీకి నగరం నుంచి 25 మంది యువత, యువకులు పాల్గొన్నారు. బుధవారం రాత్రి ఒక్కసారిగా కార్లలో సదరు ఫామ్ హౌస్ లోకి కొనసాగుతున్న పార్టీపై మంచాల పోలీసులు దృష్టి కేంద్రీకరించారు. నిబంధనలకు విరుద్ధంగా కొనసాగుతున్న రేవ్ పార్టీ జరుగుతున్నట్లు పక్కా సమాచారంతో ఎస్ఐ నాగేశ్వర్ రావు, తన పోలీసు సిబ్బందితో దాడి నిర్వహించారు. 25 మందిని అదుపులోకి తీసుకున్నారు. వీరిలో 8 మంది మంది యువతులు ఉన్నట్లు సమాచారం. వీరి నుంచి రూ. 2 లక్షల 45 వేలు, 11 కార్లు, 25 మొబైల్స్, మూడు ఫుల్ మద్యం బాటిల్స్, 18 బీర్ బాటిల్స్, మూడు బ్రీజర్స్ బాటలను స్వాధీనం చేసుకున్నారు. కాగా పట్టుబడిన కార్లలో ఒక కారుకు ఎమ్మెల్సీ స్టిక్కర్ ఉన్నట్లు సమాచారం. అందుకు సంబంధించి పూర్తి వివరాలు రావాల్సి ఉంది.

## షైనింగ్ హ్యాండ్స్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో కావ్య శ్రీ పుట్టినరోజు వేడుకలు ఘనంగా



(తెలంగాణ పత్రిక అక్టోబర్ 16 ఉమ్మడి ఖమ్మం జిల్లా బ్యూరో)

దబానోతు రమేష్, రజిత గార్ల పుత్రిక కావ్య శ్రీ జన్మదినాన్ని షైనింగ్ హ్యాండ్స్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో వైయస్సార్ కాలనీ 58వ డివిజన్ లోని గిరిజన బిడ్డల వసతిగృహంలో పుట్టినరోజు వేడుకలు ఆనందంగా, ఉత్సాహంగా నిర్వహించబడ్డాయి. ఈ సందర్భంగా గిరిజన చిన్నారుల మధ్యలో కావ్య శ్రీ పుట్టినరోజు కేక్ కట్ చేసి, అన్నదాన కార్యక్రమంను సంతోషంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో షైనింగ్ హ్యాండ్స్ ఫౌండేషన్ వ్యవస్థాపకులు ప్రవీణ్ నిమ్మటూరి, వైస్ ప్రెసిడెంట్ ఆకుల సురేష్, శ్రీను, రామకృష్ణ తదితరులు పాల్గొని పిల్లలకు తీపి క్షణాలు పంచి, ఆనందాన్ని నింపారు.

## దాన్యం,పత్తి కొనుగోలు కేంద్రాలను వెంటనే ఏర్పాటు చెయ్యాలి

**-మద్దెపురం రాజు సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు**

గుండాల న్యూస్ అక్టోబర్ 16:



గుండాల మండలంలో ధాన్యంతో పాటు పత్తి కొనుగోలు కేంద్రాలను వెంటనే ఏర్పాటు చేసి రైతులను ఆదుకోవాలని సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు మద్దెపురం రాజు కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలను డిమాండ్ చేశారు. గురువారం గుండాలలో పత్రికా ప్రతినిధులతో మాట్లాడుతూ కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు రైతాంగ సమస్యలను పరిష్కరించడంలో విఫలమైనాయని విమర్శించారు. పంటలకు గిట్టుబాటు ధరలు,బోనస్ డబ్బులు,ఎన్నికల్లో ఇచ్చిన హామీల అమలు,ప్రకృతి వైపరీత్యాలతో నష్టపోయిన రైతాంగాన్ని ఆదుకోవడలో నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నాయని విమర్శించ్చారు. రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికలకు ముందు ఇచ్చిన రెండులక్షల రైతు రుణమాఫీ సంపూర్ణంగా అమలు చేయకపోవడంతో పాటు వరి ధాన్యం క్వింటాలుకు ?500 లు బోనస్ ఇస్తామని నేటికీ ఇవ్వకపోవడంతో రైతులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఒక వైపు ధాన్యం,మరోవైపు పత్తిపంట చేతికోస్తుండటంతో అమ్ముకునేందుకు ప్రభుత్వం సకాలంలో కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేయకపోవడం వల్ల రైతులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ప్రభుత్వ నిర్లక్ష్యాన్ని అదునుగా భావించిన దళారులు రైతులనుండి అందినకాడికి దోచుకుంటున్నారు. రైతుల ఇబ్బందులను ప్రభుత్వం అర్థం చేసుకొని తక్షణమే కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేసి తగిన గిట్టుబాటు ధరలు చెల్లించి రైతులను ఆదుకోవాలని డిమాండ్ చేశారు.

## ఇరిగేషన్ పనుల వేగవంతం చేయాలి

**-ఆర్డిఓ వేణు మాధవ్ రావు**



మోతె అక్టోబర్ 16 గురువారం

మండలం పరిధిలోని ఇటీవల మంజూరు చేసిన లిఫ్ట్ ఇరిగేషన్ పనులు వేగవంతం చేయాలని సూర్యాపేట ఆర్డీవో వేణుమాధవ్ రావు ఆదేశించారు ప్రాజెక్టు నిర్మాణానికి ముందుగా భూసేకరణ స్థల నిర్ధారణ ల్యాండ్ మార్కింగ్ పనులను ఆయన పరిశీలించారు అనంతరం ఆయన మాట్లాడుతూ పాలేరుకు మున్నేరుకు సీతారామ ప్రాజెక్టుల ద్వారా నీరు ఎత్తిపోసి పాలేరు నుండి మోతె మండలానికి చెందిన 13 గ్రామాలలో 32417 ఎకరాలకు సాగునీరు అందిస్తున్నామని తెలిపారు రైతులకు సాగునీటి సౌకర్యం అందించాలని ప్రభుత్వ సంకల్పం మేరకు పనులు పూర్తి అయ్యేలా చర్యలు తీసుకోవాలన్నారు వీరి వెంట తహశీల్దార్ ఎం వెంకన్న ఆర్ఐ కరుణాకర్ రెడ్డి సర్వేర్ ఖాజా ఇరిగేషన్ శాఖ అధికారులు రెవిన్యూ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# అవగాహన సదస్సు.

గుండాల, తెలంగాణ పత్రిక ప్రతినిధి:( యాదాద్రి)



మండల ప్రజలు మత్తు పదార్థాలు,సైబర్ క్రైమ్స్ ఆన్లైన్ యాప్స్ తదితర అంశాలపై అవగాహన కలిగి ఉండాలని సీఐ శంకర్ అన్నారు. మండలంలోని సీతారాంపురం గ్రామంలో గురువారం అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎస్సై ఎం తేజం రెడ్డి పోలీస్ సిబ్బంది గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.